ఆదివారం
18•3•2018
హైదరాబాద్
• వెల.6 రూ.
• సంపుటి 7 • సంచిక 280
• పేజీలు : 18 + (24/20/16) + 68 పేజీల ఉగాది ప్రత్యేక అనుబంధం

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE
PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD



శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

- దీవకొండ దామోదర్‌రావు, సీఎండీ, నమస్తే తెలంగాణ

ఈ ఏడాది సంతోషాలు వెల్లివిరియాలి

గవర్నర్, సీఎం ఉగాది శుభాకాంక్షలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రజలకు గవర్నర్ నరసింహన్, సీఎం కే చంద్రశేఖర్‌రావు విళంబినామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి కొత్త సంవత్సరమైన విళంబి, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సంతోషాలను ఇస్తుందని గవర్నర్ ఆశాభావం వ్యక్తంచేశారు. కొత్త సంవత్సరం ప్రజలకు గొప్ప భవిష్యత్తు కలిగించాలని, సంతోషాలు, ఆనందాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. విళంబి నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందాలని, అభివృద్ధిపథంలో రాష్ట్రం ముందుకు సాగాలని పేర్కొన్నారు.



శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పంచాంగ శ్రవణానికి హాజరైన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్ దంపతులు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ, మంత్రి జగదీశ్‌రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు. 2

ఫెడరల్ ఫ్రంట్‌కు ముందడుగు

రేపు కోల్‌కతాకు సీఎం కేసీఆర్
బెంగాల్ సీఎం మమతతో భేటీ

ఫ్రంట్ ప్రకటన తరువాత తొలి పర్యటన

దేశ రాజకీయాల్లో కీలక పరిణామాలు





హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జాతీయస్థాయిలో ఏర్పాటు చేయనున్న ఫ్రంట్ కార్యరూపానికి అడుగులు పడుతున్నాయి. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులు, రాజకీయాలు, ఫ్రంట్ ఏర్పాటుపై చర్చించేందుకు ఆయన సోమవారం కోల్‌కతా వెళ్లనున్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీతో ఆయన భేటీ అవుతారు. దేశ రాజకీయాల్లో గుణాత్మకమైన మార్పు రావాలని, దీనికోసం జాతీయస్థాయిలో ఏకాభిప్రాయంతో ఉన్నవారిని ఒకే వేదికపైకి తీసుకొస్తామని సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన ఆ ప్రకటన చేసిన వెంటనే వివిధ పార్టీలు, వర్గాల నుంచి సానుకూల స్పందన వ్యక్తమయింది. మరుసటిరోజే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఫోన్ చేసి సీఎం కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతించారు. 'చంద్రశేఖర్ తమ్ముడూ కరెక్టు నిర్ణయం తీసుకున్నావు. నీవు ఏం చెప్తే అదే ఫాలో అవుదాం. అందరం కలిసి ముందుకు పోదాం. త్వరలోనే కలిసి మాట్లాడుదాం' అని మమతాబెనర్జీ చెప్పారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ తొలిసారిగా కోల్‌కతాకు వెళ్లి ఆమెతో సమావేశమవుతున్నారు. దేశ రాజకీయాల్లో మమతాబెనర్జీ ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. పశ్చిమబెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రంలో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. దేశ రాజకీయాల్లో అమె చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫ్రంట్‌లో ఆమె కీలక భాగస్వామిగా ఉండటం సానుకూల ఫలితాలనిస్తుంది. మమతతో సమావేశం సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రధానంగా ఫ్రంట్ లక్ష్యాలు, జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీల పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, ఎజెండా తదితర అంశాలు చర్చించే అవకాశముందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈ పర్యటన తరువాత వివిధ పార్టీల నాయకులతో కేసీఆర్ భేటీ కానున్నట్లు సమాచారం. ఫ్రంట్ ఎజెండా నిర్ణయించడానికి దేశంలోని వివిధ రంగాల నిపుణులు, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ లాంటి ఆలిండియా సర్వీసులలో పనిచేసి పదవీ విరమణ పొందిన అధికారులతో మాట్లాడనున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ భేటీలు హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, బెంగళూరు, ముంబై, చెన్నై తదితర నగరాల్లో జరుగనున్నాయి. గుణాత్మక మార్పు కోసం ఏ రకమైన ఎజెండా ఉండాలనేదానిపై అభిప్రాయాలు సేకరించనున్నారు. వీరితోపాటుగా ఆర్థికశాఖ, రక్షణశాఖకు చెందిన సైనిక, నౌకాదళ, వైమానికదళాల్లో పనిచేసిన విశ్రాంత అధికారులు ఇతర రిటైర్డ్ ఉద్యోగులతో

మిగతా 2వ పేజీలో

కాళేశ్వరానికి తొలి గేటు



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం బరాజ్‌కు శనివారం బిగించిన తొలి గేటును పరిశీలిస్తున్న నీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఇంజినీర్లు

అన్నారం బరాజ్ గేట్ల బిగింపు షురూ

- వానకాలం నుంచి ఎల్లంపల్లికి నీరు
- యుద్ధప్రాతిపదికన పనులు
- పదిరోజుల్లో పంప్‌హౌస్‌లకు యంత్రాలు
- మే లోగా గ్రావిటీ కెనాల్ పూర్తి
- ఏప్రిల్ వరకు సబ్‌స్టేషన్లు సిద్ధం
- కాలువల్లో నీరు పారినప్పుడే అసలైన ఉగాది
- భారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- కాళేశ్వరం బరాజ్‌లు, పంప్‌హౌస్‌లు, కెనాల్ పనుల పరిశీలన

జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ఆగమేఘాల మీద సాగుతున్నాయి. బంగారు తెలంగాణ కోసం జలసిరులు దూకనున్న ప్రాజెక్టు నిర్మాణంలో మరో ముందడుగు పడింది. అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అద్వితీయమైన ప్రాజెక్టు తొలిగేటును సంతరించుకున్నది. కీలకదశకు చేరుకున్న పనులను నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులవేగంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు భారతదేశ చరిత్రలోనే రికార్డు సృష్టిస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలోని అన్నారం, మేడిగడ్డ వద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్న బరాజ్‌లు, కన్నెపల్లి వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మేడిగడ్డ బరాజ్ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోతల

మిగతా 7వ పేజీలో

డిగ్రీ కాలేజీల్లో కొత్తగా 1384 పోస్టులు

భర్తీకి సర్కారు ఆమోదం • డిగ్రీ లెక్చరర్ల సంఘం కృతజ్ఞతలు 3



ఉగాది శుభాకాంక్షలు

దొంగే 'దొంగా దొంగా' అన్నట్టుంది!

- స్కాంగ్రెస్ పార్టీకి ఇసుక మాఫియా అనే హక్కు ఎక్కడిది?
- గనుల ఆదాయం లెక్కలతోసహా నిలదీసిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాంగ్రెస్ పార్టీకి ఇసుక మాఫియా అనే పేరు ఎత్తే అర్హత లేదని రాష్ట్ర గనులశాఖ మంత్రి కే తారకరామారావు స్పష్టంచేశారు. ఆ పార్టీ తీరు చూస్తుంటే.. దొంగే 'దొంగా.. దొంగా' అని అరిచినట్టు ఉన్నదని ఆయన ఎద్దేవాచేశారు. శుక్రవారం గనులశాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి కేటీఆర్ ఆయా లెక్కలను పేర్కొంటూ ట్వీట్ చేశారు. '2004-14 మధ్యకాలంలో ఇసుక విక్రయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరిన మొత్తం ఆదాయం రూ.39.84 కోట్లు. అంటే సగటున ఏడాదికి 4 కోట్లు. 2014-18 మధ్య కాలంలో ఇసుక విక్రయం ద్వారా వచ్చిన మొత్తం రూ.1609 కోట్లు. సగటున ఏడాదికి రూ.400 కోట్లు. అంటే ఇసుక విక్రయం ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 100 రెట్లు పెరుగుదల నమోదైంది. కాగా, ఈ తేడా సొమ్ము ఎక్కడికి పోయిందని ఆశ్చర్యం కలుగుతున్నది' అని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

KTR
@KTRTRS

And on top of this, Scamgress has the audacity to preach about curbing "Sand Mafia"

Ulta Chor Kothwal Ko Daante !!

తెలంగాణకు ఏం చేశారో కూడా చెప్పండి?

- కేంద్రమంత్రికి రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సూటిప్రశ్న
- ఏపీకి చేసిన సాయాన్ని వివరించిన పీయూష్‌గోయల్‌కు ట్వీట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు తామేం చేస్తున్నామో లెక్కలతో సహా చెప్తున్న కేంద్రమంత్రి.. తెలంగాణకు ఏం చేశారో కూడా గణాంకాలను వివరించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమశాఖల మంత్రి కే తారకరామారావు కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు ఆయన ట్వీట్ చేశారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో భాగస్వామి అయిన టీడీపీ ఆ వేదిక నుంచి బయటకు రావడం, ఏపీకి సంబంధించిన హామీలను నిలబెట్టుకోవడంలేదని ఆరోపణలు చేసిన నేపథ్యంలో పీయూష్ గోయల్ ట్విట్టర్ వేదికగా వివరణ ఇచ్చారు. 'అభివృద్ధి పథం వైపు ఆంధ్రప్రదేశ్ సాగుతున్న తీరును ప్రతి ఒక్కరూ గమనించాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ ప్రజల కోసం నిర్విరామంగా కృషిచేస్తున్నది. ఏపీ వృద్ధిని కొనసాగించేందుకు మద్దతు అందిస్తున్నది' అని ట్వీట్ చేశారు. దీనిపై మంత్రి కేటీఆర్ స్పందించారు. 'గౌరవ మంత్రిగారూ.. ఇదే రీతిలో తెలంగాణకు సైతం మీరిచ్చిన హామీలు, నెరవేర్చిన వాటి గణాంకాలను వివరించగలరా? మీకో విషయం గుర్తుచేస్తున్నాను. ఇదే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఏపీలాగానే తెలంగాణకు కూడా ఎన్నో హామీలు ఇచ్చారు. గౌరవంతో.. కేటీఆర్' అంటూ ట్వీట్ చేశారు.

KTR
@KTRTRS

Dear Piyush Ji,

Could you be kind enough to also share with us about the promises delivered to the people of Telangana? Let me remind you that many assurances were given in the same AP Reorganisation Act for Telangana as well

Regards,
KTR

పీయూష్‌గోయల్‌కు మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్



శనివారం రాత్రి రాజ్‌భవన్‌లో జరిగిన ఉగాది సంబురాల్లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



దేవనార్ ఫౌండేషన్‌కు గవర్నర్ నరసింహన్ తన ప్రత్యేక నిధి నుంచి రూ.లక్ష చెక్కును ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ద్వారా అందజేయిస్తున్న దృశ్యం. చిత్రంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తదితరులు కూడా ఉన్నారు.



రాజ్‌భవన్‌లో ఉగాది సంబురాలకు హాజరైన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం కేసీఆర్



రాజ్‌భవన్‌లో ఉగాది సంబురాల్లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

నేడు చిరుజల్లులు

వంగూరులో 3 సెం.మీ.వర్షపాతం నమోదు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం రాష్ట్రంపై లేనప్పటికీ తేమతో కూడిన గాలులు వీచే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల మేర తగ్గినట్టు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం 8-30 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిశాయని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా వంగూర్‌లో 3 సెం.మీ నమోదైంది. యాచారం, అశ్వారావుపేట, జూలూరుపాడు, కొణిజెర్ల, తిమ్మాజీపేట, కల్వకుర్తి, అచ్చంపేట, జడ్చర్ల, రెంజల్, ఆర్మూర్, ముల్కలపల్లి, ఇబ్రహీంపట్నం, మోర్తాడ్, దేవరకొండల్లో 2 సెం.మీ చొప్పున వర్షం కురిసిందన్నారు. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని పలుచోట్ల కల్లాల్లో ఆరబోసిన మిర్చి పంట తడిసి నష్టంవాటిల్లింది.

చరిత్ర, సంస్కృతి పిల్లలకు బోధించాలి

- రాజ్‌భవన్ ఉగాది వేడుకలలో ఉపరాష్ట్రపతి
- మానవత్వ నామ సంవత్సరం: గవర్నర్
- తీపిచేదుల కలయిక జీవితం.. భరించాలి, ఆస్వాదించాలి: సీఎం కేసీఆర్

(ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

చరిత్ర, సంస్కృతికి పాఠ్యాంశాలలో ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరముందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. ప్రకృతి, సంస్కృతి పరిరక్షణతోనే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ప్రకృతితో మమేకమై జీవించకపోతే మనుగడకే ప్రమాదమని హెచ్చరించారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ శనివారం రాత్రి నిర్వహించిన శ్రీ విళంబి నామసంవత్సర ఉగాది వేడుకలకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావుతోపాటు వెంకయ్య విశిష్టఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉగాది పండుగ వినూత్నతకు నిదర్శనమని ఉపరాష్ట్రపతి అన్నారు. తెలుగువారి పండుగను గవర్నర్ రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. 'మామిడికి పూత వచ్చింది. కోయిల గొంతుకు కూత వచ్చింది.. మన గవర్నర్ గారికి తెలుగు వచ్చింది. మనందరికీ తెలివిరావాలి' అని వెంకయ్యనాయుడు చమత్కరించారు. పక్కరాష్ట్రం వారైన గవర్నర్ కష్టపడి తెలుగు నేర్చుకున్నారని ప్రశంసించారు. కానీ తెలుగువారమైన మనం మాతృభాషను మరిచిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 'చరిత్ర, సంస్కృతి మన పిల్లలకు తెలియాలి. మనం నేర్పితే నేర్చుకుంటారు. లేకపోతే మరిచిపోతారు. తెలుగును తప్పనిసరిగా నేర్చుకుంటేనే ఉద్యోగం వస్తుందనే నిబంధన తీసుకురావాలి' అని చెప్పారు. తెలుగుభాష పరిరక్షణకు తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయమని మనస్ఫూర్తిగా అభినందించారు. తెలుగుభాషపై ప్రభుత్వం రూపొందించిన కరదీపిక గురించి సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతికి వివరించారు. విళంబినామ సంవత్సరం ఉగాదిని తాను మానవత్వ నామ సంవత్సరంగా భావిస్తున్నానని గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ అన్నారు. 'మామిడి పువ్వుకి మాట వచ్చింది. కోయిల గొంతుకు కూత వచ్చింది. వేపకొమ్మకు పూత వచ్చింది. పసిడిబెల్లం తోడుగా వచ్చింది. గుమ్మానికి పచ్చని తోరణమొచ్చింది. ఉగాది పండుగ ముందుకు వచ్చింది' అంటూ తెలుగు కవితను చదివి వినిపించారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలను తెలిపారు. హాయి హాయిగా ఆమని సాగే ఉగాదిలో నవవసంతం కుసుమించే విళంబి నామసంవత్సరంలో రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గవర్నర్ ఆకాంక్షించారు.

సహనంతో ముందుకు సాగాలి

ఉగాది షడ్రుచులలో మంచి, చెడు కలిసి ఉన్నదనే సందేశం అంతర్లీనంగా ఉందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. కాలం గడుస్తూ ఉంటుంది. మంచి, చెడు ఉంటుంది. సంయమనం పాటిస్తూ, సహనంతో వ్యవహరిస్తూ, కష్టాన్ని భరిస్తూ, మంచిని ఆస్వాదిస్తూ ముందుకు సాగడమే జీవితమని సీఎం చెప్పారు. స్వతహాగా తమిళులైనప్పటికీ గవర్నర్ తెలుగు సంవత్సరం ఉగాది ఉత్సవాలను క్రమం తప్పకుండా నిష్ఠతో నిర్వహించడం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజ్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు ఉండేవి కావు. కానీ గవర్నర్‌గా నరసింహన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉగాదికి ఒకరోజు ముందు వేడుకలను క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎక్కడ ఉంటున్నామో అక్కడి ప్రజల అస్తిత్వాన్ని కాపాడటం గొప్ప విషయమని అన్నారు. తెలుగు పండుగను ఆదరిస్తున్న గవర్నర్‌కు తెలుగు ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడును, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును గవర్నర్ నరసింహన్ శాలువలతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

ఆహ్లాదకరంగా ఉగాది వేడుకలు

అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో రాజ్‌భవన్‌లో విళంబినామ సంవత్సర ఉగాది వేడుకలు జరిగాయి. గవర్నర్ నరసింహన్, ఆయన సతీమణి విమలా నరసింహన్ అతిథులకు ఆత్మీయ స్వాగతం పలికారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన కార్యక్రమంలో స్పీకర్ మధుసూదనాచారి, మండలి చైర్మన్ స్వామిగౌడ్‌తోపాటు మంత్రులు, రాజకీయ పార్టీల ప్రముఖులు, అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులూ హాజరయ్యారు. మొదట శ్రీవిద్యా శ్రీధర్‌శర్మ పంచాంగ శ్రవణం వినిపించారు. ఈసారి రవి (సూర్యుడు) రాజుగా శని మంత్రిగా ఉన్నందున కొంత ప్రతికూలతలుంటాయని, ప్రతి ఒక్కరు సహనం వహించాలని సూచించారు. దేవనార్ ఫౌండేషన్‌కు చెందిన అంధ విద్యార్థుల సీతా స్వయంవరం నృత్యప్రదర్శన ఆహూతులను ఆకట్టుకున్నది. గవర్నర్ ముగ్ధుడై విద్యార్థులకు తన ప్రత్యేకనిధి నుంచి లక్షరూపాయల చెక్‌ను బహూకరించారు. ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఒగ్గుకళాకారుల ప్రదర్శన, అన్నమయ కృతి, పేరిణీనృత్యం అలరించాయి.

ముహూర్తం




సూర్యోదయం: 6.25 గంటలకు



సూర్యాస్తమయం: 6.23 గంటలకు

శ్రీవిళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత రుతువు, చైత్రమాసం, శుక్లపక్షం, పాడ్యమి సాయంత్రం 6.34 వరకు, తదుపరి విదియ. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 8.11 వరకు, తదుపరి రేవతి. అమృత ఘడియలు: మధ్యాహ్నం 3.17 నుంచి 4.53 వరకు, రాహుకాలం: సాయంత్రం 4.53 నుంచి 6.23 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.47 నుంచి 5.35 వరకు, వర్జ్యం: ఉదయం 7.57 నుంచి 9.33 వరకు.

లోకం పోకడ



రాజపూజ్యం సున్న, అవమానం ఆరు..

మహిళలకు ప్రాధాన్యం పెరుగాలి

- ఏడాదంతా మహిళాసాధికారితపై చర్చించాలి
- వరకట్నం ఎందుకని ప్రశ్నించే రోజులు రావాలి
- మహిళా బిల్లు ఆమోదానికి మోదీ చొరువచూపాలి
- తెలంగాణ సర్కారు చర్యలతో మహిళలకు భరోసా
- మహిళా నాయకత్వ సదస్సులో ఎంపీ కవిత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

అన్నిరంగాల్లో మహిళల ప్రాధాన్యం పెరుగాలని, మహిళా సాధికారతకు ప్రభుత్వాలు పథకాలు అమలుచేయాలని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత సూచించారు. శనివారం హయత్ హోటల్‌లో నల్సార్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన మహిళా నాయకత్వ సదస్సు-2018లో 'సెలబ్రేటింగ్ విమెన్-చాంపియన్స్ ఆఫ్ ఛేంజ్' అంశంపై ఆమె మాట్లాడారు. మహిళా నాయకత్వం, సాధికారతపై ప్రభుత్వాలు, కంపెనీలు, రాజకీయనాయకులు, అన్నివర్గాలు ఆలోచించాలని కోరారు. మహిళల సాధికారతపై చర్చల్లో పురుషులను కూడా ఆహ్వానించాలని, వారి సంక్షేమం కోసం చర్చించే పరిస్థితి రావాలన్నారు. చదువుకున్న యువతులు సామాజిక సమస్యలపై పోరాటం చేయాలని, వరకట్నం ఎందుకని ప్రశ్నించే రోజులు రావాలని పిలుపునిచ్చారు. బహుమతి రూపంలో ఇచ్చినా మహిళల పేరు మీదే ఉండాలని అభిప్రాయపడ్డారు. అన్నిరంగాల్లో మహిళలు ప్రవేశించారని, మహిళలు చదువుకుంటే సమాజంలో అనేక సానుకూల మార్పులు వస్తాయని చెప్పారు. వారసత్వం విషయంలో మహిళలను ప్రశ్నిస్తున్నారని, ముందుగా పురుషులను నిలదీయాలన్నారు. ఎంతో మంది మహిళా నేతలు పాలనలో రాణించారని, బ్రిటన్ ప్రధాని మార్గరెట్ థాచర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేందుకు ప్రధాని మోదీ చొరువ చూపాలని కోరారు. కార్యక్రమంలో టైమ్స్ గ్రూప్ కన్సల్టింగ్ ఎడిటర్ సాగరికా ఘోష్, టీఐఈ అధ్యక్షురాలు కాశీప్రసాద్, సీఐఐ చైర్‌పర్సన్ శోభాదీక్షిత్, మాజీ చైర్‌పర్సన్ కరుణాగోపాల్, నల్సార్ వర్సిటీ వీసీ ఫైజన్ ముస్తఫా, రిజిస్ట్రార్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శనివారం మహిళా నాయకత్వ సదస్సు-2018లో మాట్లాడుతున్న నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

తెలంగాణ ప్రభుత్వం మహిళా పారిశ్రామికవేత్తలను పోత్సహిస్తున్నదని ఎంపీ కవిత చెప్పారు. మహిళలకు భద్రత కల్పించేందుకు ఏర్పాటుచేసిన షీటీమ్స్ అద్భుతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశ్రామికవేత్తలకోసం దేశంలోనే తొలిసారిగా వీ-హబ్‌ను ప్రారంభించామని తెలిపారు. దీనికోసం బడ్జెట్‌లో రూ. 15 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీరు అందించి మహిళలకు కష్టాలులేకుండా చేస్తున్నామన్నారు. 'హైదరాబాద్ పూర్తిస్థాయిలో స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందాక అడుగడుగునా నిఘా, పటిష్ఠ భద్రత ఉంటుంది. ప్రస్తుతం ఇక్కడ ఐటీ ఉద్యోగం చేసే మహిళలు భరోసాతో ఉన్నారు' అని సదస్సుకు హాజరైన టెక్ మహీంద్రా డెలివరీ మేనేజర్ ప్రణతి అభిప్రాయపడ్డారు. 'స్వీయ రక్షణ పాటించాలి. ఉద్యోగాలు చేయడంతోనే సరిపెట్టుకోకుండా, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి' అని మైక్రోసాఫ్ట్ సీనియర్ ప్రొగ్రాం మేనేజర్ స్వాతి రాఘువేందర్ చెప్పారు.

ఫెడరల్ ఫ్రంట్‌కు ముందడుగు

మొదటిపేజీ తరువాయి...

కూడా ఆయన సంప్రదింపులు జరుపనున్నారు. ఈ సమావేశాలకు ప్రత్యేక సమన్వయకర్తలను నియమించారు.

కేసీఆర్ పర్యటన షెడ్యూల్

ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ఉదయం శాసనసభ సమావేశాలకు హాజరై మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో కోల్‌కతా బయలుదేరుతారు. మధ్యాహ్నం రెండు గంటలకు కోల్‌కతాలోని సుభాష్‌చంద్రబోస్ విమానాశ్రయంలో దిగి హోటల్ తాజ్ బెంగాల్‌లో విడిది చేస్తారు. మధ్యాహ్నం 3.15 గంటలకు పశ్చిమబెంగాల్ సచివాలయంలో ముఖ్యమంత్రి మమతాబెనర్జీతో భేటీ అవుతారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం భేటీ రెండుగంటలకుపైగా సాగే అవకాశముందని పార్టీ నాయకులు చెప్తున్నారు. ఫ్రంట్ లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ, ఎజెండా తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించే అవకాశముందని సమాచారం. కీలక నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశముందని భావిస్తున్నారు. భేటీ అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్.. కాళీమాత మందిరాన్ని దర్శించుకోనున్నారు. రాత్రి తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. సీఎం కేసీఆర్ వెంట రాష్ట్రానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొననున్నారని తెలిసింది.

మార్పు కోసమే ఫెడరల్ ఫ్రంట్: ఎంపీ కవిత

మార్పు దిశగా దేశాన్ని నడిపించేందుకోసమే సీఎం కే చంద్రశేఖర్‌రావు ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఫెడరల్ ఫ్రంట్ రాజకీయ అంశం కాదని, ప్రజల అవసరాలు తీరుస్తూ.. మౌలిక సదుపాయాలు కల్పించేందుకోసమేనని స్పష్టం చేశారు. నల్సార్ యూనివర్సిటీ శనివారం హోటల్ పార్క్ హయత్‌లో నిర్వహించిన మహిళా నాయకత్వ సదస్సు-2018లో పాల్గొన్న ఎంపీ కవిత.. కార్యక్రమం అనంతరం మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించారు. తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అమలుచేయాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఆమె వివరించారు. పదవుల కోసమో, మరోదానికోసమో సీఎం పాకులాడటం లేదని కవిత స్పష్టం చేశారు. 70 ఏండ్లలో దేశంలో జరుగని అభివృద్ధిని తెలంగాణలో మూడేండ్లలో సాధించామని తెలియజెప్పడంతోపాటు, దేశమంతటా ఈ అభివృద్ధి ఫలాలను అందించాలన్నదే సీఎం కేసీఆర్ ఉద్దేశమని అన్నారు. కేంద్రంపై టీడీపీ, వైసీపీలు పెట్టిన అవిశ్వాసంపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు గల్లంతే: ఎంపీ వినోద్‌కుమార్



వేములవాడ, నమస్తే తెలంగాణ: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు గల్లంతవుతాయని, కేంద్రంలో జాతీయ పార్టీలకు మూడంకెల స్థానం కూడా దక్కదని కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. దేశంలో ఇప్పటికే ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం పెరిగిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో రెండు రాష్ట్ర పార్టీలు జత కట్టడంతో బీజేపీ, కాంగ్రెస్‌ల అడ్రస్ గల్లంతయ్యిందన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రాంతీయ పార్టీలు చేస్తున్న అభివృద్ధి పనులు వచ్చే ఎన్నికల్లో ప్రభావాన్ని చూపుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దేశం గమనిస్తున్నదని పేర్కొన్నారు. ఈ పథకాల గురించి దేశవ్యాప్తంగా తెలియజేస్తామని చెప్పారు.

సెషన్స్ జడ్జి ఇంట్లో ఏసీబీ తనిఖీలు

- ఆదాయానికి మించి రూ.3.57 కోట్ల ఆస్తులు గుర్తింపు
- 2.5 కేజీల బంగారం, 4 కేజీల వెండి స్వాధీనం

హైదరాబాద్/సీతాఫల్‌మండి, నమస్తే తెలంగాణ: రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి ఓ జడ్జి ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు జరిపి అక్రమాస్తులను గుర్తించారు. హైదరాబాద్‌లోని నాంపల్లి లేబర్‌కోర్టు ప్రిసైడింగ్ అధికారిగా పనిచేస్తున్న సెషన్స్ జడ్జి మల్లంపాటి గాంధీ సికింద్రాబాద్‌లోని వారాసిగూడలో నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా ఆయన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రాజకీయ నాయకులు, న్యాయ వ్యవస్థలో ఉన్న పలువురి సహకారంతో అక్రమాలకు పాల్పడి భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు గాంధీపై ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. ఆస్తులపై సమీప బంధువే ఏసీబీకి సమాచారం అందించినట్టు తెలిసింది. ఈ వివరాల ఆధారంగా ఏసీబీ డీజీ పూర్ణచందర్‌రావు ఇటీవల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్‌రంగనాథన్‌ను కలిసి వివరించారు. ఆధారాలు ఉండడంతో కేసు నమోదు, గాంధీపై తదుపరి చర్యలకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి అనుమతించారు. దీంతో శనివారం ఉదయం ఆరుగంటల నుంచే వారాసిగూడలోని గాంధీ ఇంట్లో ఏసీబీ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోదాలు చేపట్టారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లాలో గాంధీ బంధువులు, స్నేహితుల ఇండ్లలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో హైదరాబాద్‌లో రెండు ఫ్లాట్లు, మూడు అంతస్తుల భవనం ఉన్నట్టు గుర్తించారు. వారాసిగూడలోని నివాసంలో కిలో బంగారం, నాలుగు కిలోల వెండి ఆభరణాలు బయటపడ్డాయి. వారాసిగూడలోని ఎస్‌బీఐ లాకర్లను తెరిచి మరో కిలోన్నర బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో గాంధీ పేరిట 18.22 ఎకరాల భూమి ఉన్నట్టు గుర్తించారు. 1994 నుంచి అస్తులను కూడబెట్టారని, ఆదాయానికి మించి రూ.3.57 కోట్ల ఆస్తులున్నట్లుగా గుర్తించిచామని ఏసీబీ డీజీపీ పూర్ణచంద్రరావు ఓ ప్రకటనలో తెలిపారు. తదుపరి చర్యలకు ఏసీబీ రంగం సిద్ధం చేసున్నట్టు తెలిసింది.



హైదరాబాద్ వారాసిగూడలో సెషన్స్ జడ్జి మల్లంపాటి గాంధీ నివాసం. (ఇన్‌సెట్) ఎం గాంధీ



ఉగాది శుభాకాంక్షలు

డిగ్రీ కాలేజీల్లో కొత్తగా 1,384 పోస్టులు

- భర్తీకి సర్కారు ఆమోదం.. డిగ్రీ లెక్చరర్ల సంఘం కృతజ్ఞతలు

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: రాష్ట్రంలోని 132 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను బలోపేతం చేయడంలో భాగంగా 1,384 పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసింది. దీనిపై ఇప్పటికే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇందులో 1,214 డిగ్రీ లెక్చరర్ల పోస్టులు (వివిధ సబ్జెక్టులలో కలిపి) ఉన్నాయి. 15 ప్రిన్సిపాల్ పోస్టులు, 67 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు, 63 గ్రంథాలయ అధ్యాపక పోస్టులు, 24 అడ్మినిస్ట్రేషన్ పోస్టులు ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ మొత్తం పోస్టులలో 75 శాతం పదోన్నతుల ద్వారా, 25 శాతం రెగ్యులర్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా పోస్టుల భర్తీకి వీలైనంత త్వరలోనే నోటిఫికేషన్లు విడుదలయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. డిగ్రీ కాలేజీల్లో 1,384 పోస్టులను మంజూరుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ప్రభుత్వం కాలేజీ గెజిటెడ్ టీచర్ అసోసియేషన్ (టీజీసీజీటీఏ) రాష్ట్ర నాయకులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వారు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. డిప్యూటీ సీఎంను కలిసినవారిలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు సంజీవయ్య, సురేందర్‌రెడ్డి జీ శ్యామ్, కే మల్లారెడ్డి, శంకరనారాయణ, మల్లయ్య, చిన్నా, మురళి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు టీచర్ల విరాళం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సీఎం సహాయ నిధికి ఒక రోజు మూలవేతనం ఇచ్చేందుకు రాష్ట్రంలోని ఉపాధ్యాయులంతా ముందుకొచ్చారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్, తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్, తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్‌లు తమ సభ్యుల ఒకరోజు మూలవేతనాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళంగా ఇవ్వడానికి ముందుకొచ్చాయి. ఉద్యోగుల ఏప్రిల్ నెల వేతనం నుంచి ఒకరోజు మూలవేతనాన్ని తగ్గించి, సీఎం రిలీఫ్‌ఫండ్ ఖాతాలో జమచేయాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్ శివశంకర్ ట్రెజరీ అధికారులకు శనివారం ఉత్తర్వులు జారీచేశారు.

అందరికీ ఎల్పీజీ



- గ్యాస్ కనెక్షన్ లేని ఇల్లు ఉండకూడదు.. వ్యాపారస్థులు ఆత్మగౌరవంతో బతుకాలి
- గ్యాస్ సిలిండర్ల బరువు తగ్గితే చర్యలు
- ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల సమావేశంలో పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్
- డీలర్ల బాధలు తెలిసిన మంత్రి ఈటల: ఎంపీ పసునూరి దయాకర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

తెలంగాణ ఏర్పడ్డాక ఏ ఒక్క ఆడబిడ్డ కూడా కట్టెలపొయ్యి మీద వంటచేసే బాధ లేకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గతంలో దీపం కనెక్షన్ పొందేందుకు పైరవీలు చేయాల్సి వచ్చేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. ఏడాది చివరినాటికి గ్యాస్ కనెక్షన్ లేని ఇల్లు తెలంగాణలో ఉండకూడదని, వంద శాతం గ్యాస్ కనెక్షన్లు గల గృహాలున్న రాష్ట్రంగా నిలుపాలని పిలుపునిచ్చారు. శనివారం బేగంపేట్‌లోని మనోహర్ హోటల్‌లో నిర్వహించిన తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ సమావేశం-2018లో మంత్రి ఈటల ప్రసంగించారు. ఇంటింటికి ఎల్పీజీ కనెక్షన్ ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రం ఏర్పాడ్డాక తొలి బడ్జెట్‌లోనే రూ.150 కోట్లు కేటాయించామని చెప్పారు. 10 లక్షల కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను అడిగితే ఇప్పటివరకు ఇవ్వలేదని తెలిపారు. తెలంగాణలో కుటుంబాల కంటే గ్యాస్ కనెక్షన్లే ఎక్కువగా ఉన్నాయని, అయినప్పటికీ అడిగిన వారందరికి ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. వ్యాపారం చేసేవాళ్లు ఆత్మగౌరవంతో బతుకాలని, తప్పులు చేసి చేతులు కట్టుకోవాల్సిన పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. గ్యాస్ సిలిండర్ల బరువు సరిగా ఉండేలా చూసుకోవాలని గ్యాస్ ఏజెన్సీలకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని, ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ.. చిన్నడీలర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డెలివరీ బాయ్స్ చేసే తప్పులకు డీలర్లపై కేసులు పెట్టడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. డీలర్ల బాధలు తెలిసిన వ్యక్తి మంత్రిగా ఉండటం సంతోషించదగ్గ విషయమని, సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని ఎంపీ దయాకర్ అన్నారు.

అత్యాధునిక 3టి ఐ.ఎం.ఆర్.ఐ.తో బ్రెయిన్ సర్జరీలలో సరికొత్త విప్లవం

- ***మెదడులో ఏర్పడిన కాన్సర్, సాధారణ గడ్డలను ఇకపై మూలం నుంచీ తొలిగించి వేయవచ్చు.***
- ***పదే పదే బ్రెయిన్ సర్జరీలు చేయించుకోవలసిన అవసరాన్ని పూర్తిగా తొలగించి వేస్తుంది.***
- ***మెదడు గడ్డల శస్త్ర చికిత్సను ఖచ్చితం, సురక్షితం చేయగలుగుతుంది.***
- ***దేశంలో మొదటిసారిగా యశోద హాస్పిటల్స్ అందు బాటులోకి తెచ్చిన అత్యాధునిక సౌకర్యం.***

మెదడులో ఏర్పడే గడ్డలు తీవ్రమైన తల నొప్పి మొదలు కొని శరీరంలోని వివిధ అవయవాల పని తీరును దెబ్బ తీసి వ్యక్తి సాధారణ జీవితాన్ని అతలాకుతలం చేయటం వరకూ అనేక సమస్యలకు కారణం అవుతాయి. వీటిని తొలగించేందుకు చేసే శస్త్ర చికిత్సకు సంబంధించి పెద్ద ముందడుగు పడింది. విదేశాలలోని ప్రపంచ ప్రఖ్యాత వైద్య కేంద్రాలలో బ్రెయిన్ సర్జరీలకు అపూర్వమైన విధంగా ఖచ్చితత్వాన్ని కలిగించి, గడ్డలను సమూలంగా తొలగించి వేసేందుకు మళ్లీ మళ్లీ ఆపరేషన్లు చేయాల్సిన అవసరం లేకుండా చేయటం ద్వారా బ్రెయిన్ సర్జరీలలో విప్లవాన్ని తీసుకువచ్చిన ఇంట్రా ఆపరేటివ్ 3టి ఎం.ఆర్.ఐ. (ఐ.ఎం.ఆర్.ఐ.) మన దేశంలో అందు బాటులోకి వచ్చింది. తొలిసారిగా యశోద గ్రూప్ హాస్పిటల్స్‌లో దీనిని నెలకొల్పారు. మన దేశంలో మెదడులో గడ్డలకు ప్రస్తుతం చేస్తున్న శస్త్రచికిత్సను ఇది పూర్తిగా మార్చివేయగలుగుతుంది. ఈ 3టి ఇంట్రా ఆపరేటివ్ ఎం.ఆర్.ఐ. సాయంతో సర్జన్లు కేంద్రనాడీ మండలం (సి.ఎన్.ఎస్.)లో ఏర్పడే గడ్డలను మూలాల వరకూ గుర్తించి కూకటి వ్రేళ్లతో తొలగించి వేయటానికి వీలవుతుంది. గడచిన కొద్ది నెలల కాలంలో ఐఎమ్మార్ఐ ని ఉపయోగించి యశోద గ్రూప్ హాస్పిటల్స్‌కు చెందిన సర్జన్లు విజయవంతంగా వంద వరకూ సంక్లిష్టమైన మెదడు గడ్డల ఆపరేషన్లుచేసి మెదడులో గడ్డలను పూర్తిగా తీసివేయగలిగారు. వీరందరికీ తమ సమస్య శాశ్వత పరిష్కారం కోసం మళ్ళీ మళ్లీ బ్రెయిన్ సర్జరీలు చేయించుకోవలసిన పరిస్థితి తప్పింది.

మెదడుకు చేసే శస్త్రచికిత్సలు సంక్లిష్టమైనవి, కీలకమైనవి. మెదడులో అసహజమైన మార్పులు, పరిణామాలను సరిచేయటానికి తప్పనిసరి పరిస్థితుల్లో బ్రెయిన్ సర్జరీని సిఫార్సు చేస్తారు. ఈ లోటుపాట్లు పుట్టుకతో వచ్చినవో, ప్రమాదాలు, వ్యాధులు, గాయాలు లేదా ఇతర సమస్యల కారణంగా జరిగి ఉండవచ్చు. కారణం ఏదైనప్పటికీ మెదడులో గడ్డలకు కొన్నిసార్లు శస్త్రచికిత్స అనివార్యం అవుతుంది. మెదడులో ఇటువంటి సమస్యలను పరిష్కరించే, నిర్మాణ పరమైన లోటుపాట్ల ను సరిచేసేందుకు పలురకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. మెదడులోని ఏ ప్రాంతానికి చికిత్స చేయాలన్న అంశాన్ని బట్టి డాక్టర్లు అందుకు అనువైన శస్త్ర చికిత్సను సిఫార్సు చేస్తారు. వైద్యరంగంలో జరిగిన అసాధారణ సాంకేతిక అభివృద్ధైన 3టి ఐ.ఎం.ఆర్.ఐ. వల్ల బ్రెయిన్ సర్జరీలు ఇదివరకు ఎన్నడూ లేనంత ఖచ్చితంగా, ప్రభావవంతంగా, సమర్థంగా మారాయి.

ఎం.ఆర్.ఐ. (మాగ్నెటిక్ రెజొనెన్స్ ఇమేజింగ్) సాయంతో శరీర అంతర్భాగంలోని అవయవాల స్పష్టమైన చిత్రాలను తీయటానికి వీలవుతుంది. ఇప్పటి వరకూ బ్రెయిన్ ట్యూమర్స్ వ్యాధి గ్రస్తులకు శస్త్ర చికిత్స చేసేందుకు ముందు ఎం.ఆర్.ఐ. పరీక్ష చేస్తున్నారు. ఈ ఎం.ఆర్.ఐ. చిత్రాల ఆధారంగా సర్జరీ నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ తరువాత రెండో రోజున పేషంటును మళ్లీ ఎం.ఆర్.ఐ. గదికి తరలించి మరోసారి పరీక్ష చేసి ట్యూమర్ ఏమేరకు తీసివేయ





గలిగింది పరిశీలిస్తున్నారు. దీని ఆధారంగా ట్యూమర్ ఇంకా కొంత మిగిలి ఉన్నట్టు గమనిస్తే మళ్లీ సర్జరీ చేస్తున్నారు. దీంతో బ్రెయిన్ ట్యూమరును మొత్తంగా తొలగించి వేయటానికి ఈ విధంగా పలుసార్లు సర్జరీలు చేయాల్సి వస్తున్నది. అదే ఇంట్రా ఆపరేటివ్ ఎం.ఆర్. ఐ. శస్త్ర చికిత్స సమయం లోనే స్కాన్‌ను నిర్వహించి అక్కడికక్కడే శస్త్రచికిత్సలో మార్పులు చేయటానికి వీలు కలుగుతుంది.

3టి ఇంట్రా ఆపరేటివ్ ఎం.ఆర్.ఐ.ఎలా పని చేస్తుంది?

రేడియో తరంగాలు, అయస్కాంతం క్షేత్రాలను ఉపయోగించుకుని ఇంట్రా ఆపరేటివ్ ఎం.ఆర్.ఐ. పూర్తి వివరాలు తెలిపే విధంగా శరీర భాగాలు, కణజాలాలకు సంబంధించిన స్పష్టమైన చిత్రాలను తీస్తుంది. కొత్తతరం సాధారణ ఎం.ఆర్.ఐ. లాంటి ఏర్పాట్లు ఉన్నప్పటికీ ఇది శస్త్రచికిత్స చేసే ఆపరేషన్ థియేటరులో పనిచేయగల విధంగా రూపొందించబడి ఉంటుంది. ఆపరేషన్ చేసే సమయంలో సర్జన్లు తమకు అవసరమైన ఇమేజెస్‌ను వెంట వెంటనే పొందగలుగుతుంటారు. ఆపరేషన్ చేయించుకుంటున్న వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, చేస్తున్న సర్జరీ సంక్లిష్టతనుబట్టి ఈ ఇమేజెస్‌ను తీసేందుకు ఏర్పాట్లు చేసుకుంటారు. బ్రెయిన్ సూట్ ఆనే ఈ ప్రత్యేక తరహా ఆపరేషన్ థియేటరులో జరిగే సర్జరీని గ్లోబల్ పొజీషనింగ్ సిస్టమ్ (జి.పి.ఎస్.) ఏర్పాటుతో కారును నడిపించటం లాంటిది ప్రతీ దశ పూర్తి స్పష్టతతో, సముచితమైన మార్గదర్శకత్వంతో సాగుతుంటుంది. మామూలు ఆపరేషన్ థియేటర్‌లో బ్రెయిన్ సర్జరీకి ఇది పూర్తిగా భిన్నమైనదన్నది స్పష్టం.

ఐ.ఎం.ఆర్.ఐ. వల్ల ప్రత్యేక ప్రయోజనాలు

మెదడు ఆపరేషన్లు చేసేందుకు ప్రణాళికను రూపొందించుకునేటపుడు డాక్టర్లు ఇమేజింగ్ పరీక్షలు చేయించి సిద్ధంగా ఉంచుకుంటారు. అయితే సర్జరీ చేస్తున్న సమయంలో అనివార్యంగా జరిగే మెదడు కదలికల (బ్రెయిన్ షిఫ్ట్స్) కారణంగా పరిస్థితి మారిపోతూ ఉంటుంది. దాంతో అంతకు ముందటి ఇమేజ్ ఆధారంగా మెదడు ఆపరేషన్‌ను కొనసాగించటం కష్టంగా, నష్టదాయకంగా తయారవుతుంది. ఈ సమయంలో ఇంట్రా ఆపరేటివ్ ఐ.ఎం.ఆర్.ఐ. అందించే చిత్రాలు సర్జన్లకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పేషంటును ఎం.ఆర్.ఐ. పరీక్ష కోసం బయటకు తీసుకెళ్లవలసిన అవసరం లేకుండా ఆపరేషన్ థియేటరులోనే 3టి ఇంట్రా ఆపరేటివ్ ఎం.ఆర్.ఐ. ఎప్పటికప్పుడు సమకూర్చే చిత్రాలు (రియల్ టైమ్ ఇమేజెస్) మెదడు తాజా పరిస్థితిని, గడ్డ తాలూకు విస్తృతి-దాని అంచులను సుస్పష్టంగా చూపిస్తాయి. మెదడులోని సాధారణ కణాలు, గడ్డల కణజాలాన్ని విడివిడిగా గుర్తించేందుకు వీలవుతుంది. మెదడు శస్త్ర చికిత్సలను సురక్షితం, అపూర్వమైన రీతిలో ఖచ్చితం చేస్తాయి. అంతే కాదు సంప్రదాయ బ్రెయిన్ సర్జరీలకు భిన్నంగా మెదడులో గడ్డను సమూలంగా తొలగించి వేయటం ద్వారా పదే పదే మెదడు ఆపరేషన్లు చేయాల్సిన పరిస్థితిని నివారిస్తుంది.

3టి ఐ.ఎం.ఆర్.ఐ.ఎటువంటి వ్యాధుల్లో ఉపయోగం?

3టి ఇంట్రా ఆపరేటివ్ ఎం.ఆర్.ఐ. మెదడులో గడ్డలు ఉన్న డైస్టోనియా, గ్లియోమా, న్యూరోసైక్రియాటిక్, పార్కిన్సన్స్ డిసీజ్, వణుకుడు (ఎసెన్షియల్ టెర్మర్స్), పిట్యూటరీ గ్రంథి గడ్డలు, మూర్ఛల వ్యాధుల చికిత్సలో కీలకమైన పాత్రవహిస్తుంది. ఈ వ్యాధులకు సంబంధించి సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలను మెదడులోని ఆరోగ్యకరమైన కణజాలానికి ఎంతమాత్రం నష్టం జరగ కుండా నిర్వహించేందుకు దీని ద్వారా వీలుకలుగుతుంది. ఒకే సర్జరీతో పూర్తి ప్రయోజనం పొంద గలుగు తారు. ఆపరేషన్ జరుగుతుండగానే నిముష నిముషానికి చిత్రాలను అందించేందుకు వీలుకలుగుతుంది. ఈ ఇమేజస్ అందుబాటులో ఉండటం వల్ల సర్జన్లు ట్యూమరు పరిమాణం, విస్తరణను విస్పష్టంగా చూడగలగటం వల్ల దానిని మూలల నుంచి తొలగించగలుగుతారు. అంతేకాదు. ఆ క్రమంలో మెదడులోని ఆయాప్రాంతాలకు ఏమాత్రం నష్టం జరగకుండా, తద్వారా అవి అదుపుచేసే శరీర భాగాల పనితీరు దెబ్బతినకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోగలుగుతారు.

డా. ఆనంద్ బాలసుబ్రమణియంతో ఇంటర్వ్యూ

డాక్టర్ ఆనంద్ బాలసుబ్రమణియం సుప్రసిద్ధ న్యూరోసర్జన్. మెదడు, వెన్ను ప్రాంతంలో తలెత్తే సాధారణ-కాన్సర్ గడ్డలతోపాటు మెదడు లోతట్టు ప్రదేశాలలో ఏర్పడే అన్ని రకాల గడ్డలను అత్యంత సురక్షితంగా తొలగించే శస్త్రచికిత్సలో నిష్ణాతుడిగా పేరు పొందారు. నాడీమండలపు శస్త్రచికిత్సల విభాగంలో పలు కొత్త మెళకువలను ప్రవేశపెట్టిన డాక్టర్ బాలసుబ్రమణియం ఇటీవలి సంవత్సరాలలో అభివృద్ధి చెందిన దేశాల ఆస్పత్రులు కొన్నింటిలో ఉపయోగంలో ఉన్న 3టి ఐ.ఎం.ఆర్.ఐ. వ్యవస్థను విజయవంతంగా మనదేశంలో ఉపయోగంలోకి తెచ్చారు. దీనిని ఉపయోగిస్తూ సంక్లిష్టమైన పిట్యూటరీ, ఆంటీరియర్ స్కల్ బేసే ట్యూమర్లను తొలగిస్తున్నారు.

ప్రశ్న: 3టి ఐ ఎం.ఆర్.ఐ.కి ఎందుకింత ప్రాధాన్యత?

జవాబు: ఇది కేవలం మరో ఎం.ఆర్.ఐ. కాదు. దీనివల్ల బ్రెయిన్ సర్జరీ చేస్తున్న సర్జన్లు రోగి ట్యూమరు పరిమాణం, విస్తరణను విస్పష్టంగా చూడగలగటం వల్ల దానిని మూలాల నుంచి తొలగించగలుగుతాం.

ప్రశ్న: ఈ వ్యవస్థ సర్జరీని ఏవిధంగా సురక్షితం చేస్తుంది?

జవాబు: గడ్డ తాలూకు విస్తృతి-దాని అంచులను సుస్పష్టంగా కనిపిస్తూండటం వల్ల ఆపరేషన్ చేసే ప్రదేశం పరిమితిని దృష్టిలో ఉంచుకుంటూ మెదడులోని ఆయా ప్రాంతాలకు ఏమాత్రం నష్టం జరగకుండా, తద్వారా అవి అదుపుచేసే శరీరాభాగాల పనితీరు దెబ్బతినకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోగల అవకాశం ఏర్పడుతుంది.

ప్రశ్న: ఇదివరలో కూడా బ్రెయిన్ సర్జరీలు చేసి గడ్డలను తొలగించేవారు కదా. అప్పుడెలా సాధ్యపడింది?

జవాబు: ఇప్పటి వరకూ బ్రెయిన్ ట్యూమర్స్ వ్యాధి గ్రస్తులకు శస్త్ర చికిత్స చేసేందుకు ముందు ఎం.ఆర్.ఐ. పరీక్షచే స్తున్నారు. ఈ ఎం.ఆర్.ఐ. చిత్రాల ఆధారంగా సర్జరీ నిర్వస్తున్నారు. ఆపరేషన్ తరువాత రెండో రోజున పేషంటును మళ్లీ ఎం.ఆర్.ఐ. గదికి తరలించి మరోసారి పరీక్షచేసి ట్యూమర్ ఏమేరకు తీసివేయ గలిగింది పరిశీలిస్తున్నారు. దీని ఆధారంగా ట్యూమర్ ఇంకా కొంత మిగిలి ఉన్నట్టు గమనిస్తే మళ్లీ సర్జరీ చేస్తున్నారు. దీంతో బెయిన్ ట్యూమరును మొత్తంగా తొలగించి వేయటానికి ఈ విధంగా పలుసార్లు సర్జరీలు చేయాల్సి వస్తున్నది. అదే ఇంట్రా ఆపరేటివ్ ఎం.ఆర్.ఐ. శస్త్ర చికిత్స సమయంలోనే స్కాన్‌ను నిర్వహించి అక్కడి కక్కడే శస్త్ర చికిత్సలో మార్పులు చేయటానికి వీలుకలుగు తుంది. అంటే పదేపదే సర్జరీలు చేయాల్సిన అగత్యం తప్పుతుంది. ఇప్పుడు దీనిని సికింద్రాబాదులోని యశోదా హాస్పటల్స్‌లో ఏర్పాటు చేశారు.



ప్రశ్న: సాధారణ ఆపరేషన్ థియేటరులో 3టి ఐ.ఎం.ఆర్.ఐ. ఏర్పాటుతో ఫలితాలు ఇంతగా మారిపోతాయా?

జవాబు: శస్త్రచికిత్స చేస్తున్న సమయంలో ఇంట్రా ఆపరేటివ్ ఎం.ఆర్.ఐ.ని సర్జన్లకు అందుబాటులో ఉంచే విధంగా ఆపరేషన్ థియేటరు ప్రత్యేకంగా రూపొందించాల్సి ఉంటుంది. మైక్రోస్కోప్, న్యూరో నావిగేషన్ వ్యవస్థలను దీనికి తోడుగా ఏర్పాటు చేస్తారు. అత్యాధునిక పరికరాల సముదాయంతో ఆపరేషన్ జరుగుతుండగానే నిముష నిముషానికి చిత్రాలను అందించేందుకు వీలు కలుగుతుంది. మరో విధంగా చెప్పాలంటే 3టి ఐ.ఎం.ఆర్.ఐ. ఒక సమగ్ర వ్యవస్థ. బ్రెయిన్ సూట్‌లోని ఇతర అత్యాధునిక పరికరాల ఫలితాలన్నింటినీ సమీకృతంచేసి సర్జనుకు సాయపడేదిగా 3టి ఐ.ఎం.ఆర్.ఐ. వ్యవస్థ ఉపయోగపడుతుంది.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
ఆదివారం, 18 మార్చి 2018
WWW.NTNEWS.COM

మొగులు మీద మన్నుపోస్తే!

కట్టా మీఠా



కట్టా శేఖర్ రెడ్డి

మొగులు మీద మన్నుపోస్తే మొగం మీద పడ్డది. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాలు, చెబుతున్న అబద్ధాలు అరువయ్యేండ్ల వారి చరిత్రను దాచిపెట్టలేవు. వారి పాపాలు కడిగితే పోవు. కాలానికి కొట్టుకుపోవు. ఎందుకంటే అవి మరిచిపోయేవి కాదు. శాసనసభా సమావేశాల మొదటి రోజునుంచి వారుచేస్తున్న అల్లరి వారి గయ్యాళితనాన్ని, అక్కసును, అజ్ఞానాన్ని బయటపెట్టిందే తప్ప, ఏ ఒక్క అంశాన్నీ చర్చకు పెట్టలేదు. శాసనసభలో గవర్నర్ ప్రసంగం ఇంకా పూర్తికాకముందే కాంగ్రెస్ నాయకులు గలభాకు దిగారు. అది ఏ సమస్య మీదనో తెలియదు. ఎందుకు గలభా చేస్తున్నారో తెలియదు. సమస్య మీద వారికి ఎంత నిబద్ధత ఉందో ఆ క్షణంలో వారి ముఖాల్లో వికవికలు, మైకులతో వారి వికృతచేష్టలు చూస్తే అర్థమవుతుంది. చిన్నపిల్లల్లా, చిల్లర వేషాలు వేసేందుకు వెనుకాడలేదు. పైగా గవర్నర్ కోసం విసిరితే అది మండలి చైర్మనుకు తగిలిందని వివరణ ఇచ్చుకోవడం. ఇన్నేండ్ల రాజకీయ అనుభవం ఏ గంగలో కలిసిందో, ఇంతకాలం ఏమి నేర్చుకున్నారో ఆ క్షణాన వారిని చూసినప్పుడు చాలామందికి సందేహం కలిగింది. కొంతమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆ తర్వాత, మేము వేరు, అల్లరి చేసినవారు వేరు అని వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. వాస్తవం వేరు. శాసనసభాపక్షం సమావేశంలో వారంతా కూడబలుక్కుని శాసనసభలో గలభా సృష్టించారు. ఒకవేళ అలా కాకపోయినా గలభా చేసే వారిని వారించాల్సిన నాయకత్వ బాధ్యతలో ఉండి, సభనుంచి తప్పించుకుపోయినా అదేమీ పెద్దరికం కాదు. తమపార్టీ సభ్యులు చేసిన దోషఫలం నుంచి నాయకుడూ తప్పించుకోలేడు. శాసనసభలో ఇలా గొడవ జరుగడం ఇదే మొదటిసారా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. హరీశ్‌రావు బల్లలు ఎక్కలేదా అని మాట్లాడుతున్నారు. ఆ రోజున్న పరిస్థితులు ఎలాంటివి? నిన్నటి పరిస్థితులు ఎలాంటివి? అప్పట్లో సభలో గొడవ జరుగడానికి ముందు తెలంగాణలో యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రమంతటా వాతావరణం భావోద్వేగంతో నిండి ఉంది. తెలంగాణ ఇస్తమని హామీ ఇచ్చిన కాంగ్రెస్ మోసం చేస్తూవస్తున్నది. గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ గురించి ఎటువంటి హామీ లేదు. ఈ మోసపూరితమైన వైఖరిపై తెలంగాణ అంతా భగ్గుమంటున్నకాలం. అటువంటి పరిస్థితుల్లో హరీశ్‌రావు చాలా ఆవేశంగా ఆ రోజు గవర్నర్‌ను నిలువరించే ప్రయత్నం చేసిన మాట వాస్తవం. అప్పటి పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులకు పోలిక ఉందా. కాంగ్రెస్ నాయకుల్లో ఏ సమస్యపైనైనా అంతటి సీరియస్‌నెస్ ఉందా. ఉంటే ఆ పకపకలు, వికవికలు, ఆ కామెడీ వేషాలు వేసేవారా?

నువ్వు మంచి పేరు సంపాదించుకోలేకపోతే ప్రత్యర్థికి చెడ్డపేరు ఆపాదించు. గౌరవంగా యుద్ధం గెలవలేకపోతే, ఎంత నీచానికైనా పాల్పడు. మన బురదను కడుక్కోలేకపోతే పక్కవాడికీ కొంతపూసి ఇద్దరూ సమానమేనని రుజువు చెయ్యి.. ఇవన్నీ కాంగ్రెస్ ఇంత కాలం అమలుచేస్తూ వచ్చిన రాజకీయ వికృత విన్యాసాలు. తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీయడానికి వారికి సమస్యలు దొరుకడం లేదు. కాంగ్రెస్ కలలో కూడా ఆలోచించని, చేయని పనులు చాలా తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్నది. ప్రజాకేంద్రక విధానాలతో పనిచేసుకుంటూ పోతున్నది. తెలంగాణను ఆరు దశాబ్దాల పాటు అరిగోసకు గురిచేసిన చరిత్ర కాంగ్రెస్, టీడీపీలది. సరిపడా కరెంటు ఇవ్వలేదు. విత్తనాలు, ఎరువులు సకాలంలో పంపిణీ చేయలేదు. అన్నింటికోసం ధర్నాలు, రాస్తారోకోలే. ఎండాకాలం వచ్చిందంటే తాగునీటికి కటకట. సాగునీరు తెలంగాణ కాంగ్రెస్, టీడీపీ నాయకులకు ఒక సమస్యే కాదు. రైతులకు సాగునీరు, పల్లెలకు తాగునీరు హామీ ఇవ్వాలన్న ఆలోచనే వారికి ఏ రోజూ రాలేదు. అడిగినవారికి అడుగనివారికి అందరికీ పింఛన్లు ఇస్తున్నది. అనేకానేక సామాజిక భద్రతా పథకాలను ప్రవేశపెట్టింది. రైతురుణాన్ని మాఫీచేయడమే కాకుండా, రైతుల్లో భరోసా నింపేందుకు ఎకరాకు నాలుగువేల రూపాయల పెట్టుబడిని ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టి దేశం అంతా తెలంగాణవైపు చూసేట్టు చేసింది. మరో అడుగు ముందుకువేసి రైతులందరికీ ప్రమాద బీమా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఆలోచన చేయని విధంగా పేదల పిల్లలకు అత్యంత నాణ్యమైన గురుకుల విద్యను అందిస్తున్నది. ముస్లింలకు లౌకికవాదం గురించి కోతలుకోసే ఏ పార్టీ చేయని పనిని తెలంగాణ ప్రభుత్వం చేసింది. ఇవ్వాళ ముస్లింల పిల్లలకు ప్రధాన స్రవంతి విద్యావకాశాలను కల్పించేందుకు, మత విద్యనుంచి విముక్తి చేసి, బతుకుతెరువునిచ్చే విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ గురుకుల వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇటువంటి విప్లవాత్మకమైన ఆలోచన ఇటు కాంగ్రెస్ కానీ, అటు బీజేపీ, టీడీపీలు కానీ ఏనాడైనా చేశాయా? ఒక్క సామాజికవర్గం ఏమిటి సమాజంలోని అన్ని సామాజిక వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకునే అనేక ఆర్థిక పథకాలను ప్రవేశపెట్టి అమలుచేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిది. సంక్షేమ, సామాజిక భద్రత పథకాల విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా వెలుగొందుతూ ఉన్నది.

నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో గత నాలుగేండ్లలో మన రాష్ట్రంలో మన ప్రభుత్వం చూపెడుతున్న శ్రద్ధ మూడు నాలుగు దశాబ్దాల క్రితం మన నాయకులు చూపించి ఉంటే తెలంగాణ ఎంత బాగుండేది. ఇవ్వాళ ప్రాజెక్టులకు అడుగడుగునా అడ్డుపడుతున్న కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశారో అందరికీ తెలుసు. ప్రాజెక్టులు, కాలువలు పూర్తిచేసి ప్రజలకు నీరివ్వడం లక్ష్యంగా పనిచేయ లేదు. తలా ఒక కాంట్రాక్టు తీసుకొని, కాలువలు తవ్వి, ప్రాజెక్టుల పని వదిలేశారు. ఇవ్వాళ వీరావేశాలు ప్రదర్శిస్తున్న నల్లగొండ కాంగ్రెస్ నాయకుడు పక్కా కాంట్రాక్టరుగానే రాజకీయాల్లో ప్రవేశించారు. ఉదయ సముద్రం పూర్తయి ఒకటిన్నర దశాబ్దాలవుతున్నది. ఇప్పటికీ ఆ రిజర్వాయరు నుంచి డిస్ట్రిబ్యూటరీల పనులు పూర్తి కాలేదు. చాలా డిస్ట్రిబ్యూటరీలకు నీళ్లు వెళ్లడం లేదు. భూసేకరణ పూర్తిచేయలేదు. ఎక్కడికక్కడ వివాదాలు సృష్టించి జనాన్ని మాయలో ఉంచుతూ వచ్చారు. కమ్యూనిస్టుల ప్రభావంలో ఉన్నాయన్న పేరుతో తిప్పర్తి మండలంలో ఏడు గ్రామాలను మంచినీటి పథకం నుంచి కూడా తొలిగించిన సంకుచిత నాయకత్వం వారిది. నిజమైన అభివృద్ధి లక్ష్యంగా వారు పనిచేయలేదు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత ప్రాజెక్టులకు కాంగ్రెస్ నాయకులు వేసిపోయిన ఒక్కొక్క చిక్కుముడిని విప్పుకుంటూ ముందుకుసాగుతున్నది తెలంగాణ ప్రభుత్వం. గరిష్ఠస్థాయిలో నదీజల వినియోగం, గరిష్ఠస్థాయిలో భూమి సాగు లక్ష్యంగా ఒక్కొక్క కాలువను పూర్తిచేస్తూ వస్తున్నది. ముఖ్యమంత్రి మొదలు ఎమ్మెల్యేల వరకు అందరూ ప్రాజెక్టుల వద్ద కాపలాకాస్తూ, నిద్రలు చేస్తూ పనులు చేయించుకుంటున్నారు. తమ ఊళ్లకు నీళ్లను తెచ్చుకుంటున్నారు. ప్రజలతో కలిసి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. నీళ్లను చూసి కొన్ని పల్లెలు చిన్నపిల్లల్లా పండుగ చేసుకుంటున్నాయి.

> నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో గత నాలుగేండ్లలో మన రాష్ట్రంలో మన ప్రభుత్వం చూపెడుతున్న శ్రద్ధ మూడు నాలుగు దశాబ్దాల క్రితం మన నాయకులు చూపించి ఉంటే తెలంగాణ ఎంత బాగుండేది. ఇవ్వాళ ప్రాజెక్టులకు అడుగడుగునా అడ్డుపడుతున్న కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశారో అందరికీ తెలుసు. ప్రాజెక్టులు, కాలువలు పూర్తిచేసి ప్రజలకు నీరివ్వ డం లక్ష్యంగా పనిచేయ లేదు. తలా ఒక కాంట్రాక్టు తీసుకొని, కాలువలు తవ్వి, ప్రాజెక్టుల పని వదిలేశారు. ఇవ్వాళ వీరావేశాలు ప్రదర్శిస్తున్న నల్లగొండ కాంగ్రెస్ నాయకుడు పక్కా కాంట్రాక్టరుగానే రాజకీయాల్లో ప్రవేశించారు. ఉదయ సముద్రం పూర్తయి ఒకటిన్నర దశాబ్దాలవుతున్నది. ఇప్పటికీ ఆ రిజర్వాయరు నుంచి డిస్ట్రిబ్యూటరీల పనులు పూర్తి కాలేదు. చాలా డిస్ట్రిబ్యూటరీలకు నీళ్లు వెళ్లడం లేదు. భూసేకరణ పూర్తిచేయలేదు.

కాంగ్రెస్ నాయకత్వానికి జీర్ణం కానిది ఇదే. వాళ్లు ఇంకా 80లలో, 90లలో మాదిరిగానే రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. కేసీఆర్ వారిని దాటి చాలా దూరం వెళ్లిపోయారు. ఆయన ఆలోచనల కార్ఖానా కాంగ్రెస్ నాయకత్వానికి అంతుబట్టడం లేదు. కొత్త ఆలోచనలు కానీ, కొత్త ఎజెండాలు కానీ వారికి తట్టడం లేదు. మూస గొడువలు, బురద చల్లడాలు, ఏదో ఒకటిచేసి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడాలు వం టి నేలబారు ఆలోచనలపైనే వారు ఆధారపడుతున్నారు. అందుకే శాసనసభలో అడ్డంగా, ఆలోచనారహితంగా అల్లరిచేసి అభాసుపాలయ్యారు. గట్టిగా అరిచి చెబితే అబద్ధం నిజం కాదు. తెలంగాణలో ముఖ్యంగా నల్లగొండ జిల్లాలో అభివృద్ధి నిరోధక ఆలోచనలకు కేంద్రం కాంగ్రెస్. హత్యారాజకీయాలను పెంచిపోషించింది కాంగ్రెస్. అర్థబలాన్ని, అంగబలాన్ని ఉపయోగించి దశాబ్దాలపాటు ప్రజల మూపులపై స్వారీ చేసింది కాంగ్రెస్. ఇవ్వాళ ఆ పార్టీ నాయకులు బట్టకాల్చి టీఆర్ఎస్ నాయకుల మీద వేయాలని చూస్తున్నారు. అధికారం కోల్పోయిన విభ్రమలో వారు అవన్నీ మరిచిపోవచ్చు. కానీ జనం మరచిపోరు. రాష్ట్రంలో, జిల్లాల్లో ఇంతకు ముందు ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉన్నదీ అందరూ గమనిస్తున్నారు. ఎన్ని విన్యాసాలు, డ్రామాలు వేసినా కాంగ్రెస్‌ను ఇప్పుడప్పుడే ప్రజలు క్షమించరు.

kattashekar@gmail.com

'యు మే బీ రాంగ్ హాకింగ్'

నివాళి



కె.వి.రవికుమార్

'యు మే బీ రాంగ్ మిస్టర్ హాకింగ్' అనే హెడ్డింగ్‌తో రెండేండ్ల కిందట ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్‌కు ఒక లేఖ రాద్దామనుకున్నాను. సందర్భమేమిటంటే.. గ్రహాంతర జీవుల గురించి హాకింగ్ అప్పట్లో ఒక హెచ్చరిక చేశారు. దానిపై భిన్నాభిప్రాయం ఉన్న నేను ఆయనకు నా వాదనను తెలియజేస్తూ ఆ లేఖ రాద్దామనుకున్నాను. నిజంగా రాసిఉంటే.. ఆయన స్పందించి ఉండేవారో లేదో కూడా తెలియదు. కానీ, రాయటమే కుదరలేదు. సంపూర్ణ శారీరక వైకల్యం కూడా మనిషి మనస్సును, అన్వేషణను, ఆసక్తిని బంధించలేవని మన ముందు కొన్ని దశాబ్దాలపాటు నిరూపించిన ఆ మహా శాస్త్రవేత్త ఇటీవల కన్నుమూసిన నేపథ్యంలో దీనిగురించి ఇప్పుడు తెలియజేద్దామని ఇది రాస్తున్నా.

ఈ విశ్వంలో మానవులు ఒంటరివారు కారని, వివిధ గ్రహాలపై జీవరాశులు ఉన్నాయని హాకింగ్ బలంగా విశ్వసించారు. అయితే, గ్రహాంతర జీవుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, అవి భూమి మీదికి వస్తే ఇక్కడి వనరుల్ని దోచుకోవటంతోపాటు మానవాళిని సర్వనాశనం చేసే ప్రమాదం ఉందని పలు మార్లు ఆయన హెచ్చరించారు. దాంట్లో భాగంగానే, 'స్టీఫెన్ హాకింగ్స్ ఫెవరైట్ ప్లేసెస్' పేరుతో రూపొందిన డాక్యుమెంటరీ సిరీస్‌లో ఒకటి 2016లో విడుదలైంది. జీవించటానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లుగా భావిస్తున్న 'గ్లీస్ 832 సీ' అనే గ్రహం గురించి ఆయన ఆ వీడియోలో ప్రస్తావించారు. 'ఏదో ఒక రోజు గ్లీస్ 832 సీ వంటి గ్రహం నుంచి మనకు సంకేతాలు లభించవచ్చు. అటువంటప్పుడు ఆ సంకేతాలకు ప్రత్యుత్తరం ఇచ్చే విషయంలో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మనకన్నా ఎంతో ఆధునికులైన గ్రహాంతర జీవులతో, వారి నాగరికతతో కలువటం అన్నది అమెరికా మూలవాసులు కొలంబస్‌తో కలిసినట్లుగా మారిపోవచ్చు. ఆ కలయిక మూలవాసులకు ఏ మాత్రం మంచిని కలిగించలేదు' అంటూ హాకింగ్ హెచ్చరించారు. దీంట్లో హాకింగ్ పేర్కొన్న కొలంబస్ మనందరికీ తెలిసిన క్రిస్టఫర్ కొలంబస్ గురించి. ఇటలీకి చెందిన కొలంబస్ స్పెయిన్ రాజుల ప్రోత్సాహంతో.. కొత్త వ్యాపార మార్గాలను కనిపెడుదామని బయల్దేరి, 1492లో అమెరికా ఖండాన్ని చేరుకున్నాడు. అక్కడ ఆయనకు అనేకమంది మనుషులు కనిపించారు. వాళ్లంతా అమెరికా మూలవాసులు.



కొలంబస్ అక్కడికి రావటానికి ముందు దాదాపు 30 వేల ఏండ్ల నుంచీ వారు అక్కడే (అమెరికా ఖండంలో) ఉంటున్నారు. ఎలాంటి ఆర్థిక, సామాజిక, వర్ణ భేదాలు, దోపిడీలు, నియంతృత్వాలు లేకుండా సంపూర్ణ ప్రజాస్వామ్యంతో ఆ మూలవాసులు విడివిడి తెగలుగా, తెగలు కలిసిన సమాఖ్యలుగా అక్కడ జీవిస్తున్నారు. వారిది మాతృకేంద్రక వ్యవస్థ. తల్లిని కేంద్రంగా చేసుకొని నిర్మించుకున్న ఆ వ్యవస్థలు ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలంతటా వ్యాపించి అభివృద్ధి చెందాయి. కానీ, ఏనాడైతే, కొలంబస్ అక్కడ అడుగు పెట్టాడో ఆ క్షణం నుంచీ అమెరికా మూలవాసుల చరిత్ర సమూలంగా ధ్వంసం కావటం ప్రారంభమయ్యింది. కొలంబస్ వేసిన బాటలో యూరప్‌లోని వివిధ దేశాల ప్రజ లు తండోపతండాలుగా అమెరికాకు వలసవచ్చి అక్కడ కాలనీలను ఏర్పాటు చేసుకొని, అమెరికా మూలవాసుల్ని సర్వనాశనం చేశారు. ఆర్థిక, సామాజిక, లింగ పూరిత వివక్షలు, దోపిడీలు, నియంతృత్వాలతో కూడిన పురుషస్వామ్య వ్యవస్థలను అక్కడ నెలకొల్పారు. వేల ఏండ్లుగా ప్రకృతితో సహజీవనం చేస్తూ కొనసాగిన సమసమాజ వ్యవస్థలను సంపూర్ణంగా విధ్వంసం చేసి, కోట్లమంది అమెరికా మూలవాసుల్ని సామూహికంగా హత్యచేసి దోపిడీ వ్యవస్థలను స్థాపించారు. స్టీఫెన్ హాకింగ్ తన హెచ్చరికలో ప్రస్తావించింది ఈ మూలవాసుల విధ్వంసం గురించే. అమెరికా మూలవాసుల కంటే అప్పటి యూరోపియన్లు ఆధునిక నాగరికతకు చెందిన వారు కాబట్టి, వారి చేతుల్లో మూలవాసులు సమూలంగా నాశనం అయినట్లుగా, మనకన్నా మరింత ఆధునిక నాగరికతకు చెందిన గ్రహాంతర జీవులు భూమి మీదికి వస్తే యావత్ మానవాళికి.. అమెరికా మూలవాసులకు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు.

దీనిపైనే నేను ఆయనకు ఒక లేఖ రాయాలనుకున్నా. గ్రహాంతర జీవులు కూడా నాటి యూరోపియన్ల వంటి బుద్ధిహీనులే అయితే, మానవాళికి ప్రమాదం ఉంటుందిగానీ, వారు మనకన్నా తెలివైనవాళ్లని మీరు అంటున్నారు కాబట్టి ప్రమాదం ఏమీ ఉండకపోవచ్చని దాంట్లో చెప్పాలని నేను భావించాను. అంతేకాదు, హాకింగ్ వాదనలో ఉన్న వైరుధ్యాన్ని కూడా వివరించాలని అనుకున్నా. అదేమిటంటే, గ్రహాంతర జీవులు మన కంటే ఆధునిక నాగరికతకు చెందినవారని ఆయన చెబుతూనే వారు వస్తే మనం నాశనం అయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ రెండు అంశాలు పరస్పరం పొసగనివి.


ప్రపంచ సంపదలో 82 శాతం.. ప్రపంచ జనాభాలో కేవలం ఒక్కశాతం ఉన్న సంపన్నుల వద్ద పోగుపడటం, కోట్లకొద్ది జనం పనిచేయటానికి సత్తువ ఉన్నా పనిలేక నిరుద్యోగులుగా ఉండటం, తినటానికి తిండి లేకపోవటం, జనాభాలో సగం ఉన్న స్త్రీలపై వివక్ష కొనసాగటం, పుట్టుకతో ఒక వ్యక్తి సామాజిక హోదాను నిర్ణయించటం, చేసిన శ్రమకు సరైన వేతనాలు ఇవ్వకుండా దోపిడీ చేయటం వంటి వాటికి తోడుగా నియంతృత్వం, హక్కుల అణిచివేత, పర్యావరణ విధ్వంసం, అబద్ధాలు, మూఢనమ్మకాలు, అనేక మానసిక సమస్యలు, హత్యలు, లైంగికదాడులు, చిన్నపిల్లలపై దాడులు.. ఈ రకమైన నానాచెత్తతో కూడిన చెత్తకుండిలాంటి వ్యవస్థ నాగరికతకు నిదర్శనమా? లేక.. నిరుద్యోగం అనేదే లేకపోవటం, స్త్రీలపై ఎటువంటి వివక్ష లేకపోవటం, సంపద కుప్పలు తెప్పలుగా కేంద్రీకృతం కాకపోవటం, అందరి అవసరాలు తీరటం, అందరికీ ఆహారం లభించటం, పాలనలో ప్రతీ వ్యక్తికి భాగస్వామ్యం ఉండటం, నిత్యం సంతోషంగా జీవిస్తూ ప్రకృతిలో మమేకమవుతూ జీవించటం.. నాగరికతా? ఈ రెండింటిలో అమెరికా మూలవాసులు రెండోదానికి ప్రాతినిధ్యం వహించారు. 500 ఏండ్ల కిందట రెండు అమెరికా ఖండాల్లో అంతటా ఆనందం పరిఢవిల్లింది. కానీ, కొలంబస్ రాకతో అది సర్వనాశనమై యుద్ధాలు, హింస, పేదరికంతో కూడిన ప్రస్తుత వ్యవస్థ ప్రవేశించింది. ఈరోజు అమెరికాలో పాఠశాలల్లో కూడా హత్యాకాండలు చోటు చేసుకునేంతగా అక్కడి వ్యవస్థ తయారైంది. అంటే, జరిగిందేమిటి? బుద్ధిహీనులైన యూరోపియన్లు అత్యంత నాగరికులైన, మానవ విలువలకు, ప్రకృతికి పట్టంకట్టిన అమెరికా మూలవాసుల్ని కోట్ల సంఖ్యలో హత్యచేసి ఒక వికృత వ్యవస్థను నెలకొల్పారు. కాబట్టి, ఇక్కడ ఆధునిక నాగరికులు అమెరికా మూలవాసులే గానీ, యూరోపియన్లు కాదు. ఈ విషయంలో స్పష్టత వస్తే.. గ్రహాంతర జీవులతో మానవాళికి ప్రమాదం ఉందా? లేదా? అన్నదానిపై ఒక అభిప్రాయానికి రావచ్చు. గ్రహాంతర జీవులు నిజంగానే ఉంటే, వారు భూమి మీదికి వస్తే, వారు మనకన్నా తెలివైన వారయితే.. మన అస్తవ్యస్త వ్యవస్థను, అసమానతల్ని చూసి నవ్వుకుంటారు. కొలంబస్ వారసులతో అమెరికా మూలవాసుల నాయకులు అన్నట్లుగా.. 'ఈ సముద్రాల్ని, ఈ నదుల్ని, ఈ భూమిని, ఈ అడవిని అందరం కలిసి అనుభవిద్దాం.. భావి తరాలకు అలాగే అప్పగిద్దాం.. ప్రకృతిలో అన్ని జీవరాశుల్లాగే మనమూ ప్రకృతి మాత బిడ్డలుగా బతుకుదాం.. మనలో కొట్లాట ఎందుకు?' అని చెబుతారు. కొలంబస్ వారసులు వారి మాటను పెడచెవిన పెట్టి, వారిని నాశనం చేయటమేగాక తమనుతాము, తామున్న నేలను, భూమిని కూడా నాశనం చేసుకున్నారు. గ్రహాంతర జీవులు ఇంతటి బుద్ధిహీనులుగా ఉండకపోవచ్చు స్టీఫెన్ హాకింగ్.. అని నేను లేఖ రాద్దామనుకున్నా. అంతే కాదు, నేడు భూమ్మీద పురుషస్వామ్య వ్యవస్థలు సృష్టించిన సమస్యలను, వినాశనాన్ని తొలగించటానికి జరిగిన అన్ని ప్రయత్నాలూ.. క్యాపిటలిజం, కమ్యూనిజంతో సహా.. అన్నీ విఫలమైన నేపథ్యంలో అసలు పరిష్కారం మానవాళి మూలాల్లో ఉన్నదని, అది మాతృకేంద్రక వ్యవస్థలేనని చెప్పాలని భావించాను.

kvrkhyderabad@gmail.com



గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనాభివృద్ధిలో పరిణామానికి శాస్త్ర సాంకేతికరంగం ప్రధాన భూమిక పోషిస్తున్నది. జీవన ప్రమాణాల పెరుగుదల, వృద్ధిరేటుతోపాటు విద్య, వైద్యం, ఆరోగ్యం, పోషకాహారం అందటంలో సైన్స్ పాత్ర ముఖ్యమైనది.

నరేంద్రమోదీ



నేను కన్నడిగునిగా ఎంత గర్వంగా చెప్పుకుంటానో, అంతే గర్వంగా ఒక భారతీయుడిగా భావిస్తాను. నా భావనలన్నీ ప్రాంతీయ అస్తిత్వం, సమాఖ్యస్ఫూర్తి చుట్టూ తిరుగుతాయి.

సిద్ధరామయ్య



బీజేపీ సంఖ్యాబలం ఈ నాలుగేండ్లలో 282 నుంచి 271కి పడిపోయింది. లోక్‌సభలో సాధారణ మెజార్టీ కోల్పోయింది, ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాలు దూరమవుతున్నాయి. మోదీ కీర్తీ ఆజాద్‌లాంటి వారిని సస్పెండ్ చేశారు. ఇలా ఒక్కొక్కరినీ దూరం చేసుకుంటూపోతే ప్రభుత్వమూ పోతుంది!.

రణ్‌దీప్‌సింగ్ సుర్జేవాలా



అవిశ్వాస తీర్మానం సభ ముందుకు రావటానికి సభ గందరగోళంలో మునిగిపోయి ఓ క్రమపద్ధతిలో లేదంటున్నారు. బాగానే ఉన్నది. కానీ అదే సభలో అనేక బిల్లులు, కేంద్ర బడ్జెట్ ఎలా ఆమోదం పొందాయి!.

రాజ్‌దీప్ సర్దేశాయ్

'తెలంగాణ రాస్తా దేశ్‌కీ రాస్తా'

సామాజికం



బి.ఎస్.రాములు

కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పథకాల ద్వారా దేశానికి మార్గదర్శనం చేస్తున్న తాత్విక భూమిక, ప్రణాళికలు, ఆచరణ, బడ్జెట్ల రూపకల్పన, నూతన లక్ష్యాలు అందరికీ తెలిసినవే. నేడు రాజకీయరంగంలో కేసీఆర్‌ను, ఆయన అవగాహనను సమస్త రంగాలపై విస్తృత అధ్యయనాన్ని అందుకోగలిగేవారు అరుదు. అందరికీ కేజీ టు పీజీ ఉచిత రెసిడెన్షియల్ విద్య, అందరికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు, అందరికీ విద్యుత్, పేదలందరికీ ఉచిత డబుల్ బెడ్‌రూం, ఆయా కులవృత్తుల్లో, వృత్తుల్లో ఉన్న వారికి నైపుణ్యాల శిక్షణ, గిట్టుబాటు పెంచడం, జీవన ప్రమాణాలు పెంచడం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పథకం, ఐదు లక్షల ప్రమాద బీమా పథకం మొదలైన అనేక పథకాలతో తెలంగాణ ప్రభుత్వం దేశానికి మార్గదర్శనం చేస్తున్నది.

విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడంతో పాటు, వరంగల్, కరీంనగర్ వంటి జిల్లా కేంద్రాలకు ఐటీ కేంద్రాలుగా విస్తరించడం, స్టార్టప్‌లు, ఫార్మా పరిశ్రమ, విమానాల విడిభాగాల పరిశ్రమ మొదలైన ఎన్నో అంశాల్లో మునుపు ఊహించని అభివృద్ధి, ప్రణాళికలు ముందుకుసాగుతున్నాయి. ఇలా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకుతీసుకువెళ్ళే క్రమంలో కేంద్రం, కేంద్ర నిర్ణయా లు, కేంద్ర బడ్జెట్ వితండ విధానాలు మొదలైన అనేక విషయాల్లో అడ్డంకిగా మారుతున్న చేదు అనుభవం కేసీఆర్‌ను ఆలోచింపజేసిం ది. 'తెలంగాణ రాస్తా దేశ్ కీ రాస్తా', 'దేశానికి దిక్సూచి కేసీఆర్', 'దేశానికి దిక్సూచి తెలంగాణ' అనే నినాదాలు జాతీయ నినాదాలుగా మార్మోగుతున్నాయి.

అలా అభివృద్ధిపథంలో ముందుకుసాగడం వల్లనే దేశంలో మొట్టమొదటిసారిగా 'ఫెడరల్ ఫ్రంట్' అనే నినాదం ముందుకుతీసుకురావడం కేసీఆర్‌కు సాధ్యపడింది. ఇంతదాకా ఉత్తరాది జాతీయ పార్టీలు, దక్షిణాది, ప్రాంతీయ పార్టీలను కలుపుకుంటూ ఎన్డీయే, యూపీఏ వంటివాటిని ఏర్పాటుచేశారు. మొట్టమొదటిసారిగా రాజ్యాంగంలో రాసుకున్న ఫెడరల్ విధానానికి అనుకూలంగా 'ఫెడరల్ ఫ్రంట్' అనే నినాదాన్ని, స్ఫూర్తిని ముందుకుతీసుకురావ డం జరిగింది. అందుకు కేసీఆర్ అనుభవాలే భూమికగా పనిచేశా యి. ప్రాంతీయ పార్టీలు, దక్షిణాది రాష్ట్రాలు ఎదుర్కొన్న అవమానా లు, ఉత్తరాది ఆధిపత్యం, తెలంగాణ రాష్ట్ర సాధనలో, దేశంలోని అనేక పార్టీలను తెలంగాణ కోసం ఒప్పించిన కలయికలు, చర్చలు, స్నేహసంబంధాలు, కలిగిన అనుభవాలు కేసీఆర్‌ను ఫెడరల్ ఫ్రంట్ నినాదం ఇవ్వడానికి భూమికగా పనిచేశాయి.

క్రైస్తవ మతం ఉన్నప్పటికీ యూరప్ ప్రాంతాలు ప్రత్యేక దేశాలుగా విడిపోయాయి. మతం పేరిట దేశంగా కలిపి ఉంచడం అనేది గనుక నిజమైతే ప్రపంచంలో గల ఐదారు మతాలను అనుసరించి ఐదారు దేశాలుగా మాత్రమే ఉండాలి. కానీ రెండు వందలకుపైగా దేశాలు స్వతంత్రంగా కొనసాగుతున్నాయి. అందువల్ల మత ప్రచారం, మత విద్వేషం ద్వారా దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనుకోవడం, ఉంటుందనుకోవడం ఒక భ్రమ. గతంలో కూడా భారతదేశమంతటా బౌద్ధం, జైనం, నేటి హిందూమతం ఉన్నప్పటికీ వందల రాజ్యాలు కొనసాగిన విషయం తెలిసిందే. భారతదేశం ఇటీవలిదాకా 565 సంస్థానాలు, ప్రావిన్సులు మొదలైనవి కొనసాగిన విషయం మరిచిపోకూడదు.

నేడు రాష్ట్రాలకు ఇతోధిక అధికారాలు అవసరం. ఇందుకు భిన్నంగా రోజురోజుకు ఫెడరలిజం స్ఫూర్తిని కుదిస్తూ జీఎస్టీ ఎంట్రన్స్ పరీక్షలు, సివిల్ సర్వీస్ పరీక్షలు, కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాలో గల విద్యవంటి అన్నింటిని కేంద్రం అధికారంలోకి తీసుకుంటున్నది. అమెరికాలో ఇన్‌కమ్‌టాక్స్ రాష్ట్రాలే వసూలు చేసుకుంటాయి. రాష్ట్రాలకే చెందుతుంది. రాజ్యాంగంలో ఫెడరలిజానికి స్ఫూర్తినిచ్చే ఆర్టికల్స్ కొన్ని ఉన్నాయి. వాటి స్ఫూర్తితో ఇప్పటికైనా నిజమైన ఫెడరలిజం ఆచరణలోకి రావాలి.

'తెలంగాణ రాస్తా దేశ్ కీ రాస్తా'. బెంగాల్ ఇవాళ ఆలోచిస్తున్నది. దేశం మా వెంట నడుస్తుందని ఒకప్పటి నినాదం. తెలంగాణ ముందు నడుస్తుంది. దేశం అనుసరిస్తుంది అనేది నేటి నినాదం. మంచి ఎక్కడున్నా స్వీకరించాల్సిందే.

దేశ్ కీ నేత కేసీఆర్ అనే నినాదం ఇటీవల ఆకాశాన్నంటింది. హిందీ, ఇంగ్లీష్, తెలుగు, జాతీయ ఛానళ్లలో రజనీకాంత్, కేసీఆర్ తదితర దక్షిణాది రాష్ట్రాల నాయకుల ప్రసంగాలు విస్తృతంగా చర్చించబడుతున్నాయి. ఫెడరలిజం గురించిన చర్చలు మళ్ళీ వేగం పుంజుకున్నాయి. కేసీఆర్ జాతీయ నాయకులుగా ముందుకురావడం సంతోషకరమైన విషయం. సామాజిక శాస్త్రవేత్తగా, రాజనీతి శాస్త్రవేత్తగా, ఉద్యమ కార్యకర్తగా, పరిణతి చెందిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి ఒక దిక్సూచిగా నిలిచారు. అనేక రంగాల్లో 70 ఏండ్లుగా పట్టించుకోని అంశాలను పట్టించుకొని వాటిని పరిష్కరించే కృషి గత మూడున్నరేండ్లుగా సాగుతున్నది.

కేసీఆర్ వలె సోషల్ ఇంజినీరింగ్, పొలిటికల్ ఇంజినీరింగ్, ఎలక్షన్ ఇంజినీరింగ్, రీజినల్ ఇంజినీరింగ్, కల్చరల్ ఇంజినీరింగ్, రిలిజియన్ ఇంజినీరింగ్, మానవవనరుల ఇంజినీరింగ్, సైన్స్, టెక్నాలజీ అందరికీ అందే, సంపద పెంచే, ఉపా ధి పెంచే, జీవన ప్రమాణాలు పెంచే, ప్రకృతి వనరుల వినియోగం తాలూకు ఇంజినీరింగ్, అందరినీ సమన్వయిస్తూ, శాంతియుతంగా, ఘర్షణా రహితంగా సమన్వయిస్తూ ముందుకు తీసుకువెళ్లే నైపుణ్యం రాజకీయ, సామాజిక రంగాల్లో నాయకత్వంలో ఉన్నవారిలో చాలా అరుదు. అలాంటి అరుదైన వ్యక్తుల్లో, శక్తుల్లో కేసీఆర్ ఒకరు. చరిత్ర తన అవసరాలను అనుసరించి ప్రజల నుంచి నాయకులను తయారుచేసుకుంటుంది.

> కేసీఆర్ రాజనీతిశాస్త్రం, రాజకీయ వ్యూహం, ఎత్తుగడలు, ఎత్తుకు పైఎత్తులు, దూరదృష్టి, మార్గదర్శనం, భవిష్యత్ సమాజ దర్శనంతోపాటు వాటిని వర్తమానంలో సాధిస్తూ, సోషల్ పొలిటికల్ ఇంజినీరింగ్, ఎలక్షన్ ఇంజినీరింగ్ ముందుకు నడుపడంలో వారికివారే సాటి. ఈ దేశంలో మెజార్టీ ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు అని తెలంగాణలో 89 నుంచి 91 శాతం దాకా వీరే అని, వీరు అన్నిరంగాల్లో ఎదిగినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమని బలంగా ముందుకుతెస్తున్న ముఖ్యమంత్రి దేశంలో మరెవరూ లేరు.

అలా చరిత్ర చెక్కిన మహోన్నత శిల్పం కేసీఆర్.

కేసీఆర్ రాజనీతి శాస్త్రం, రాజకీయ వ్యూహం, ఎత్తుగడలు, ఎత్తుకు పైఎత్తులు, దూరదృష్టి, మార్గదర్శనం, భవిష్యత్ సమాజ దర్శనంతోపాటు వాటిని వర్తమానంలో సాధిస్తూ, సోషల్ పొలిటికల్ ఇంజినీరింగ్, ఎలక్షన్ ఇంజినీరింగ్ ముందుకు నడుపడంలో వారికివారే సాటి. ఈ దేశంలో మెజార్టీ ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు అని తెలంగాణలో 89 నుంచి 91 శాతం దాకా వీరే అని, వీరు అన్నిరంగాల్లో ఎదిగినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమని బలంగా ముందుకుతెస్తున్న ముఖ్యమంత్రి దేశంలో మరెవరూ లేరు.

ఇంత ధైర్యంగా, సాహసోపేతంగా కేంద్రాన్ని ప్రశ్నించి, అదే సమయంలో స్నేహంతో మెలుగడం, ఘర్షణ లేకుండా ముందుకు సాగడం ఎవరూ చేయలేదు. ఇంతదాకా జయలలిత, మాయావతి, మమతాబెనర్జీ, కరుణానిధి, నితీశ్ కుమార్, లాలుప్రసాద్ యాదవ్, ములాయంసింగ్ యాదవ్, ప్రకాశ్ బాదల్, జ్యోతిబసు, బుద్ధదేవ్ వంటి ఎందరినిచూసినా వారిలో సంఘర్షణ లేదా సరండర్‌నెస్ తప్ప నిలకడగా ప్రశ్నిస్తూ, సంఘర్షణారహితంగా, శాంతియుతంగా కలిసి ముందుకుసాగడం కనపడలేదు. అది తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో చేసి చూపించారు. ఇష్యూ బేస్‌గా చర్చించడం, సమర్థించడం, కొన్ని సూచనలు చేయడం, సందర్భం వచ్చినప్పుడు నిష్కర్షగా విమర్శించి తమ అభిప్రాయాలను ప్రకటిస్తూనే, తిరిగి సఖ్యతతో కొనసాగడం కేసీఆర్‌కే చెందింది. ఇవాళ ముఖ్యమంత్రి అయిన తర్వాత కలిగిన పరిణతి కాదు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ క్రమంలోనే, దాని నిర్మాణంలోని ఈ పరిణతిని సాధించారు. సంఘర్షించేది లేదు. సరండర్ అయ్యేది లేదు. నిలకడగా ఉద్యమించడమే లక్ష్యం అని 2005 జూన్‌లోనే ప్రకటించిన ధీశాలి.

ఆంధ్ర ప్రాంతం తెలంగాణ ప్రాంతం నుంచి దోచి తన ప్రాంత అభివృద్ధిని, తన ప్రజల అభివృద్ధిని చేసుకున్నట్టుగా దక్షిణాది రాష్ట్రాల నుంచి వనరులను, సంపదను, ఉపాధి కల్పనను, పన్నులను తరలించి కేంద్రం, ఉత్తరాది రాష్ట్రాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ 'జై తెలంగాణ, జై భారత్' అని ఇచ్చిన నినాదం, ఫెడరలిజం గురించి చేసిన విశ్లేషణ మొత్తం దేశాన్ని, పార్లమెంట్‌ను, మేధావులను ఒక్కసారిగా మలుపు తిప్పింది.

(వ్యాసకర్త: రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్)

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078,
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.



బుల్లెట్ చేయలేనిది... తంబాకు చేస్తుంది

- జేమ్స్‌బాండ్ పాన్‌మసాలా ప్రకటనపై ముంబై పోలీసుల సరదా ట్వీట్



న్యూఢిల్లీ, మార్చి 17: ట్విట్టర్ వేదికగా ప్రజలకు చేరువవుతున్న ముంబై పోలీసులు, తంబాకు (పాన్‌మసాలా) విషయంలో జేమ్స్‌బాండ్ 007 ఫేమ్ పియర్స్ బ్రోస్నన్ తప్పులో కాలేశారని చేసిన తమాషా ట్వీట్ విశేషంగా ఆకట్టుకుంటున్నది. జేమ్స్‌బాండ్‌ను బుల్లెట్ ఏమీ చేయలేదనేది 007 సినిమాల్లో చూస్తుంటాం. 'జేమ్స్ బాండ్‌ను బుల్లెట్లు ఏమీ చేయలేవు.. కానీ పొగాకు చేస్తుంది' అని అర్థం వచ్చేలా ముంబై పోలీసులు పియర్స్ బ్రోస్నన్ ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ చేశారు. జేమ్స్‌బాండ్‌కు గుర్తుగా చెప్పే '007' సంఖ్యపైనా తమాషా ట్వీట్ చేశారు. 'పొగాకు అలవాటుతో బతికి బట్టకట్టే అవకాశాలు .007% కూడా ఉండవు' అని సరదాగా చెబుతూనే తంబాకు తీవ్రతను తెలిపారు. మన దేశానికి చెందిన ఓ పాన్‌మసాలా కంపెనీ వాణిజ్య ప్రకటనలో జేమ్స్‌బాండ్ ఫేమ్ పియర్స్ బ్రోస్నన్ నటించారు. ప్రభుత్వ నిషేధిత జాబితాలోని పొగాకు సంబంధ వాణిజ్య ప్రకటనలో నటించిన బ్రోస్నన్‌కు ఢిల్లీ టుబాకో కంట్రోల్ సెల్ నోటీసులు జారీ చేసింది. దాంతో 'ఇందులో నా తప్పేమీ లేదు. పాన్‌మసాలాలో ఆరోగ్య హానికర వస్తువులున్న సంగతి నాకు ముందు చెప్పకుండా ఆ కంపెనీ వాళ్లు మోసం చేశారు' అని బ్రోస్నన్ జవాబిచ్చారు. బ్రోస్నన్ సమాధానంపై సరదాగా ట్వీట్ చేసిన ముంబై పోలీసులు పొగాకు తీవ్రతను చెప్పకనే చెప్పారు.

ఐదు పైసలకే లీటర్ మంచినీళ్లు

కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి

తమిళనాడులో సముద్రజలాల శుద్ధి!

భోపాల్: సముద్రజలాలను శుద్ధి చేసి ఐదు పైసలకే లీటర్ మంచినీరు అందిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ ప్రక్రియ తమిళనాడులోని ట్యుటికోరిన్ వద్ద జరుగుతున్నదన్నారు. మధ్యప్రదేశ్‌లోని బంద్రాబాన్ వద్ద 'నది మహోత్సవం'లో గడ్కరీ మాట్లాడుతూ నదీజలాలపై కొన్ని రాష్ట్రాలు కలహించుకోవటం దురదృష్టకరమని, కానీ పాక్‌కు నదీజలాలు వెళ్తుంటే మాత్రం ఎవరు అభ్యంతరం చెప్పడం లేదన్నారు. దీన్ని పత్రికలు రాయడం లేదని, పాక్‌కు నీటిని నిలిపివేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేయకపోవడాన్ని తప్పుపట్టారు.



కాంగ్రెస్ ప్లీనరీలో రాజకీయ తీర్మానానికి ఆమోదం తెలియజేస్తున్న నేతలు

టార్గెట్ 2019

- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ-ఆరెస్సెస్‌ను ఓడించడమే లక్ష్యం
- భావసారూప్యత గల పార్టీలతో కార్యసాధక దృక్పథం
- ఈవీఎంల స్థానంలో తిరిగి బ్యాలెట్ పేపర్లను తీసుకురావాలి
- కాంగ్రెస్ ప్లీనరీలో రాజకీయ తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 17: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ-ఆరెస్సెస్‌ను ఓడించేందుకు భావసారూప్యత గల పార్టీలతో సహకారానికి 'కార్యసాధక దృక్పథాన్ని' అలవరచుకోవాలని, ఉమ్మడి ఆచరణీయ ప్రణాళికను రూపొందించాలని కాంగ్రెస్ పార్టీ తీర్మానించింది. దేశంలో 20కి పైగా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీని ఐక్యంగా ఢీకొట్టేందుకు ప్రతిపక్ష పార్టీల మధ్య ఏకాభిప్రాయం కోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ శనివారం ఆ పార్టీ ప్లీనరీలో చేసిన రాజకీయ తీర్మానం ప్రాధాన్యం సంతరించుకుంది. ఢిల్లీలో జరుగుతున్న కాంగ్రెస్ 84వ ప్లీనరీలో ఈ మేరకు ఒక రాజకీయ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆ పార్టీ సీనియర్ నేత మల్లికార్జున్ ఖర్గే.. బీజేపీ-ఆరెస్సెస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు సంధించారు. బీజేపీ-ఆరెస్సెస్ వల్ల ముఖ్యమైన రాజ్యాంగ విలువలపై దాడి జరుగుతున్నదని, ప్రజల స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లుతున్నదని, పలు సంస్థలు ఒత్తిడికి గురవుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగ నైతిక విలువలను రక్షించేందుకు ఎంతటి త్యాగానికైనా కాంగ్రెస్ సిద్ధమేనని తెలిపారు. దేశ గణతంత్ర విలువలను, రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది. 'అధికార, విభజన, విధ్వంసక శక్తుల' కారణంగా నేడు దేశం నడిరోడ్డుపై నిలిచే పరిస్థితి దాపురించిందని విమర్శించింది. బీజేపీ పాలనలో రైతులు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు, స్వయం ఉపాధి పొందుతున్నవారు, దళితులు, వ్యాపారులు, మైనారిటీలు, పేదలు అందరూ మోసానికి గురయ్యారని తెలిపింది. ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయతను పునరుద్ధరించేందుకు మళ్లీ బ్యాలెట్ పేపర్ల విధానాన్ని ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ తీర్మానించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు దుర్వినియోగమవుతూ, ప్రజల తీర్పునకు విరుద్ధమైన ఫలితాలు వస్తున్నట్టు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మళ్లీ పాత పద్ధతే అవలంబించాలని పేర్కొంది. జమిలి ఎన్నికల కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నం రాజ్యాంగ విరుద్ధం, ఆచరణ సాధ్యం కాదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. రాష్ట్రాల అసెంబ్లీకి, లోక్‌సభకు ఏకకాలంలో ఎన్నికలు జరుగడం వల్ల తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, వాటిని ముందుగా పరిశీలించి, జాతీయ ఏకాభిప్రాయాన్ని కూడగట్టాలన్నది. కాంగ్రెస్ నుంచి భారీ సంఖ్యలో బీజేపీలోకి సాగుతున్న వలసలపై కూడా రాజకీయ తీర్మానంలో ప్రస్తావించారు. పార్టీ మారిన నేతలను ఆరేండ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని సూచించారు. దేశంలో రాజకీయ అస్థిరతను సృష్టించేందుకు భారీగా ధనాన్ని వినియోగిస్తున్నారని, దానిని కూడా అరికట్టాలని తీర్మానించారు. బీజేపీ – ఆరెస్సెస్ తమ 'కపటమైన, విచ్ఛిన్నకర ఎజెండాను' ముందుకు తీసుకెళ్లేందుకు దేశంలో అపనమ్మకమైన, భయానకమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని విమర్శించారు. తమ రాజకీయ ప్రత్యర్థులను వేధించేందుకు బీజేపీ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నదన్నారు. బీజేపీ ప్రభుత్వం పాల్పడుతున్న అప్రజాస్వామిక పద్ధతులను, భావవ్యక్తీకరణ స్వేచ్ఛను అడ్డుకొనే చర్యలను గట్టిగా నిరోధిస్తామని హెచ్చరించింది. అవినీతిపై పోరాటంలో బీజేపీకి చిత్తశుద్ధి లేదని, లోక్‌పాల్ నియమించకపోవడంలోనే ఇది వెల్లడవుతున్నదని విమర్శించింది. న్యాయ వ్యవస్థను తక్షణం సంస్కరించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పేర్కొన్నది. ప్రజాస్వామ్య పరిరక్షణకు మీడియా సమతుల్యతను పాటించాలని పిలుపునిచ్చింది. బీజేపీ పాలనలో దళితులు, మైనారిటీలు, గిరిజనులపై దాడులు జరుగుతున్నాయని, ప్రజలలో అభద్రతా భావం నెలకొందని కాంగ్రెస్ పేర్కొంది.

మేం అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ

వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీని అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. యూపీఏ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ వల్ల 3.2 కోట్ల మంది రైతులు లబ్ధిపొందారని, అలాంటి రుణమాఫీని మళ్లీ అమలు చేస్తామన్నది. అలాగే రైతు సంక్షేమం కోసం పర్మినెంట్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని, వృద్ధాప్యంలో రైతులకు ఆసరాగా ఉండటానికీ ఈ కమిషన్ కృషి చేస్తుందన్నది. ఈ మేరకు ప్లీనరీలో పంజాబ్ సీఎం అమరిందర్ సింగ్ తీర్మానం ప్రవేశపెట్టారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని, దీంతో దేశంలో వ్యవసాయ సంక్షోభం నెలకొన్నదని తీర్మానం పేర్కొన్నది. 2022 లోపు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని కేంద్రప్రభుత్వం తప్పుడు హామీలు ఇస్తున్నదని తెలిపింది. మోదీ సర్కార్ అమలు చేస్తున్న పంట బీమా పథకం వల్ల రైతుల కంటే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలే ఎక్కువ లాభపడుతున్నాయని విమర్శించింది.

మోదీ వాగ్దానాలన్నీ నాటకమే



సోనియాగాంధీ ప్రసంగం అనంతరం ఆమెను ఆలింగనం చేసుకుంటున్న రాహుల్‌గాంధీ

ప్రతిపక్షాలపై ప్రతీకార రాజకీయాలు

- పేదరికం నుంచి విముక్తికి మేం తీసుకొచ్చిన విధానాల్ని నిర్వీర్యం చేస్తున్నారు
- కాంగ్రెస్ ప్లీనరీలో సర్కార్‌పై నిప్పులు చెరిగిన సోనియా
- భావసారూప్యత కలిగినపార్టీలతో కలిసి పనిచేస్తామని వెల్లడి
- మోదీ హయాంలో దేశం నీరసించింది : రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ, మార్చి 17: అవినీతిని నిర్మూలిస్తాం, సమ్మిళిత అభివృద్ధిని సాధిస్తామని నరేంద్రమోదీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ నాటకమేనని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ విమర్శించారు. కేంద్రంలో బీజేపీని ఓడించేందుకు భావసారూప్య పార్టీలతో కలిసి పనిచేస్తామన్నారు. రెండురోజుల పాటు జరుగనున్న కాంగ్రెస్ 84వ ప్లీనరీ సమావేశాలు ఢిల్లీలో శనివారం ప్రారంభమయ్యాయి. పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ అధ్యక్షతన జరిగిన ప్లీనరీలో ఆమె మాట్లాడుతూ వివక్ష, ప్రతీకార రాజకీయాల నుంచి దేశ విముక్తికి పార్టీ కార్యకర్తలు ఏ త్యాగానికైనా సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న సవాళ్లపై శక్తివంచన లేకుండా పోరాడాలని, అధికార భయం నుంచి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించే ఉద్యమాలను నిర్మించాలన్నారు.'సబ్ కా సాత్, సబ్ కా వికాస్', 'న ఖావూంగా, న ఖానే దూంగా' అని మోదీ ఇచ్చిన నినాదాలన్నీ అధికారంలోకి వచ్చేందుకు ఆడిన 'డ్రామేబాజీ (నాటకం) మాత్రమే' అని సోనియా అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో దేశం గణనీయ ప్రగతి సాధించిందని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం పేదరికం నుంచిలక్షల మంది ప్రజల విముక్తికి రూపొందించిన విధానాలను మోదీ సర్కార్ బలహీనపరుస్తున్నదన్నారు. తమ వ్యతిరేకులపై ప్రతీకారానికి పాల్పడుతున్న మోదీ ప్రభుత్వ అధికార దురహంకారానికి కాంగ్రెస్ పార్టీ లొంగబోదని స్పష్టం చేశారు. ఎమర్జెన్సీ తర్వాత 1978లో జరిగిన ఉప ఎన్నికల్లో కర్ణాటకలోని చిక్‌మగలూరు నుంచి ఇందిరాగాంధీ గెలుపొందాక దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మళ్లీ పుంజుకుందని సోనియా గుర్తు చేశారు. త్వరలో జరుగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్‌కు ఓ కీలక మలుపు కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్నింటా విఫలమైన మోదీ సర్కార్

నరేంద్ర మోదీ హయాంలో దేశం తీవ్ర ఒత్తిడికి లోనై నీరసించిన స్థితికి చేరుకుందని, ఆ అలసట నుంచి బయటపడే మార్గం కోసం వెతుకుతున్నదని, కాంగ్రెస్ మాత్రమే ఆ మార్గాన్ని చూపగలదని ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత జరుగుతున్న ఈ ప్లీనరీలో రాహుల్ అధ్యక్షోపన్యాసం చేశారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై తన దాడిని ఎక్కు పెట్టిన రాహుల్.. ప్రధాని మోదీ వైఫల్యాలను ఏకరువు పెట్టారు. దేశంలో ద్వేషం, అసహనం విస్తరిస్తున్నదని, ప్రభుత్వం ఉపాధి కల్పనలో విఫలమైందని, రైతులను సంతృప్తిపరచలేకపోయిందన్నారు. దేశంలో కోట్ల మంది యువత ఉపాధి కోసం ప్రధాని వైపు చూస్తున్నారని, కానీ వారికి ఏమీ లభించడం లేదని అన్నారు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర ఎప్పుడు లభిస్తుందో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. దేశ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి దిశా నిర్దేశం చేయడానికే ఈ ప్లీనరీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ద్వేషాన్ని, అసహనాన్ని విస్తరిస్తుండగా, తమ పార్టీ ప్రేమను, సోదరభావాన్ని విస్తరించిందని, అదే తమ మధ్య తేడా అని అన్నారు. తన నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మార్పును స్వాగతించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తుందని, గతాన్ని, వారసత్వాన్ని మరచిపోదని, సీనియర్లు, యువతతో కలిసి ముందుకు సాగుతుందన్నారు. ఇంకా పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్, శశిథరూర్, అజయ్ మాకెన్ మాట్లాడారు.

మతోన్మాదం x లౌకికవాదం : సిద్ధరామయ్య

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాదానికి, లౌకికవాదానికి మధ్య పోటీ నెలకొన్నదని ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయం 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడానికి బాటలు వేస్తుందన్నారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన కాంగ్రెస్ ప్లీనరీలో ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీని ప్రధాని కాకుండా ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు.

రాహుల్ ట్విట్టర్ ఖాతా పేరు మార్పు

ట్విట్టర్‌లో రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న అకౌంట్ పేరుపై విమర్శలు వస్తుండటంతో పేరును మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకు ఆఫీస్‌ఆఫ్‌ఆర్‌జీగా ట్విట్టర్ అకౌంట్‌ను రాహుల్ నిర్వహించేవారు. ఈ పేరు ఆడంబరంగా ఉన్నదంటూ రకరకాల విమర్శలు రావడంతో ఆయన తన అకౌంట్‌కు రాహుల్‌గాంధీ అని పేరు పెట్టుకున్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచే రాహుల్‌గాంధీ అనే పేరుతో అకౌంట్ మార్పులోకొచ్చింది.



ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన వాంగ్‌తో జిన్‌పింగ్

చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ తిరిగి ఎన్నిక

బీజింగ్, మార్చి 17: చైనా అధ్యక్షుడిగా జీ జిన్‌పింగ్ తిరిగి ఎన్నికయ్యారు. ఒకే వ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు చేపట్టరాదన్న రాజ్యాంగ నిబంధనను రద్దు చేస్తూ చైనా పార్లమెంట్ 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్పీసీ)' ఇటీవల సవరణ చేసిన తర్వాత జీ జిన్‌పింగ్‌ను జీవిత కాల అధ్యక్షుడిగా ఎన్నుకున్నది. శక్తిమంతమైన చైనా మిలిటరీ హై కమాండ్ 'సెంట్రల్ మిలిటరీ కమిషన్' అధిపతిగానూ జిన్‌పింగ్ ఎన్నికయ్యారు.

మద్దతు ధరలపై అయోమయం వద్దు

- సాగు ఖర్చులను లెక్కలోకి తీసుకుంటాం
- ఉత్పత్తివ్యయంపై ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ధరలు నిర్ణయిస్తాం
- కృషి ఉన్నతి మేళా-2018లో మోదీ

న్యూఢిల్లీ: పంటలకు కనీస మద్దతు ధరల నిర్ణయించడంపై ప్రతిపక్షాలు రైతుల్లో అయోమయం సృష్టించే విధంగా వ్యవహరిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఉత్పత్తి వ్యయానికి కనీసం ఒకటిన్నర రెట్లు ఎక్కువగా పంటలకు మద్దతు ధరలను నిర్ణయిస్తామని హామీ ఇచ్చారు. ప్రకటిత కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)ల ప్రయోజనాలను రైతులు పొందేవిధంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నదని తెలిపారు. శనివారం ఢిల్లీలో ప్రారంభమైన కృషి ఉన్నతి మేళా-2018 సదస్సులో ఆయన ప్రసంగిస్తూ పంటకోతల తరువాత అవశేషాలను కాల్చి వేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.



మేళాలో ఓ స్టాల్‌ను పరిశీలిస్తున్న ప్రధాని మోదీ

దాని వల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. కూలీఖర్చులు, యంత్ర పరికరాల కిరాయిలు, పశుదాణా, విత్తనాలు, ఎరువులు, సాగునీటి ఖర్చులు, రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే పన్నులు, పంటల పెట్టుబడిపై వడ్డీ, కౌలు ఖర్చులు, రైతులు, వారి కుటుంబాలు చేసిన శ్రమకు తగిన ఆదాయం తదితర అన్ని అంశాలను లెక్కలోకి తీసుకునే ఎంఎస్పీలను నిర్ణయిస్తామని ప్రధాని స్పష్టం చేశారు. గ్రామీణ మార్కెట్లను, రాష్ట్ర వ్యవసాయ హోల్‌సేల్ మార్కెట్లు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానిస్తామని తెలిపారు. రైతు ఉత్పత్తి సంస్థల ద్వారా రైతులు వ్యవసాయోత్పత్తులను మెరుగైన రీతిలో మార్కెటింగ్ చేసుకోవచ్చునని, ఈ లావాదేవీలకు ఆదాయం పన్ను మినహాయింపు ఉంటుందని తెలిపారు. ప్రధాని మోదీ ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల ఈ-మార్కెటింగ్ పోర్టల్‌ను ఆవిష్కరించారు. పంట ఉత్పత్తి వ్యయం తగ్గింపునకు రూ.80వేల కోట్ల ఖర్చుతో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడానికి, వేప ఎరువులు, భూసారకార్డుల పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని కృషి కర్మన్, పండిట్ దీన్ దయాళ్ కృషి విజ్ఞాన్ అవార్డులను ప్రదానం చేశారు.

దేశ రక్షణ కోసం దాడికి సిద్ధం

- అవసరమైతే మన బలగాలు సరిహద్దులను దాటి ముందుకెళ్తాయి
- పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ పరోక్ష హెచ్చరిక



లక్నోలో రాజ్‌నాథ్‌కు బీజేపీ కార్యకర్తల స్వాగతం

న్యూఢిల్లీ: మనదేశ సమగ్రత పరిరక్షణ కోసం అవసరమైతే భద్రతాబలగాలు నియంత్రణ రేఖ (ఎల్వోసీ)ని దాటి దాడి చేయగలవని పాకిస్థాన్‌ను ఉద్దేశించి కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. 26/11 ముంబై ఉగ్ర దాడుల సూత్రధారి, అంతర్జాతీయ ఉగ్రవాదిగా ముద్ర పడిన హఫీజ్ సయీద్ ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీకి పాక్ చట్టబద్ధత కల్పించిందన్నారు. శనివారం ఒక ఆంగ్ల టీవీ చానెల్ నిర్వహించిన 'రైజింగ్ ఇండియా' సదస్సులో ఆయన మాట్లాడుతూ భారత్‌లో కశ్మీర్ అంతర్భాగమన్నారు. కశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి మోదీ ప్రభుత్వం సిద్ధమని తెలిపారు. 'మేము భారత్‌ను అంతర్గతంగా కాపాడుకోవడమే కాదు. దేశాన్ని రక్షించుకునేందుకు అవసరమైతే సరిహద్దు ఆవలకు దూసుకెళ్లగలం' అని అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులకు ప్రతీకారంగా 2016 సెప్టెంబర్‌లో ఎల్వోసీ వెంబడి ఉన్న ఉగ్రవాద శిబిరాలపై సైన్యం లక్షిత దాడులు చేసిన సంగతి తెలిసిందే. పాక్‌తో స్నేహ పూర్వక సంబంధాలను కోరుకుంటున్నాం, కానీ ఆ దేశం ఆ విషయమై ఆసక్తి చూప డం లేదన్నారు. 'అమాయక కశ్మీరీ యువతకు జిహాదీ పాఠాలు బోధించే వారు ముందు ఇస్లాంలో జిహాద్ అంటే ఉన్న నిజమైన అర్థం ఏమిటో తెలుసుకోవాలి' అని సూచించారు.

రైళ్లలో ఇక ఆరోగ్యకర ఆహారం



- క్యాటరింగ్ విధానంలో మార్పులు
- అధునాతన వంటశాలలు.. పోషక విలువలతో ఆహారం.. తనిఖీలు

న్యూఢిల్లీ/ హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రైల్వే స్టేషన్లలో. రైళ్లలో ప్రయాణికులకు పూర్తిస్థాయిలో ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి రానున్నది. నూతన క్యాటరింగ్ విధానం ప్రకారం 'ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్సీటీసీ)' యాజమాన్యం.. ఆహారం తయారీలో పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అధునాతన వంట శాలల నిర్మాణంతోపాటు రైల్వే స్టేషన్లు, రైళ్లలో ప్రయాణికులకు పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన భోజనం సరఫరా చేయాలి. రైళ్లు, రైల్వేస్టేషన్లలో సరఫరా చేస్తున్న ఆహార పదార్థాలు ప్రజలు తినేందుకు అనువుగా లేదని గతేడాది కాగ్ నివేదిక సమర్పించిన నేపథ్యంలో రైల్వేశాఖ నూతన క్యాటరింగ్ విధానం తెచ్చింది. దీని ప్రకారం తయారైన ఆహార పదార్థాలను మెడికల్ విభాగంతోపాటు వాణిజ్య, మౌలిక వసతులు, నిర్వహణ విభాగాలు కూడా తనిఖీ చేస్తాయి. ప్రతి క్యాటరింగ్ విభాగాన్ని జాయింట్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ స్థాయి అధికారులు తనిఖీ చేయాలనే నిబంధనను తెచ్చారు. రైల్వే జనరల్, జోన్ మేనేజర్లు క్యాటరింగ్ విభాగం పనితీరును పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఆహార పదార్థాల నమూనాలను సేకరించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తింపు పొందిన ల్యాబోరేటరీల్లో వాటిని పరీక్షించాలి. ఆహార పదార్థాల్లో నాణ్యత లేకుంటే సదరు క్యాటరింగ్ నిర్వాహకులపై రైల్వేశాఖ కఠిన చర్యలు తీసుకోనున్నది.

మారిషస్ అధ్యక్షురాలు గురిబ్ ఫాకిమ్ రాజీనామా

పోర్ట్ లూయిస్ : మారిషస్ దేశ అధ్యక్ష పీఠం నుంచి అమీనా గురిబ్ ఫాకిమ్ దిగిపోయారు. ఓ స్వచ్ఛంద సంస్థ అందించిన క్రెడిట్ కార్డుతో 25 వేల యురోల విలువైన సౌందర్య సాధనాలు కొనుగోలు చేశారని ఫాకిమ్‌పై ఆరోపణలున్నాయి. ఆఫ్రికాలోని ఏకైక మహిళా అధ్యక్షురాలిగా రికార్డులకెక్కిన గురిబ్ ఫాకిమ్ రాజీనామా ఈనెల 23 నుంచి అమలులోకి రానున్నది. అధ్యక్ష పదవికి ఫాకిమ్ రాజీనామా చేయడానికి అంగీకరించారని ఆ దేశ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్ వారం రోజుల క్రితమే ప్రకటించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించిన ఫాకిమ్... వాడుకున్న డబ్బును ఎన్జీవోకు తిరిగి చెల్లించానని, అయినా తనపై కక్షతోనే పదవి నుంచి దించేశారని ఆరోపించారు.

గ్రీస్‌లో 16 మంది జలసమాధి

ఏథెన్స్: గ్రీస్‌లోని అగతోనిసి ద్వీప సమీపంలోని సముద్రంలో శరణార్థులను అక్రమంగా రవాణా చేస్తున్న పడవ మునిగిపోయి 16 మంది జలసమాధి అయ్యారు. ఆగతోనిసి అనే ద్వీపంలో నలుగురు చిన్నారులు, మహిళ, పురుషుడి మృతదేహాలను, మరికొద్ది దూరంలో మరో పది మృతదేహాలు స్వాధీనం చేసుకున్నట్టు తీరప్రాంత గస్తీసిబ్బంది చెప్పారు.

ఇంటిపై విమానం కూలి 10 మంది మృతి

మనీలా: ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాకు ఉత్తరప్రాంతంలో ఓ చిన్న విమానం ఇంటిపై కూలడంతో పదిమంది దుర్మరణం చెందారు. ఈ పైపర్-23 అపాచి అనే విమానం బులకాన్ ప్రావిన్స్‌లోని ప్లారిడల్ పట్టణంలోని విమానాశ్రయం నుంచి శనివారం బయలుదేరిన కొద్ది సేపటికే ఈ ఘటన చోటుచేసుకున్నది. విమానంలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులతో పాటు.. వారి తల్లి, నాన్నమ్మ మృతుల్లో ఉన్నారని ప్లారిడల్ పోలీసులు తెలిపారు.



ఉగాది శుభాకాంక్షలు



శనివారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమిషనర్ అనిల్‌కుమార్

పండుగల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటాలి

అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి
వివిధ రంగాల్లో నిష్ణాతులకు ఉగాది పురస్కారాల ప్రదానం



ఉగాది పురస్కార గ్రహీతలతో స్పీకర్ మధుసూదనాచారి, ఆర్థికశాఖ మంత్రి ఈటల, తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య, ఎంపీ దత్తాత్రేయ తదితరులు

తెలుగుయూనివర్సిటీ: మన సంస్కృతి, సంప్రదాయాలను, పండుగలను ఘనంగా జరుపుకొని, వాటి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటాలని శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఢిల్లీ తెలుగు అకాడమీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురికి ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. సమాజానికి సేవలు చేసేవారిని సత్కరించడం మన సంప్రదాయమన్నారు. ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మన సంస్కృతిని భవిష్యత్‌తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. మాజీ గవర్నర్ రోశయ్య, ఎంపీ దత్తాత్రేయ పురస్కారగ్రహీతలను అభినందించారు. వైద్యరంగంలో డాక్టర్ కాకర్ల సుబ్బారావుకు జీవనసాఫల్య పురస్కారం, పీ సూర్యప్రకాశ్, సుశీల అగర్వాల్, పీ నాగేశ్వర్‌రావు, సమతాగోపాల్, గీతా నాగశ్రీ, రాజేందర్‌కు ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు.


రాచకొండ ఎత్తిపోతలకు మహర్దశ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న శివన్నగూడెం రిజర్వాయర్ నుంచి ఆరు టీఎంసీల నీటిని లిఫ్టు చేసేందుకు ఉద్దేశించిన రాచకొండ(ఇబ్రహీంపట్నం) ఎత్తిపోతల పథకానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి సర్కారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. సోమవారం అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశమున్నది. రాచకొండ ఎత్తిపోతల పథకం ముఖ్యాంశాలు..

- డిండి ఎత్తిపోతల పథకంలో 11.968 టీఎంసీల సామర్థ్యంతో శివన్నగూడెం రిజర్వాయర్ నిర్మిస్తున్నారు. దీని ఫోర్‌షోర్ నుంచి రోజుకు 0.10 టీఎంసీల చొప్పున 60 రోజులపాటు రాచకొండ ఎత్తిపోతల పథకానికి నీటిని సేకరించనున్నారు. ఆరు టీఎంసీల నీటిని లిఫ్టు చేసి.. నల్లగొండ, రంగారెడ్డి, యాదాద్రి-భువనగిరి జిల్లాల పరిధిలోని పలు చెరువులను నింపుతారు.
- శివన్నగూడెం రిజర్వాయర్ ఫోర్‌షోర్ నుంచి నాలుగు కిలోమీటర్ల మేర ఓపెన్ కెనాల్‌ను నిర్మిస్తారు. ఆ తర్వాత 4.5కిలోమీటర్ల సొరంగం నిర్మిస్తారు. సొరంగం బోడగట్టు తండాలో ముగుస్తుంది. సొరంగం చివర ఎఫ్‌ఆర్‌ఎల్ 375 మీటర్లు. అక్కడే తొలి లిఫ్టు ఏర్పాటు చేసి కృష్ణాజలాలను 155 మీటర్లు లిఫ్టు చేసి..530 మీటర్ల ఎత్తులో పోస్తారు. బోడగట్టు తండాలో 2.2 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే రిజర్వాయర్‌లో పోసి ఎనిమిది చెరువులను నింపుతారు. బోడగట్టు తండా వద్ద రెండో లిఫ్టు ఏర్పాటుచేస్తారు. కృష్ణా జలాలను 530 మీటర్ల నుంచి 680 మీటర్లు(160 మీటర్ల మేర) లిఫ్టు చేస్తారు. ఈ నీటిని బండలేమూరులో నిర్మించే 2.62 టీఎంసీల సామర్థ్యమున్న రిజర్వాయర్‌లో పోస్తారు.
- బండలేమూరు రిజర్వాయర్ నుంచి కడ్తాల్, మంఖాల్, ఇబ్రహీంపట్నం, యాచారం, మహేశ్వరం మండలాల్లో ని పటేల్ చెరువు, తాళ్లగూడ ట్యాంక్, మనోహరాబాద్ ట్యాంక్, మైలవరం ట్యాంక్, ఇబ్రహీంపట్నం చెరువు, కడ్తాల్ ట్యాంక్, మంఖాల్ చెరువు, ముచ్చర్ల చెరువు, ఉట్లపల్లి చెరువు, మాలగూడెం చెరువు, గుమ్మడివెల్లి చెరువు, కోనలగూడెం ట్యాంక్, నందివనపర్తి ట్యాంక్, అయ్యవారిగూడెం, వడ్లవానిబావి, చినతుండ్ల (రెండు చెరువులు), ఆరుట్ల, పోల్కంపల్లి, నోములతో పాటు ఇంకా పలు చెరువులను నింపనున్నారు.

- చెరువుల్ని నింపే పథకంలో కీలక ముందడుగు
- సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీకి గ్రీన్‌సిగ్నల్
- శివన్నగూడెం నుంచి రెండుదశల్లో ఆరు టీఎంసీల లిఫ్టు
- రేపు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం



రాచకొండ ఎత్తిపోతల నమూనా. ఇందులో ◯ ఆకారంలో ఉన్నవన్నీ చెరువులు. వీటిని ఈ ఎత్తిపోతల ద్వారా కృష్ణాజలాలతో నింపుతారు

మన ఉగాదికి వెయ్యేండ్ల చరిత్ర

అధికారభాషా సంఘం చైర్మన్ దేవులపల్లి ప్రభాకరరావు
చేతన సారస్వత వేదిక సారథ్యంలో కవి సమ్మేళనం



శనివారం సచివాలయంలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న అధికార భాషా సంఘం చైర్మన్ దేవులపల్లి ప్రభాకరరావు. చిత్రంలో కృష్ణవేణి, గోగు శ్యామల ఉన్నారు.

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మన ఉగాది పండుగకు వెయ్యేండ్ల చరిత్ర ఉందని రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మన్ దేవులపల్లి ప్రభాకరరావు చెప్పారు. కొత్త సాహిత్య తరానికి పాత సాహిత్య వారసత్వానికి ఉగాది ఒక వేదిక అని అన్నారు. శనివారం చేతన సచివాలయ సారస్వత వేదిక సారథ్యంలో సచివాలయంలో నూతన తెలుగు సంవత్సరాది విళంబికి స్వాగతం చెప్తూ ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. సెక్రటేరియట్ సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు కృష్ణవేణి అధ్యక్షతన సభలో.. ఉగాదితో అనుబంధమైన అనేక సాహిత్య అంశాలను, సాహితీవేత్తలను, కవులను ప్రభాకరావు ప్రస్తావించారు. దాశరథి, కాళోజీ వంటి మహనీయుల పేరిట అవార్డులు నెలకొల్పి తెలంగాణ విశిష్ట సంస్కృతిని, వారసత్వ సంపదను గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. కృష్ణవేణి మాట్లాడుతూ కొద్దిపాటి సమయంలో ఒక సాహిత్య సభకు ఇంత పెద్దసంఖ్యలో సచివాలయ ఉద్యోగులు హాజరుకావడం సంతోషకరమన్నారు. ప్రముఖ సాహితీవేత్త గోగు శ్యామల, కవి, రచయిత, విమర్శకురాలు జూపాక సుభద్ర, మధుసూదన్, హరికిషన్‌రావు, తంగిరాల ప్రభాకర్, పావని, శ్రీదేవి, పావని మంజునాథ్ కవితలను వినిపించారు. కేఎస్‌ఆర్ మూర్తి సంగీత దర్శకత్వంలో వర్ధమాన గాయకులు పాటలు పాడి అలరించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ ఉగాది పచ్చడిని పంచారు.

బీజేపీకి ప్రాంతీయ పార్టీలే పాఠం చెప్తాయ్

- ప్రముఖ జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బీజేపీకి 2019 ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల కూటమిలే గుణపాఠం నేర్పుతాయని ప్రముఖ జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఒక ప్రైవేటు కుటుంబ సంస్థలా మారిందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశ ప్రజలకు దిశానిర్దేశం చేసే మీడియా కావాలని ఆయన ఆకాంక్షించారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ శనివారం పార్క్ హోటల్‌లో నిర్వహించిన మీడియా ఇన్ న్యూస్ కార్యక్రమానికి గెస్ట్ స్పీకర్‌గా వచ్చిన ఆయన మీడియా.. ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడారు. 2019 ఎన్నికల్లో సోషల్ మీడియా కూడా తీవ్ర ప్రభావం చూపించే అవకాశముందని రాజ్‌దీప్ అభిప్రాయపడ్డారు. ప్రజలకు మేలు చేయాలనే తపన ఉన్న జర్నలిస్టుల శాతం ప్రస్తుతం గణనీయంగా తగ్గిందన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా.. సంచలనం కోసం వార్తలను ప్రసారం చేయడం ఫ్యాషన్‌గా మారిందని చెప్పారు.



నల్లగొండ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతున్న టీఎన్జీవోస్ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి తదితరులు

సీఎంలందరికీ కేసీఆర్ ఆదర్శం

- టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, రాజేందర్ ఆకాంక్ష

నీలగిరి/సూర్యాపేట టౌన్: సీపీఎస్ విధానం రద్దుపై దేశవ్యాప్తంగా జరిగే మార్పులకు సీఎం కేసీఆర్ నాంది పలికి ముఖ్యమంత్రులందరికీ ఆదర్శంగా నిలువాలని టీఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కారం రవీందర్‌రెడ్డి, మామిండ్ల రాజేందర్ ఆకాంక్షించారు. శనివారం నల్లగొండ, సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో వేర్వేరుగా నిర్వహించిన విలేకరుల సమావేశాల్లో వారు మాట్లాడుతూ.. 30 ఏండ్లకుపైగా పనిచేసిన వారికి పింఛన్ ఇచ్చి, వారికి భరోసా కల్పించాలని కోరుతూ ఈ నెల 25న సరూర్‌నగర్‌లో అన్ని ఉద్యోగ సంఘాలతో మహాసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. సమావేశంలో గెజిటెడ్, నాన్‌గెజిటెట్, జేఏసీ నాయకులు వెంకట్‌రాంరెడ్డి, విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు.

పోటీపరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పలు పోటీ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ శనివారం విడుదల చేసింది. వివరాలను కమిషన్ వెబ్‌సైట్లో ఉంచినట్లు వెల్లడించింది.

పరీక్షలు నిర్వహించే తేదీల వివరాలు

పోస్టుల పేర్లు	పరీక్ష తేదీ
స్త్రీ,శిశు సంక్షేమ, వికలాంగులశాఖలో సూపర్‌వైజర్	16.04.2018
వైద్యవిధాన పరిషత్, డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో ఫార్మాసిస్ట్ గ్రేడ్-2	17.04.2018
వైద్యవిధాన పరిషత్‌లో ఏఎన్‌ఎం, ఎంపీహెచ్‌ఏ	17.04.2018
వ్యవసాయ, సహకారశాఖలో ఉద్యానవన అధికారి	18.04.2018
డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో అసిస్టెంట్ లైబ్రేరియన్	18.04.2018
గిరిజన సంక్షేమశాఖలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2	18.04.2018
ఇన్సురెన్స్ మెడికల్ సర్వీసెస్‌లో రిఫ్రాక్షనిస్ట్	10.05.2018
సాంఘిక సంక్షేమ గురుకులాల కాలేజీ (మహిళ)లో హెల్త్ సూపర్‌వైజర్	10.05.2018
వైద్యవిధాన పరిషత్, డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2	11.05.2018
రాష్ట్ర వైద్యవిధాన పరిషత్‌లో ఫిజియోథెరపిస్ట్	11.05.2018
డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో రేడియోగ్రాఫర్	11.05.2018
డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్	11.05.2018

ఉగాది శుభాకాంక్షలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఉగాది పండుగను పురస్కరించుకొని స్పీకర్ మధుసూదనాచారి, మండలి చైర్మన్, రాష్ట్ర మంత్రులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విళంబి నామ సంవత్సరంలో అందరికీ మంచి జరుగాలని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ ఆకాంక్షించారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, అభివృద్ధి, సంక్షేమఫలాలు ప్రజలకు అందాలని.. రైతన్నలు పాడిపంటలతో, ధనధాన్యాలతో తులతూగాలని మంత్రులు హరీశ్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆకాంక్ష వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దే



శనివారం నాంపల్లి హజ్‌హౌస్‌లో మసీదుల మరమ్మతుల కోసం కమిటీ నిర్వాహకులకు చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ. చిత్రంలో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం, ప్రభుత్వ సలహాదారు ఏకే ఖాన్, ఎమ్మెల్యేలు పాషాఖాద్రీ, కిషన్‌రెడ్డి, కలెక్టర్ యోగితారాణా ఉన్నారు

- అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న సీఎం
- 45 వేల ఎకరాల భూములను రికార్డుల్లో పొందుపర్చాం
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ
- మసీదు కమిటీలకు చెక్కుల పంపిణీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ ప్రశంసించారు. సమాజంలోని అన్ని వర్గాలను సమాన దృష్టితో అభివృద్ధి చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి సీఎం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 45 వేల ఎకరాల వక్ఫ్‌భూములు కనుమరుగైపోయే పరిస్థితుల్లో ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం ఆ భూములను రెవెన్యూ, వక్ఫ్ రికార్డుల్లో అధికారికంగా నమోదుచేసిందని తెలిపారు. రాష్ట్రంలో మసీదుల మరమ్మతులు, కనీస సౌకర్యాల కల్పన, అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని 196 మసీదులకు రూ. 93 లక్షలను హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఇతర నేతలతో కలిసి హజ్‌హౌస్‌లో పంపిణీ చేశారు. ఈ పథకం కింద ఒక్కో మసీదుకు రూ.లక్ష వరకు ప్రభుత్వం ఆర్థికసహాయం అందజేస్తున్నది. తొలివిడుతలో 50 శాతం నిధులు, పనులు మొదలుపెట్టాక మిగతా 50 శాతం నిధులను చెక్కుల రూపంలో మసీదు కమిటీల ఖాతాల్లోకి సర్కారు అందజేస్తున్నది. 1948 నుంచి ఇప్పటివరకు మసీదుల అభివృద్ధికి ఈ విధంగా ఏ ప్రభుత్వం నిధులు అందజేయలేదని మహమూద్ అలీ తెలిపారు.

ఆరోపణల్లో నిజం లేదు: హోంమంత్రి నాయిని

వక్ఫ్‌భూములను కాపాడటంలో పోలీసులు సహకరించడం లేదనే ఆరోపణల్లో నిజం లేదని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి స్పష్టంచేశారు. కబ్జాదారుల చేతుల్లో నుంచి వక్ఫ్‌భూములను కాపాడేందుకు పోలీసులు సహకరిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ మహ్మద్ సలీమ్, ప్రభుత్వ సలహాదారుడు ఏకే ఖాన్, హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ మసీఉల్లాఖాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మిరాజ్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, మౌజం ఖాన్, కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, హైదరాబాద్ కలెక్టర్ యోగితారాణా, ఇంచార్జి డీఆర్వో సరళావందనం, ఆర్డీవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్

- ఆరు దశాబ్దాలుగా ముస్లింల సమస్యలను ఎవరూ పట్టించుకోలేదు: వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం

కేసీఆర్ లాంటి సీఎంను ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ చూడలేదని వక్ఫ్‌బోర్డు చైర్మన్ మహ్మద్ సలీమ్ పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మైనార్టీలను సీఎం కేసీఆర్ అన్ని విధాలా ఆదుకుంటున్నారని కొనియాడారు. నాంపల్లి హజ్‌హౌస్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దేశంలోనే నంబర్‌వన్ అని కొనియాడారు. రాష్ట్రంలో పోలీసు చర్య (యాక్షన్) తరువాత మైనారిటీలను అక్కున చేర్చుకున్న ఇలాంటి సీఎం ఇప్పటివరకు రాలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా పనిచేసినవారికి తెలంగాణపై అవగాహన ఉండేది కాదన్నారు. తాను 12 మంది సీఎంలను చూశానని, చంద్రబాబు కంటే సీఎం కేసీఆర్ ప్రతిభావంతుడని కొనియాడారు. అన్ని వర్గాల వారికి కేసీఆర్ న్యాయం చేస్తున్నారని తెలిపారు. మజ్లిస్ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాలుగా తెలంగాణలో ముస్లింలు పేదరికంలో మగ్గుతున్నా ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ అన్ని రంగాల్లో ముస్లింల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మంచి పని చేసే వారికి తాము మద్దతు ఇస్తామని తెలిపారు.



హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని కనకదుర్గా దేవాలయంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో సీఎం కే చంద్రశేఖర్‌రావు ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ హోమం నిర్వహించారు. ఈ హోమాన్ని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు, టీఆర్‌ఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్ సుమలత శర్మ, టీఆర్‌ఎస్ నాయకుడు ఎస్ సుధాకర్ శర్మ చేపట్టారు.

రవాణా రాబడిలో గ్రేటర్ హైదరాబాద్ టాప్

ఫీజులు, ట్యాక్స్‌ల రూపంలో రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో భారీ ఆదాయం

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ ఖజానాకు రాబడి సమకూర్చడంలో గ్రేటర్ హైదరాబాద్ రవాణాశాఖ కీలక భూమిక పోషిస్తున్నది. గ్రేటర్ పరిధిలోని రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకొని ప్రభుత్వ రాబడిని పెంచాయి. గ్రేటర్ పరిధిలోని మూడు జిల్లాలు ప్రతి ఆర్థిక సంవత్సరంలో అత్యధిక ఆదాయాన్ని తెచ్చి దంతోపాటు అత్యంత మందికి సేవలు అందించి శభాష్ అని పించుకుంటున్నాయి. ఫీజులు, ట్యాక్స్‌ల విషయంలో 94 శాతానికిపైగా రాబడి లక్ష్యాలను చేరుకొని ప్రశంసలు అందు కుంటున్నాయి. హైదరాబాద్ జిల్లా విషయానికి వస్తే మొత్తం ఐదో జోన్లలో కలిపి రూ.776 కోట్లు లక్ష్యాన్ని నిర్దేశించగా రూ.717 కోట్లు సాధించి 93 శాతం లక్ష్యాన్ని చేరుకున్నది. రంగారెడ్డి జిల్లాలో రూ.537 కోట్లు లక్ష్యాన్ని నిర్దేశించగా



రూ.497 కోట్లతో 92.56 శాతం లక్ష్యాన్ని, మేడ్చల్ జిల్లాకు రూ.586 కోట్లు నిర్దేశించగా, రూ.580 కోట్లు ఆర్జించి 98 శాతం లక్ష్యాన్ని చేరుకున్నాయి. మొత్తం రాష్ట్ర రవాణా లక్ష్యం రూ.3,141 కోట్లు ఉండగా, ఇందులో సగానికి పైగా ఆదాయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జిల్లాలే సమకూర్చాయి.



ఉగాది శుభాకాంక్షలు

నాసా కాంటెస్ట్‌లో నారాయణ విద్యార్థుల సత్తా

హైదరాబాద్: నాసా స్పేస్ సెటిల్‌మెంట్ డిజైన్ కాంటెస్ట్-2018లో నారాయణ విద్యార్థులు మరో సారి సత్తాచాటారు. ప్రపంచవ్యాప్తంగా 128 సెలక్షన్స్ ప్రకటించగా నారాయణ స్కూల్స్ 32 శాతంతో 40 సెలక్షన్స్ సాధించారు. ప్రపంచ నంబర్‌వన్ స్థానంలో ఐదు, రెండో స్థానంలో నాలుగు, మూడోస్థానంలో ఏడు సెలక్షన్స్ నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల ఎండీ పీ సింధూర తెలిపారు. నాలుగేండ్ల నుంచి నాసా కాంటెస్ట్‌లో నారాయణ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ఆమె వివరించారు. పోటీ పరీక్షల కోసం సీవో స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్‌లో శిక్షణ అందిస్తున్నామని వెల్లడించారు. ప్రాథమిక దశ నుంచే శాస్త్ర, సాంకేతిక అంశాలపై పరిజ్ఞానం పెంపొందించడంతోపాటు నూతన ఆవిష్కరణలు కనుగొనేదిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే పునీత్ అభినందించారు.


ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీచైతన్య విద్యార్థులు

హైదరాబాద్: వందమంది శ్రీచైతన్య విద్యార్థులు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించి చరిత్ర సృష్టించారు. చెన్నై, బెంగళూరు శ్రీచైతన్య విద్యాసంస్థలో శనివారం 3 నుంచి 5 ఏండ్లలోపు విద్యార్థులకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జడ్జీల సమక్షంలో పోటీ నిర్వహించారు. స్టార్ మేవరిక్స్ ఎర్లీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా వందరోజుల శిక్షణలో చిన్నారులు 100 దేశాల పేర్లు, 100 దేశాల రాజధానుల పేర్లు, 100 దేశాల మ్యాపులను గుర్తించారు. ఇంతటి ప్రతిభావంతులైన చిన్నారులకు తమ బుక్‌లో స్థానం కల్పించడం గౌరవంగా భావిస్తున్నట్టు జడ్జి రాజేందర్ లుత్రా పేర్కొన్నారు. ఆరేండ్ల వయస్సుకే మానవ మెదడు 90 శాతం అభివృద్ధి చెందుతుందని శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. పిల్లల మెదడు 125 ట్రిలియన్ల ఫ్యాక్ట్స్‌ను అభ్యసించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని.. ఈ క్రమంలో తమ బృందం గణనీయమైన పరిశోధన చేసి స్టార్ మేవరిక్స్ ఎర్లీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ఆవిష్కరించాయన్నారు. చిన్నారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ బీఎస్ రావు అభినందనలు తెలిపారు.



ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను అందుకుంటున్న శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ సీమ

ఆదర్శం.. మల్కారం



మల్కారంలో సీసీ కెమెరా

వాడవాడలా సిమెంటు రోడ్లు • ప్రతి వీధికీ రోడ్ నంబర్లు • సీసీ కెమెరాల ఏర్పాటు

- మిషన్ భగీరథతో తీరనున్న నీటి కొరత
- ఊరంతా మహనీయుల విగ్రహాలే!
- ఆదర్శమూర్తుల జీవితచరిత్ర పరిచయం
- రంగారెడ్డి జిల్లాలోని గ్రామం ఘనత ఇది

సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ/శంషాబాద్ రూరల్: ఆ ఊరి జనాభా మూడు వేలకు మించదు. అయినా నగరంలోని ఓ కాలనీ మాదిరిగా గల్లీకో రోడ్ నంబర్, వాడవాడలా సిమెంట్ రోడ్లు, సీసీ కెమెరాలు కనిపిస్తాయి. ఏ వీధిలో చూసినా మహనీయుల విగ్రహాలు దర్శనమిస్తాయి. ఆ ఆదర్శమూర్తుల జీవితచరిత్రను పరిచయం చేస్తున్నది. ఆ ఆదర్శ గ్రామమే హైదరాబాద్ శివారులో ఉన్న రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్కారం.

30 వీధులకు నంబర్ల కేటాయింపు

శంషాబాద్ మండలంలోని మల్కారంలో 30 వరకు గల్లీలున్నాయి. తెలియనివారు ఎవరు వచ్చినా రోడ్ నంబర్, ఇంటి నంబర్ తెలిస్తే నేరుగా వెళ్లేలా ప్రతి వీధికి నంబర్‌ను కేటాయించారు. సిమెంటు దిమ్మెలు ఏర్పాటు చేసి వాటిపై రోడ్ నంబర్లు వేశారు. నెల రోజుల కిందటే వీటిని కేటాయించినా గ్రామస్తులు అప్పుడే వీటికి అలవాటుపడిపోయారు. ఎవరిని అడిగినా ఫలానా రోడ్డు, కుడి/ఎడమలో ఫలానా ఇల్లు అని చెప్పేస్తున్నారు. పట్టణాల్లోనూ కొన్ని కాలనీల్లో రోడ్లకు నంబర్లు లేవు. కానీ ఈ చిన్న ఊరిలో సూచికలు ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు.

ప్రతి గల్లీకో మహనీయుడి విగ్రహం

మల్కారంలో గల్లీకో మహనీయుడి విగ్రహాన్ని దర్శించుకోవచ్చు. గ్రామంలో ఎక్కడికి వెళ్లినా ఎవరో ఒక జాతీయ నాయకుడు, ఆదర్శమూర్తి విగ్రహాలు రా రమ్మంటూ ఆహ్వానిస్తాయి. ప్రతి విగ్రహం దిమ్మెకు వారి గురించి నాలుగైదు వ్యాఖ్యలు కనిపిస్తాయి. వారిచ్చిన సందేశం కూడా ఉంటుంది. అలా మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, స్వామివివేకానంద, మదర్‌థెరిసా, శివాజీ, గౌతమబుద్ధుడు.. ఇలా అనేక మంది మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఇవన్నీ సర్పంచ్ కొత్త భిక్షపతిరెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఊరంతా సిమెంటు రహదారులతో నిండిపోయింది. పల్లెటూరే అయినా సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఆ ఊరికి ఎవరెవరు వచ్చి వెళ్లారో సులువుగా తెలిసిపోతుంది. మిషన్ భగీరథ పథకం ద్వారా త్వరలోనే మల్కారం వాసుల దాహార్తి కూడా సంపూర్ణంగా తీరనున్నది. సమృద్ధిగా మంచినీళ్లు రానున్నాయి.




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం పాఠశాలలో మహనీయుల విగ్రహాలు, (ఇన్‌సెట్) గ్రామంలో వీధికి నంబర్, సీసీ రోడ్డు

మహనీయుల అడుగుజాడల్లో నడువాలి



నేను హైదరాబాద్‌లోనే ఉంటా. కానీ నన్ను ఊరి ప్రజలు గెలిపించారు. ఏ సమస్య లేకుండా చూడాలన్న లక్ష్యంతో పని చేస్తున్న. ఊరంతా మహనీయుల అడుగు జాడల్లో నడువాలని సొంత ఖర్చుతో విగ్రహాలను ప్రతిష్ఠించినం. కొత్తదనం కోసం గల్లీకో నంబర్ రాయించినం. త్వరలోనే ప్రతి రోడ్డుకో మహనీయుడి పేరు పెడుతం. దాంతో ఆ మహనీయుడి జయంతి, వర్ధంతి అక్కడ సమీపంలోని వారే నిర్వహించేటట్టు ప్లాన్ చేస్తున్నం. సమిష్టి బాధ్యతతో ఆదర్శ గ్రామంగా తీర్చదిద్దాలని ప్రయత్నిస్తున్నం.

– కొత్త భిక్షపతిరెడ్డి, సర్పంచ్ మల్కారం

ఆర్వో ప్లాంటుతో మంచినీళ్లు



ఊర్లో మహనీయుల విగ్రహాలు, రోడ్డు నంబర్లు ఏర్పాటు చేయడం వల్ల కొత్తదనం వచ్చింది. మా స్కూల్లో నూ హైదరాబాద్‌లోని రామనాథ్ మఠం వాళ్లు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు ద్వారా విద్యార్థులకు సురక్షిత మంచినీళ్లు అందిస్తున్నం. విద్యార్థులకు కూడా ఉచిత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలగా రికార్డుకెక్కింది.

– కమల్‌సింగ్, ప్రధానోపాధ్యాయుడు



బషీర్‌బాగ్‌లోని టీఎస్‌ఐఐసీ కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ బాలమల్లుకు వినతిపత్రం ఇస్తున్న సూరత్ వస్త్ర పరిశ్రమల యజమానులు

వస్త్రపరిశ్రమ అభివృద్ధికి చేయూత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో వస్త్రపరిశ్రమ అభివృద్ధికి సీఎం కేసీఆర్ చేయూతనందిస్తున్నారని.. ఇతర రాష్ర్టాలకు వలస వెళ్లిన రాష్ట్ర వస్త్ర పరిశ్రమల యాజమానులు తిరిగి సొంత రాష్ర్టానికి రావాలని టీఎస్‌ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు పిలుపునిచ్చారు. శనివారం బషీర్‌బాగ్‌లోని టీఎస్‌ఐఐసీ కార్యాలయంలో రాష్ట్రం నుంచి వలస వెళ్లిన సూరత్ వస్త్ర పరిశ్రమల యాజమానులు బాలమల్లును కలిసి వస్త్ర పరిశ్రమ క్లస్టర్ ఏర్పాటుకు మహబూబాబాద్‌లో 200 ఎకరాల స్థలం కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. టీఎస్‌ఐఐసీ జీఎం విఠల్, వీరభద్రస్వామి టెక్స్‌టైల్ మ్యానుఫాక్చరర్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వీరన్న, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

ఐజీ నాగిరెడ్డి, ఐఏఎస్ పార్థసారథి నేతృత్వంలో రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం నిర్ణయించింది. నకిలీలను అరికట్టేందుకు రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది. దీనికి సీనియర్ పోలీసు అధికారి, ఐజీ వై నాగిరెడ్డి, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి సీ పార్థసారథి నేతృత్వం వహిస్తారు. వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ ఎం జగన్‌మోహన్, విత్తన సేంద్రియ ధ్రువీకరణ అథారిటీ డైరెక్టర్ కేశవులు ఇందులో కీలకంగా వ్యవహరిస్తారు. జిల్లాస్థాయిలోనూ పోలీసు, వ్యవసాయశాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటుచేశారు. శనివారం హైదరాబాద్‌లోని గోల్కొండ హోటల్‌లో టాస్క్‌ఫోర్స్ బృందాలతో నాగిరెడ్డి, పార్థసారథి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ ఎం జగన్‌మోహన్, విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సీఎం కావడం మన అదృష్టం

తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ

కాచిగూడ: సీఎం కేసీఆర్ తెలంగాణలోని పేద బ్రాహ్మణుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని, ఆయన సీఎం కావడం మన అదృష్టమని తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ చెప్పారు. శనివారం కాచిగూడ అర్చకభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలయాలకు రూ.550 కోట్లు, బ్రాహ్మణులకు రూ.100 కోట్లు కేటాయించడం శుభసూచకమని పేర్కొన్నారు.

టెస్కో ఎండీ పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: టెస్కో ఎండీ శైలజ రామయ్యార్ పదవీకాలం మరో ఏడాది కొనసాగిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నెల 18తో ఆమె పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మరో ఏడాది కొనసాగించడానికి పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ అనుమతిచ్చారు. 10 మార్చి 2019 వరకు ఆమె ఎండీగా కొనసాగనున్నారు. దీనిపై మంత్రి కేటీఆర్‌కు టెస్కో తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, నేతలు జనార్ధన్‌రెడ్డి, శంకరయ్య కృతజ్ఞతలు తెలిపారు.



అమెరికా న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కాళేశ్వరానికి తొలి గేటు

మొదటిపేజీ తరువాయి...

ద్వారా అన్నారం బరాజ్‌కు తరలించటానికి కన్నెపల్లి నుంచి అన్నారంవరకు అటవీ ప్రాంతంలో 13.35 కి.మీ. పొడవు నిర్మిస్తున్న గ్రావిటీ కెనాల్ పనులను హరీశ్ స్వయంగా పరిశీలించారు. గ్రావిటీ కెనాల్ మట్టి పనులు, స్ట్రక్చర్ల నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేయాలని కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. ప్రధానంగా అన్నారం బరాజ్‌కు గేట్లను అమర్చే పనులు శనివారం మొదలయ్యాయి. తొలిగేటు విజయవంతంగా బిగించారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో తొలిగేటు అమర్చే పనులను ఇంజనీర్లతో కలిసి మంత్రి పర్యవేక్షించారు. అన్నారం, మేడిగడ్డ బరాజ్‌లు, కన్నెపల్లి పంప్‌హౌజ్ నిర్మాణ పనుల ప్రోగ్రెస్‌పై అన్నారం బరాజ్ వద్ద సమీక్షించారు. వచ్చే వానకాలం నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు నీరు అందించాలనే ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు లక్ష్యాన్ని అధిగమించేందుకు ఇంజినీర్లు, ఏజెన్సీల ప్రతినిధులు పనుల్లో మరింత వేగం పెంచాలని ఆదేశించారు. అన్నారం బరాజ్ వద్ద మీడియాతో మాట్లాడుతూ, 'మేడిగడ్డ బరాజ్ నుంచి గోదావరి జలాలను ఎల్లంపల్లి బరాజ్ వరకు తీసుకెళ్లే లింక్-1లోని పనులన్నీ కీలకమైనవి, సంక్లిష్టమైనవి. వీటిలో వరుసగా మూడు బరాజ్‌లు, మూడు పంప్‌హౌజ్‌లు, గ్రావిటీ కెనాల్ పనులున్నాయి. అటవీ, పర్యావరణ అనుమతులన్నీ ఇటీవలే వచ్చాయి. గత డిసెంబర్ 7న సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించారు. పనుల పూర్తికి డెడ్‌లైన్ పెట్టారు. సీఎం పర్యటన తర్వాత 13.35 కిలోమీటర్ల కన్నెపల్లి- అన్నారం గ్రావిటీ కెనాల్ నిర్మాణ పనులకు అటవీ అనుమతులు వచ్చాయి. ఈ పనులు కూడా చాలా క్లిష్టమైనవి. అందుకే సాగునీటిశాఖ కన్నెపల్లి-అన్నారం గ్రావిటీ కెనాల్ పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నది. డే టు డే రివ్యూ చేస్తున్నాం. ఇప్పటివరకు కాళేశ్వరంలో నాకు ఇది నాలుగో పర్యటన ఇది. ఇందులో రెండు రాత్రులు గ్రావిటీ కెనాల్ పనులు జరుగుతున్న అటవీ ప్రాంతంలో గడిచాయి. ఎప్పటికప్పుడు పనులపై సమీక్షిస్తూ ముందుకు వెళ్తున్నాం' అని మంత్రి తెలిపారు. ఈ రోజు గేట్ల బిగింపు అన్నారం బరాజ్ వద్ద మొదలైందని, మొదటి గేటు అమర్చటం పూర్తైందని చెప్పారు. రెండవ, మూడవ గేటు బిగించే పనులు జరుగుతున్నాయని, ఈ ప్రక్రియను చూశానని తెలిపారు. ఈ ప్రాజెక్టులో మేడిగడ్డ బరాజ్‌లో 85, అన్నారం బరాజ్‌లో 66, సుందిళ్ల బరాజ్‌లో 74 గేట్లు అమర్చాల్సి ఉంది. ఈ పనులను మరింత వేగవంతం చేయాలని ఇంజినీర్లను ఆదేశించినట్టు చెప్పారు. 'ఎండలు ముదురుతున్నాయి. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండనున్నది. లేబర్‌కు వడదెబ్బ తగులవచ్చు. పనులకూ ఆటంకం కలుగతది. ఈ నేపథ్యంలో వచ్చే మూడునెలల్లో నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు చేయటం కష్టమవుతుంది. ఈ ప్రాజెక్టులో జరిగేవి పూర్తిగా కాంక్రీట్, సిమెంటు, సలాఖ, గేట్లు అమర్చే పనులు. అన్నీ ఐరన్. 44, 45 డిగ్రీల ఎండకు తోడు కింద ఇసుక వేడి. వేడిలో పనిచేయటం చాలా క్రిటికల్‌గా ఉంటది. అందువల్ల నైట్ షిఫ్ట్‌లో ఎక్కువ పని జరిగేలా, ఎండ సమయంలో మూడు, నాలుగు గంటల విరామం దొరికేలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాల్సి ఉంది. అనుకున్న లక్ష్యాన్ని అందుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని ఇంజినీర్లు, ఏజెన్సీలను ఆదేశించాను' అని మంత్రి చెప్పారు. 'ఈ ప్రాజెక్టులోని లింక్-1లో ఉన్న మూడు బరాజ్‌లు, మూడు పంప్‌హౌజ్‌లకు సంబంధించి 5.81 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిపని చేయాల్సి ఉన్నది. ఇందులో 4.50 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిపని పూర్తయింది. కాంక్రీట్ విషయానికి వస్తే 58.46 లక్షల క్యూబిక్ మీటర్ల పనిచేయాల్సి ఉంది. ఇందులో 30 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పని ఇప్పటికే పూర్తయింది' అన్నారు. 'మొదటి మూడు బరాజ్‌లు, మూడు పంప్‌హౌజ్‌లకు కలిపి సుమారు 4.05కోట్ల సిమెంటు బస్తాలు అవసరం. వీటిలో 2.05 కోట్ల బస్తాలను వినియోగించాం. పనిలో వేగానికి, ప్రభుత్వ చిత్తశుద్ధికి జరిగిన పనులే నిదర్శనం' అని తెలిపారు. రైతులకు త్వరితగతిన సాగునీరు అందించాలని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నట్టు చెప్పారు. సీఎం కేసీఆర్ ఒక రైతు బిడ్డగా, రైతుకు నీరు ఎంత ముఖ్యమో తెలిసిన మనిషిగా త్వరితగతిన రైతులకు నీరందించాలనే తాపత్రయం, పట్టుదలతో ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి వచ్చే వానకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు ఇవ్వాలని టార్గెట్ పెట్టారని, సీఎం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సాగునీటిశాఖ ఇంజినీర్లు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని చెప్పారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్నెపల్లి పంప్‌హౌజ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఇంజినీర్లు



శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం బరాజ్ వద్ద మంత్రి హరీశ్‌రావు

మే లోగా కెనాల్

కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన కన్నెపల్లి-అన్నారం గ్రావిటీ కెనాల్ నిర్మాణ పనులను మేనెలలోగా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 'ఈ కెనాల్‌కు సంబంధించి 1.80 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిపని చేయాల్సి ఉంది. ఇందులో కోటి క్యూబిక్ మీటర్ల మట్టి పని పూర్తయింది. ఇంకో 80లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని మిగిలి ఉంది. దీన్ని పూర్తి చేయడానికి మిగిలింది ఏప్రిల్, మే నెల మాత్రమే. జూన్‌లో వానచుక్క పడితే పని ఆగిపోతుంది. దీంతో మే నెలాఖరు లోపు కన్నెపల్లి-అన్నారం గ్రావిటీ కెనాల్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఇంజినీర్లను ఆదేశించాం. ఇందుకోసం మిషనరీని పెంచాలని కూడా చెప్పాం' అని వివరించారు. 'అన్ని షిఫ్టుల్లో పనులు చేయటానికి కొందరు ఇంజినీర్లు కావాలని కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్ అడిగారు. హైదరాబాద్ వెళ్లాక సోమవారం సమీక్షించి, కొందరు ఇంజినీర్లను డిప్యుటేషన్‌పై కేటాయిస్తాం' అని ప్రకటించారు. పని పెరిగినప్పుడు క్వాలిటీ, కన్‌స్ట్రక్షన్ ఇంజినీర్లు ఫీల్డ్‌లో ఉండాలన్నారు.

నీళ్లు పారినప్పుడే ఉగాది

'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల నిండా నీరు నిలిచిన రోజే మా ఇంజినీర్లకు నిజమైన ఉగాది పండుగ అవుతది. మేము ఆ స్పిరిట్‌తో పనిచేస్తున్నాం. సీఎం కలలను, ఆయన ఆకాంక్షను నిజం చేయాలి. లక్ష్యాన్ని చేరుకోవటానికి అన్ని పండుగలను పనిస్థలాలు, అటవీ భూముల్లోనే చేసుకుంటున్నం' అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కన్నెపల్లి, సిరిపురం, గోలివాడ పంప్ హౌజ్‌ల మెటీరియల్ వివిధ దేశాల నుంచి నౌకల్లో వస్తున్నది. వారం, పదిరోజుల్లో పంప్ హౌజ్‌లకు సంబంధించిన స్పైరల్ కేసింగ్, డ్రాప్ ట్యూబ్, పంపులు, మోటర్లు డెలివరీ కానున్నాయి. ఆస్ట్రియా, జర్మనీ, స్విట్జర్లాండ్ నుంచి పంపులు వస్తున్నాయి. ఇవి రాగానే బిగింపు మొదలుకానున్నది' అని తెలిపారు.

ఏప్రిల్‌లోగా సబ్‌స్టేషన్లు

'కన్నెపల్లి, సిరిపురం, గోలివాడ పంప్‌హౌజ్‌ల వద్ద మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నా. వీటిలో ఒకటి 400/220 కేవీ సబ్‌స్టేషన్, మిగతా రెండు 220 కేవీ సబ్‌స్టేషన్లు. మూడు సబ్‌స్టేషన్ల పనులన్నీ ఏప్రిల్ నెలాఖరులోపు పూర్తవుతాయి. పంపులు, మోటర్లు ఎంత ముఖ్యమో సబ్‌స్టేషన్లు కూడా ఈ ప్రాజెక్టులో అంతే ముఖ్యం' అని హరీశ్ అన్నారు. ట్రాన్స్‌కోతో సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని, సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు కూడా నిర్ధేశిత సమయానికి పూర్తికాగలవని తెలిపారు. ఆయన వెంట కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ నల్ల వెంకటేశ్వర్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ డీ అమయ్‌కుమార్, ప్రభుత్వ లిఫ్ట్ ఇరిగేషన్ సలహాదారు పెంటారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లు ఉన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

మంత్రి హరీశ్‌రావుకు తృటిలో ప్రమాదం తప్పింది. మేడిగడ్డ బరాజ్ నుంచి ఎల్ అండ్ టీ క్యాంపునకు వస్తున్న సమయంలో ఆయన వాహనం ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. ఆయన సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు.



భూపాలపల్లి జిల్లాలోని అన్నారం బరాజ్ వద్ద నిర్మాణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకుంటున్న మంత్రి హరీశ్‌రావు



మంత్రి హరీశ్‌రావు వాహనం ఇంజిన్‌లో చెలరేగిన మంటలను ఆర్పివేస్తున్న సిబ్బంది

28నుంచి ఆలిండియా హజ్ అధికారుల ఎంపిక

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సౌదీలో హజ్ యాత్రికులకు సహాయపడేందుకు ఆలిండియా హజ్ అధికారుల ఎంపిక కార్యక్రమం ఈ నెల 28 నుంచి ఏప్రిల్ మూడువరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ చెప్పారు. వీరి ఎంపిక రాష్ట్రంలో జరుగడం ఇదే తొలిసారని, దేశంలోని 28 రాష్ర్టాల నుంచి అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ మసీఉల్లాఖాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రొఫెసర్ ఎస్ఏ షుకూర్‌తో కలిసి శనివారం ఆయన హజ్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడారు.

అసెంబ్లీ కార్యదర్శితో లా సెక్రటరీ భేటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి వీ నిరంజన్‌రావు శనివారం తెలంగాణ రాష్ట లెజిస్లేచర్ (కౌన్సిల్, అసెంబ్లీ) సచివాలయం కార్యదర్శి డాక్టర్ వీ నరసింహాచార్యులతో భేటీ అయ్యారు. అసెంబ్లీలోని కార్యదర్శి చాంబర్‌లో వీరు సమావేశమై ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో కౌన్సిల్, అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న బిల్లుల విషయంపై వీరు చర్చించారు. న్యాయవాదుల సంక్షేమ నిధి బిల్లు, కోర్టు ఫీజు స్టాంపుల ధరల సవరణ బిల్లు, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసుశాఖ, తదితరాలకు సంబంధించిన బిల్లులపై నిరంజన్‌రావు, నరసింహాచార్యులు చర్చించారు.

'జేఎల్‌ఎం'పై పిటిషనర్ల దరఖాస్తులు స్వీకరించండి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జూనియర్ లైన్‌మెన్ (జేఎల్‌ఎం) పోస్టుల భర్తీలో మహిళలకు రిజర్వేషన్ కల్పించకపోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు యువతులు వేసిన పిటిషన్‌పై ఉమ్మడి హైకోర్టు విచారణ చేపట్టింది. ఎంపిక ప్రక్రియను కొనసాగించాలని, తదుపరి ఆదేశాలు జారీచేసే వరకు జేఎల్‌ఎం పోస్టుల తుది ఫలితాలను వెల్లడించవద్దని స్పష్టంచేసింది. జేఎల్‌ఎం పోస్టుల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలనే విషయాన్ని విస్మరించారంటూ తెలంగాణ రాష్ట్ర ఉత్తరప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థను మందలించింది. రిజర్వేషన్లపై కోర్టును ఆశ్రయించిన పిటిషనర్ల దరఖాస్తులను స్వీకరించాలని పేర్కొన్నది.



ఉగాది శుభాకాంక్షలు

నేటినుంచి భద్రాద్రి బ్రహ్మోత్సవాలు

26న శ్రీసీతారాముల కల్యాణం, 27న శ్రీరామపట్టాభిషేకం

హాజరు కానున్న సీఎం, గవర్నర్ దంపతులు

భక్తులకు సకల ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

భద్రాచలం, నమస్తే తెలంగాణ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రామక్షేత్రంలో ఆదివారం నుంచి శ్రీరామనవమి తి రుకల్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఏప్రిల్ ఒకటి దాకా జరిగే ఉత్సవాలు జరుగనుండగా, 26న శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం, 27న శ్రీరామ మహాపట్టాభిషేకోత్సవం నిర్వహించనున్నారు. విళంబినామ సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా రామాలయంలో ఆదివారం నూతన పంచాగశ్రవణం, తిరువీధి సేవతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లవుతుంది. కల్యాణం, పట్టాభిషేకానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివిధశాఖల అధికారులతో శ్రీరామనవమి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం రూ.కోటి వ్యయంతో వివిధ పనులను చేపట్టింది. శ్రీసీతారాముల కల్యాణం జరిగే మిథిలా ప్రాంగణంలో చలువ పందిళ్ల నిర్మాణం జరుగుతుంది. రామాలయానికి రంగుల అలంకరణ పూర్తయింది. విద్యుదీపాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో వివిధ ప్రధాన కూడళ్లల్లో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. భక్తులకు తాత్కాలిక వసతి, మరుగుదొడ్ల నిర్మిస్తున్నారు.

కేసీఆర్, గవర్నర్ దంపతుల రాక

ఈ నెల 26న జరిగే శ్రీసీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు, 27న జరిగే పట్టాభిషేకానికి గవర్నర్ నరసింహన్ దంపతులు హాజరు కానున్నారు. ఈ మేరకు దేవస్థానం అధికారులు, అర్చకులు ఆదివారం హైదరాబాద్‌లో ఆహ్వాన పత్రికలను అందజేయనున్నారు. విళంబినామ సంవత్సరంలో ఈ ఏడాది రాములోరి కళ్యాణం జరగనున్న నేపథ్యంలో 60ఏళ్లకు ఒక్కసారి వచ్చే ఈ అరుదైన సంవత్సరంలో జరిగే శ్రీసీతారాముల కల్యాణం, శ్రీరామపట్టాభిషేకాలను వీక్షించేందుకు దేశ నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరు కానున్నారు.



విద్యుత్ కాంతుల మధ్య దేదీప్యమానంగా వెలుగొందుతున్న భద్రాద్రి రాములోరి ఆలయం, (ఇన్‌సెట్‌లో) సీతారాములు



భూపాలపల్లిలో పనులను పరిశీలిస్తున్న స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

పనుల్లో జాప్యంపై స్పీకర్ మండిపాటు

భూపాలపల్లిలో వంద పడకల దవాఖాన పనుల పరిశీలన

భూపాలపల్లి టౌన్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న 100 పడకల దవాఖాన పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అధికారులను ఆదేశించారు. మంజూర్‌నగర్ వద్ద నిర్మిస్తున్న 100 పడకల దవాఖానను స్పీకర్ శనివారం పరిశీలించారు. పనుల నత్తనడకన కొనసాగడంపై కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనుల్లో వేగం పెంచాలని, రెండు నెలల్లో పనులు పూర్తిచేసి అప్పగించాలని ఆదేశించారు. ఆయన వెంట కలెక్టర్ అమయ్‌కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, హౌస్‌ఫెడ్ చైర్మన్ నవనీతరావు ఉన్నారు.



నిజామాబాద్ జిల్లా వర్నిలో మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

సరికొత్త వంగడాలు సృష్టించాలి

- వ్యవసాయం లాభదాయకం కావాలి: మంత్రి పోచారం

వర్ని : దిగుబడులు పెరిగి వ్యవసాయం లాభదాయకంగా మారడానికి సరికొత్త వంగడాలను సృష్టించాలని శాస్త్రవేత్తలకు వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా వర్నిలోని సీసీడీలో రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'కృషి విజ్ఞాన కేంద్రాల 10వ జాతీయ సదస్సు'లో మంత్రి మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రధాని ప్రారంభించిన 25 కృషి విజ్ఞాన కేంద్రాల శంకుస్థాపనలు, ప్రధాని ప్రసంగాన్ని మంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని ద్వారా వీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించేది రైతుల గురించేననీ, 'పెట్టుబడి తగ్గాలి.. దిగుబడి పెరుగాలి' అన్నదే సూత్రమన్నారు. 'పరిశోధన, బోధన, విస్తరణ' అనే లక్ష్యంతో శాస్త్రవేత్తలు, విద్యావంతులు, అధికారులు, రైతులు ముందుకు సాగాలని సూచించారు.



వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన పెద్దేముల్ మండల రైతు సమన్వయ సమితి సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

రైతుల కోసమే సమన్వయ సమితులు

- మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

తాండూరు, నమస్తే తెలంగాణ : రైతుకు ప్రతి విషయంలో అండగా ఉండేందుకే సీఎం కేసీఆర్ 'రైతు సమన్వయ సమితులు' ఏర్పాటు చేశారని రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులోని ఓ ఫంక్షన్ హాలులో శనివారం నిర్వహించిన 'పెద్దేముల్ మండల రైతు సమన్వయ సమితి' సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలవుతున్నాయన్నారు. రైతులను ఆర్థికంగా, అన్ని విధాలుగా ఆదుకునేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. రైతులకు పంటరుణాల మాఫీ, సాగునీరు, వ్యక్తిగత బీమా, 24 గంటల ఉచిత కరెంటు, చెరువుల పునరుద్ధరణ తదితర మనరాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. వచ్చే నెల 15 నుంచి పంట పెట్టుబడి అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.



ఆదిలాబాద్ జిల్లా ఆరెపల్లిలో రిజర్వాయర్ వివరాలు తెలుసుకుంటున్న మంత్రి

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- మంత్రి జోగురామన్న

ఆదిలాబాద్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అటవీ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఆరెపల్లిలో నిర్మించిన గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్స్ రిజర్వాయర్‌తోపాటు భారీనీటి సామర్థ్యంతో నిర్మించిన జీఎల్‌బీఆర్ పంప్‌హౌస్ పనులను బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుతో కలిసి శనివారం పరిశీలించారు. మిషన్ భగీరథ పథకం ప్రజలకు వరం లాంటిదని, అధికారులు సకాలంలో పనులు పూర్తి చేసి గ్రామాల్లో ఇంటింటికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. అంతకుముందు ఆదిలాబాద్‌లో ఉగాది సందర్భంగా విడుదల చేసిన 'తీయనైన తెలుగు.. తెలంగాణ వెలుగు' పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు.

మాస్టర్‌ప్లానే దిక్సూచి

- ఏప్రిల్ 15లోగా వరంగల్ నగర ముసాయిదా సిద్ధం చేయాలి
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి
- మాస్టర్ ప్లాన్‌పై లీ అసోసియేట్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్



వరంగల్ నగరంలోని కుడా కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై నిర్వహించిన సమీక్షలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, చిత్రంలో ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, దాస్యం వినయ్‌భాస్కర్, వొడితెల సతీశ్‌కుమార్, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ గుండు సుధారాణి, లీ అసోసియేట్ ప్రతినిధులు

వరంగల్, నమస్తేతెలంగాణ: చారిత్రక వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దిక్సూచిగా ఉండాలని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం ఆయన మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ ప్లాన్‌ను రూపొందిస్తున్న లీ అసోసియేట్స్ ప్రతినిధులు కొత్త మాస్టర్‌ప్లాన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఏప్రిల్ 15లోగా తుది ముసాయిదా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారంలో నగరానికి వస్తున్నారని, అంతకంటే ముందే ముసాయిదా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి ఉంచాలన్నారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో ముసాయిదా మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. చారిత్రక వరంగల్ నగరంలో పర్యాటక అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌లో మార్గనిర్దేశాలను పొందుపర్చాలని సూచించారు. జాతీయ రహదారి 163 వైపు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ వైపు అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌లో దిశా నిర్దేశం చేయాలని పేర్కొన్నారు. వరంగల్-నర్సంపేట రహదారిపైపు మెగా టెక్స్‌టైల్ పార్క్, వ్యవసాయ మార్కెట్ ఉన్న నేపథ్యంలో ఆ వైపు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఉండేలా ప్లాన్‌లో పొందుపర్చాలని సూచించారు. వరంగల్ నుంచి భూపాల పట్నం జాతీయ రహదారి ప్రధానమైనదన్నారు. భూపాలపట్నం, రాయపూర్, భువనేశ్వర్ రోడ్డు అనుసంధానమైతే కొల్‌కత్తా జాతీయ రహదారి మార్గం సుగమం అవుతుందని తెలిపారు. దీని ద్వారా సుమారు 400 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఆయన అన్నారు. ఈ దిశగా ట్రక్ టర్మినల్ అభివృద్ధి చేసేలా మాస్టర్ ప్లాన్‌లో పొందుపర్చాలన్నారు. వరంగల్‌లోని భద్రకాళి, వడ్డేపల్లి, ధర్మసాగర్ చెరువులను పర్యాటకులను ఆకర్షించేలా మాస్టర్ ప్లాన్ లో ప్రణాళికలు ఉండాలని సూచించారు. చెరువుల వద్ద రెస్టారెంట్లు, వాటర్‌గేమ్స్‌తో అభివృద్ధి చేయాలన్నారు. నగరం నడిబొడ్డులో ఉన్న ఆటోనగర్‌ను తరలించేందుకు అనువైన సూచనలు మాస్టర్‌ప్లాన్‌లో పొందుపరచాలని అన్నారు. ఎయిర్‌పోర్ట్‌తోపాటు ఇటీవల మంజూరైన నేషనల్ హైవేలను దృష్టిలో ఉంచుకొని వరంగల్ రహదారుల అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్‌లో చోటు కల్పించాలన్నారు. లీ అసోసియేట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌లో ప్రత్యేకంగా వరంగల్ నగర అభివృద్ధికి ఏడు అంశాలను పొందుపరిచామన్నారు. భవిష్యత్ అవసరాలు, బిల్డింగ్ బ్లాక్, అంతర్గత రహదారులు, పర్యాటక అభివృద్ధి, రవాణా, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని లీ అసోసియేట్స్ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీక్షలో అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి, రూరల్ కలెక్టర్ హరిత, ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, వొడితెల సతీశ్‌కుమార్, అరూరి రమేశ్, చల్లా ధర్మారెడ్డి, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు చిన్నారుల జలసమాధి

•పెండ్లిపాకల రిజర్వాయర్‌లో నీటమునిగి మృత్యువాత • నల్లగొండ జిల్లా గుడితండాలో విషాదం



మృతులు నవదీప్, సాత్విక్, శివ, సంతోష్, రాకేశ్ (ఫైల్)

దేవరకొండ, నమస్తేతెలంగాణ: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల పంచాయతీ పరిధి గుడితండా పెండ్లిపాకల రిజర్వాయర్‌కు ఈతకెళ్లి నీటమునిగి ఐదుగురు చిన్నారులు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే.. గుడితండాకు చెందిన నేనావత్ సర్దార్, నేనావత్ హన్మ, నేనావత్ ఓంకార్ అన్నదమ్ములు. సర్దార్ చిన్న కొడుకు శివ(5), హన్మ కొడుకులు నవదీప్(6), సాత్విక్(5), ఓంకార్ కొడుకులు రాకేశ్(5), సంతోష్(7) స్థానిక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ఒంటిపూట బడి కావడంతో శనివారం పాఠశాల అనంతరం సాయంత్రం 4గంటల సమయంలో పెండ్లిపాకల రిజర్వాయర్ వద్దకు వెళ్లారు. అక్కడే మేకలు కాస్తున్న నేనావత్ ఓంకార్ వారిని హెచ్చరించి, ఇంటికి వెళ్లాలని సూచించాడు. మేకలు మేపుతూ ఓంకార్ కొద్ది దూరం వెళ్లగానే చిన్నారులు స్నానం చేసేందుకు చెరువులోకి దిగారు. ఎవరికీ ఈత రాకపోవడం, చెరువు లోతుగా ఉండడంతో ఒకరి తర్వాత ఒకరు మునిగి మృతి చెందారు. కొద్దిసేపటికే మేకలు మేపుతూ ఓంకార్ వెనక్కి వచ్చిచూడగా ఒడ్డున పిల్లల బట్టలు కన్పించాయి. చెరువులోకి వెళ్లి గాలించగా ఐదుగురి మృతదేహాలు లభించాయి. సమాచారమందుకున్న పిల్లల తల్లిదండ్రులు వచ్చి మృతదేహాలను చూసి గుండెలవిసేలా విలపించారు. చిన్నారుల మృతితో గుడితండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను దేవరకొండ దవాఖానకు తరలించారు. బాధితులను జెడ్పీచైర్మన్ నేనావత్ బాలూనాయక్ పరామర్శించారు. కలెక్టర్‌తో మాట్లాడి ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రకటించారు.

స్విమ్మింగ్‌పూల్‌లో పడి బాలుడి మృతి

శేరిలింగంపల్లి: హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో ప్రమాదవశాత్తు స్విమ్మింగ్‌పూల్‌లో పడి బాలుడు మృతిచెందాడు. శేరిలింగంపల్లి నలగండ్లలో నివాసం ఉంటున్న శ్రీనివాస్, స్వాతి దంపతులకు ఇద్దరు కుమారులు. శ్రీనివాస్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా, స్వాతి ఇంజినీరింగ్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం పరీక్షల నేపథ్యంలో శనివారం వట్టినాగులపల్లి శ్రీదేవి ఇంజినీరింగ్ కళాశాలకు ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా స్వాతి వెళ్లింది. తనతో పాటు ఇద్దరు కుమారులను తీసుకెళ్లింది. వీరిలో దినేశ్(5) ఆడుకుంటూ వెళ్లి కళాశాలకు అనుకొని ఉన్న గెస్ట్‌హౌస్ స్విమ్మింగ్‌పూల్‌లో పడి మృతిచెందాడు. కొద్దిసేపటి తర్వాత స్వాతి కుమారుడిని వెతుక్కుంటూ వెళ్లగా స్విమ్మింగ్‌పూల్‌లో అపస్మారకస్థితిలో దినేశ్ కనిపించాడు. వెంటనే నలగండ్లలోని దవాఖానకు తరలించగా మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. గచ్చిబౌలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కూతురిని చంపి.. తండ్రి ఆత్మహత్య

- కుమార్తె ఆరోగ్య సమస్యలే కారణం?
- మృతుడు స్వర్ణకారుడు

మహబూబాబాద్ రూరల్ : కూతురికి విషమిచ్చి, తండ్రీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మహబూబాబాద్ శివారు మొగిలిచర్లలో జరిగింది. పోలీసులు, మృతుల కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మహబూబాబాద్ పట్టణం పాతబజారు శివాలయం సమీపంలో నివాసముంటున్న శివకుమార్(36)-రాధిక దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు కళావర్షిత(8) పోలియోతో బాధపడుతోంది. కళావర్షితను దవాఖానలో చూపిస్తానని చెప్పి శనివారం సాయంత్రం శివకుమార్ బైక్‌పై తీసుకెళ్లాడు. రాత్రి అయినా వారు తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన రాధిక, బంధువుల ఇండ్లు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఫలితం లేకుండాపోయింది. ఈ క్రమంలో మొగిలిచర్ల రోడ్డులో అనంతారం గేటు వద్ద ఓ వ్యవసాయ బావి వద్ద రెండు మృతదేహాలు కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. రూరల్ ఎస్సై పత్తిపాక జితేందర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. అతడి జేబులో లభించిన డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా మృతుడు శివకుమార్‌గా గుర్తించి, అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతదేహాల వద్ద ఓ బీరుసీసా, వాటర్ బాటిళ్లు, మజా బాటిల్‌తో పాటు స్వర్ణకారులు ఉపయోగించే సైనెడ్ ప్యాకెట్లు పడి ఉన్నాయి. పాపకు మజాలో, తాను బీరులో విషం కలుపుకుని తాగి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, శివకుమార్ నిత్యం తన కూతురు ఆరోగ్య పరిస్థితిని తలచుకుంటూ బాధపడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో మనస్థాపం చెందిన అతడు తన కూతురుకు విషమిచ్చి తానూ ఆత్మహత్య చేసుకుని ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు.

బాలికపై సామూహిక లైంగికదాడి

- ఆటోలో అడవిలోకి లాక్కెళ్లి బలత్కారం
- సుమారు 12మంది యువకుల పైశాచికత్వం
- వారం తర్వాత వెలుగులోకి ఘటన

పినపాక: కామాంధులు రెచ్చిపోయారు. పదిహేనేండ్ల బాలికపై సామూహికంగా లైంగిక దాడి చేశారు. సుమారు 12మంది 20గంటల పాటు ఆమెను నిర్బంధించి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారు. కాళ్లు పట్టుకుని రోదించినా మృగాల్లా ప్రవర్తించారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట పంచాయతీ పాండురంగాపురం గ్రామంలో జరుగగా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలిక కుటుంబీకుల వివరాల ప్రకారం.. పాండురంగాపురం గ్రామానికి చెందిన గిరిజన బాలిక ఈ నెల 11న తన పుట్టిన రోజును పురస్కరించుకొని స్నేహితులకు స్వీట్లు ఇచ్చేందుకు ఉదయం 10 గంటల ప్రాంతంలో గ్రామంలోని ఓ కిరాణా షాపు వద్దకు వెళ్లింది. షాపులో స్వీట్లు కొనుక్కుని తిరిగి వస్తుండగా, అమరవరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఆటోలో వచ్చి బలవంతంగా ఎక్కించుకుని సమీప అడవుల్లోకి తీసుకెళ్లి లైంగికదాడి చేశారు. అంతేగాక వారు ఫోన్ చేసి అక్కడికి కొంతమందిని పిలిపించి, వారితో కూడా లైంగిక దాడి చేయించారు. అక్కడ నుంచి బలవంతంగా మరో ప్రాంతానికి తీసుకెళ్లి, అక్కడ వీరితోపాటు మరికొందరు లైంగికదాడికి పాల్పడ్డారు. పొద్దుపోయిన తర్వాత అదే ఆటోలో అమరవరం గ్రామంలోకి తీసుకెళ్లి, రాత్రంతా ఆ ఇంట్లో ఆమెపై ఇదివరకు లైంగిక దాడికి పాల్పడిన వారితోపాటు మరికొందరు వచ్చి సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. స్పృహ కోల్పోయిన ఆ బాలిక తెల్లవారుజామున లేచి కొంత దూరం నడిచివెళ్లి అక్కడ నుంచి వాజేడు మండలంలోని తన అన్నయ్య వద్దకు వెళ్లింది. జరిగిన విషయాన్ని చెప్పడంతో అతను తనసోదరితో ఇంటికి వచ్చి విషయాన్ని తల్లికి చెప్పారు. 11వ తేదీ నుంచి బాలిక కనిపించకపోవడంతో ఆమె తల్లి ఈబయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సామూహిక లైంగిక దాడి జరిగిన విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు బాలిక తల్లి తెలిపింది. తన కూతురి జీవితాన్ని నాశనం చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ కన్నీరు పెట్టుకున్నది.



హైదరాబాద్‌లో మంత్రి పద్మారావు సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరుతున్న నార్తలాలాగూడ ముస్లింలు

టీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్: టీఆర్‌ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయి. శనివారం హైదరాబాద్ జిల్లా అడ్డగుట్ట డివిజన్ పరిధి నార్తలాలాగూడకు చెందిన ముస్లింలు మంత్రి పద్మారావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. కామారెడ్డి జిల్లాకేంద్రంలోని ఇల్చిపూర్ గ్రామానికి చెందిన 150 మంది కాంగ్రెస్ నాయకులు టీఆర్‌ఎస్‌లో చేరగా, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనగామ జిల్లా జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్‌లో కాంగ్రెస్‌కు చెందిన 40మంది ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరులో ఎర్రగుంటతండాకు చెందిన సీపీఐ (ఎంఎల్) కార్యకర్తలు 250మంది, బొద్దుగొండకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 15మంది ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలం అన్నాసాగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో తాటిపర్తి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 40 మంది ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు.



కామారెడ్డిలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

పాల్వంచలో ఎదురుకాల్పులు!?

కొత్తగూడెం క్రైం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉల్వనూరు అటవీ ప్రాంతంలో శనివారం ఎదురు కాల్పులు జరుగడంతో గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకి వెళితే.. పాల్వంచ మండలం ఉల్వనూరు అటవీ ప్రాంతంలో ఎన్డీ అజ్ఞాత దళ సభ్యులు సమావేశమైనట్టు పోలీసులకు సమాచారమందింది. దీంతో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు ఉల్వనూరు బంజార సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లారు. అక్కడ ఎన్డీ అజ్ఞాత దళ సభ్యులు పోలీసులకు తారస పడటడంతో ఇరువర్గాల వారు తుపాకులు ఎక్కుపెట్టుకున్నారు. ఎన్డీ వర్గీయులు ఒక్కసారిగా కాల్పులు జరుపడంతో పోలీసులు సైతం ఎదురు కాల్పులకు దిగినట్టు తెలిసింది. దీంతో ఎన్డీ అజ్ఞాత వర్గం అటవీలోకి పారిపోయినట్టు తెలిసింది. కాగా ఆ వర్గంలోంచి ఒక సభ్యుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. సంఘటన స్థలం నుంచి పోలీసులు మూడు ఆయుధాలను, కిట్ బ్యాగులు, సాహితీ నవలలను స్వాధీన పరుచుకున్నట్టు సమాచారం. ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు తావులేకుండా పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

డిగ్రీ ప్రశ్నపత్రం లీక్

నర్సాపూర్, నమస్తే తెలంగాణ : మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో బీకాం ఫైనలియర్ ప్రశ్నపత్రం లీకైంది. శనివారం బీకాం మూడో సంవత్సరం 'బిజినెస్‌లా' పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభంకాగా, 2.15 గంటలకు స్థానిక ఎల్లంకి డిగ్రీ కళాశాల సమీపంలోని ఓ బేకరీ వద్ద ఎల్లంకి కళాశాల కోడ్‌తో ఉన్న ప్రశ్నపత్రం లెక్చరర్ చేతికి చిక్కింది. వెంటనే ఆయన స్క్వాడ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్‌ను వివరణ కోరగా, ఇందులో కళాశాలకు ఎటువంటి సంబంధం లేదన్నారు.

సబ్సిడీ గొర్రెల పట్టివేత



సిరిసిల్ల క్రైం/సిరిసిల్ల రూరల్: మహారాష్ట్రకు తరలిస్తున్న 200 సబ్సిడీ గొర్రెలను శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. రెండు లారీలు, సబ్సిడీ గొర్రెలతోపాటు నలుగురు నిందితులను పట్టుకొని, తంగళ్లపల్లి ఠాణాలో అప్పగించామని టాస్క్‌ఫోర్స్ సీఐ బన్సీలాల్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచకు చెందిన కురేషి రహ్మాన్, చింతలఠాణాకు చెందిన మహ్మద్ అహ్మద్, అబ్దుల్ రజాక్, బోయినిపల్లి మండలం కొదురుపాకకు చెందిన మల్యాల బాలయ్యకు లబ్ధిదారులైన బాసమల్లేశం(చీర్లవంచ), గుడిసె దేవయ్య, ఏనుగుల ఎల్లయ్య(రహీంఖాన్‌పేట) విక్రయించారని, వీరిని కూడా విచారించి పోలీసులకు అప్పగించామని టాస్క్‌ఫోర్స్ సీఐ వెల్లడించారు.

జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.
zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi
హైదరాబాద్
ఆదివారం 18 మార్చి 2018
WWW. NTNEWS.COM





అన్నీ సమం.. అదే యుగాది పరమార్థం

సృష్ట్యాదియందు విష్ణుమూర్తి నాభి కమలం నుంచి బ్రహ్మదేవుడు ఉద్భవించాడు. అతని నాలుగు ముఖాల నుంచి నాలుగు వేదాలు ఉద్భవించాయి. బ్రహ్మదేవుడు విష్ణుమూర్తి ఆజ్ఞను అనుసరించి వేదాల్లో చెప్పబడిన విధంగా జగత్తును సృజించి కాలాన్ని కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం అను నాలుగు యుగాలుగా విభజించాడు. అందులో కృతయుగం 17,28,000 సంవత్సరాలు, త్రేతాయుగం 12,96,000, ద్వాపరయుగం 8,64,000 కలియుగం 4,32, 000. ప్రస్తుతం కలియుగం ఆరంభమై 5,118 సంవత్సరాలైంది. సనాతన హైందవ ధర్మం విశ్వంలో అతి ప్రాచీనమైనది. ఈ ధర్మానుసారం నేడు సృష్టి ఉత్పన్నమైన రోజు (యుగ-ఆది). కాలానికి దిశానిర్దేశం చేసే సూర్యచంద్రుల గమనాన్ని అనుసరించి తెలుగు సంవత్సరాది ప్రకారం ఈ యుగాది నాడే శ్రీ విళంబినామ సంవత్సరం ఆరంభం. వసంత ఋతువు ప్రారంభం.

ప్రజాపతి దేవతాతరంగాలు భూమిపై అధిక ప్రమాణంలో వస్తాయి.

కాలపురుషుడికి ప్రణామం

ఈ రోజు సూర్యోదయం పూర్వమే నిద్రలేచి కాల కృత్యాలు ముగించుకొని, అభ్యంగ స్నానమాచరించి, నూతన వస్త్రాలు ధరించి ఈ సంవత్సరమంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, పిల్లాపాపలతో నిత్య తృప్తులుగా ధర్మబద్ధమైన జీవితం గడుపాలని భగవంతుణ్ని - ఆ కాలపురుషుణ్ణి వేడుకోవాలి. సూర్యోదయం అయిన వెంటనే ఇంటి ముఖద్వారం బయట గుమ్మం ముందు (ఇంటి లోపలి నుంచి చూసేటప్పుడు) కుడి వైపునకు బ్రహ్మధ్వజం పీఠం నిలబెట్టాలి. తిరిగి సూర్యాస్తమయం సమయంలో దించాలి. సృష్టి కర్త బ్రహ్మ కాబట్టి బ్రహ్మధ్వజం అన్నారు.

పంచాంగ శ్రవణం

బ్రాహ్మణుని సమక్షంలో తమ సంవత్సరాది భవిష్యత్తుతో పాటు ప్రపంచ, దేశ, రాజకీయ ఆర్థిక కాలమాన పరిస్థితులన్నీ తెలుసుకోవాలన్న కుతూహలంతో పంచాంగశ్రవణం చేస్తారు. '' తిథిర్వారంచ నక్షత్రం యోగఃకరణమేవచ- పంచాంగమితి విఖ్యాతం లోకేయం కర్మసాధకః పాపం యోగాద్రోగ నివారణం కరణాత్కార్య సిద్ధిశ్చ పంచాంగఫలం త్విదం- కాల విత్కర్మకృద్ధీమాన్ దేవాతాగ్రహం లభ్యేత్!!'' అని శాస్త్ర వచనం. పంచాంగం అంటే అయిదు అంగములు (అవయవములు) కలిగినది. అంటే మనకు పంచేంద్రియాల లాగా కాలానికి అయిదు అవయవములు కలవు. అవి తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం. ఈ అయిదు కాల ఫలాన్ని వెల్లడిస్తాయి. కార్యాన్ని సాధింపదలచిన మానవులు వీటిని తెలుసుకోవాలి. తిథులలో నంద, భద్ర, జయ, రిక్త, పూర్ణ అను భేదాలు కలవు. పాడ్యమి లాంటి తిథులకు అగ్ని మొదలగువారు దేవతలు. ఈ భేదాలను తెలుసుకొని ఆయా తిథులయందు నిర్దుష్ట విధానంతో ప్రవర్తించడం వల్ల మానవులు సంపదను పొందగలరు.



సూర్యాది నవగ్రహాల ప్రభావంతో ఏర్పడిన వారాల గురించి తెలుసుకొని ప్రవర్తించడం వల్ల ఆయుష్షు పెరిగి కార్యసిద్ధి లభిస్తుంది. ఈవిధంగా తిథి, వారం మున్నగు కాలస్వరూప ఫలితాలను ముందుగా తెలుసుకొని ఆయాకర్మలను ఎప్పుడు చేయాలో వివేకంతో తెలుసుకొని చేస్తే దేవతల దయను పొందగలం. ఈరోజున పంచాంగశ్రవణం వలన మానవులకు శ్రేయస్సు, అభీష్ట సిద్ధి కలుగుతాయనడంలో ఏమాత్రం సందేహం లేదు.

నిత్య ధర్మం.. నిత్య వసంతం..

కేవలం కాలానుగుణంగా ప్రవర్తించడమే కాదు, ధర్మబద్ధమైన జీవితం గడిపినప్పుడే మనిషి జీవితంలో నిత్య వసంతం. ఒక వసంతఋతువు గురించి చెప్పాలంటే వాల్మీకి రామాయణంలో అరణ్యకాండ చదువాల్సిందే. '' పరోపకారం ఇదమ్ శరీరమ్'' అన్న విధంగా ప్రకృతిలో ప్రతి అణువూ మానవ మనుగడకు దోహదం చేశాయి. చిగురులు తిన్న కోయిలలు కమ్మగా పాడుతాయి. విచ్చుకున్న పూలమీద ఝుమ్మని నాదం చేస్తూ తుమ్మెదలు, రంగురంగుల సీతాకోక చిలుకలు అలవోకగా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మాదే అన్నట్టుగా తిరుగుతూ ప్రకృతిని శోభాయమానంగా చేస్తూ మనకు మానసికోల్లాసం కలుగజేస్తాయి. కాబట్టి అప్పుడప్పుడు ఇలాంటి పండుగలొచ్చినప్పుడైనా అలా పల్లెవాసాన్ని పలుకరించి మానవసంబంధాలను పదిలపరుచుకొనే ప్రయత్నం చేద్దాం.

ఆరోగ్యాన్నిచ్చే ఉగాది పచ్చడి

సనాతన సంస్కృతి, సంప్రదాయమంటే శ్రేయస్కరమైన, సంస్కారవంతమైన జీవన విధానం. ఇక ఆరోగ్యపరంగా చూస్తే ఉగాది పచ్చడి మధుర, ఆమ్ల, లవణ, కటు, కషాయ, తిక్త భేదాత్ తీపి, పులుపు, ఉప్పు, కారం, వగరు, చేదు సమపాళ్లలో సేవనం చేస్తాం. అంటే జీవితంలో ఏదీ అతి పనికిరాదు. మితమే హితం అని అర్థం. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాల్ని, కలిమి లేముల్ని సమానంగా తీసుకోవాలనే తత్వాన్ని బోధిస్తుంది ఉగాది పచ్చడి. మన శాస్త్రాల్లో ఈ పచ్చడిని నింబకుసుమ భక్షణం అని పేర్కొన్నారు. ఈరోజు పాడ్యమి మొదలు శ్రీరామ నవమి వరకునైనా వేప పువ్వు తినడం వల్ల కఫం పోయి వేసవి తాపం శమిస్తుంది. కొత్త బెల్లం శరీరంలో వేడిని తగ్గించి, జీర్ణ శక్తిని పెంచి, చెడు కాలుష్యం నుంచి మనల్ని కాపాడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, షడ్రసోపేతమైన ఉగాది పచ్చడి సేవనం వల్ల శరీరములో వాత, పిత్త, కఫ దోషాలను నివారించి ఆరోగ్యవంతుల్ని చేస్తుంది. ఆరోగ్యమే కదా మహాభాగ్యం.



విశిష్ట పండుగ

ఇంతటి వైశిష్ట్యం ఉన్నటువంటి యుగ-ఆదిని (ఆది అనగా మొదటి, తొలి అని అర్థం, కాలక్రమేణా ఉగాది అయ్యింది.) మనం పక్కనపెట్టి ఎటువంటి విశేషమూ, ఏ ప్రయోజనమూలేని పాశ్చాత్యులు రూపొందించిన కాలమానం ప్రకారం వెర్రి తలకెక్కించుకోవడం సమర్థనీయం కాదు. ''నచ వేదం సమం శాస్త్రం'' అని వేదోక్తి. వేదానికి మించి సమానమైన శాస్త్రం మరొకటి లేదు. ప్రతీ సంప్రదాయం వెనుక విజ్ఞానం దాగి ఉన్నది. మనది మనకు నచ్చదు. మన గురించి మనం చింతించం. పరధర్మాన్ని చింతిస్తాం. '' పెరట్లో చెట్టు వైద్యానికి పనికి రాదన్నట్టు'' ''పొరిగింటి పుల్ల కూరే రుచి'' అన్నట్టుగా కాకుండా సనాతన ధర్మాన్ని ఆచరిద్దాం. ఆదరిద్దాం. ఆనందిద్దాం.

సర్వేజనః సుఖినోభవంతు!


కుత్తుము తిరుమలరావు

తొలిరోజు ఎలా పూజించాలంటే?

ఇవాళ ఉగాది పర్వదినం కాబట్టి.. రాబోయే రోజుల్లో మంచి జరుగాలని పూజలు చేస్తుంటాం. ఈ కొత్త సంవత్సారాదిన ఎవరిని, ఎలా పూజించాలో తెలుసుకోండి!



వేకువజామునే లేచి తలకు నూనె పెట్టుకొని.. తల స్నానం చేయాలి. ప్రత్యేకించి ఉగాదిలాంటి పర్వదినాల్లో నూనెలో లక్ష్మీదేవి, నీటిలో గంగాదేవి కొలువై ఉంటారని ప్రతీతి. అందువల్ల నూనె రాసుకొని తలంటు స్నానం చేస్తే.. ఆ ఇద్దరి దేవతల అనుగ్రహం పొందుతారని విశ్వాసం. స్నానం పూర్తయ్యాక కొత్త వస్త్రాలు ధరించి, ఇల్లు శుభ్రం చేసుకొని, మామిడి తోరణాలు, పూజకు కావాల్సిన సామగ్రి సిద్ధం చేసుకోవాలి. గడుపకు పసుపు రాసి, బొట్టు పెట్టాలి. ఉగాది రోజున బ్రహ్మతో పాటు.. అధిష్టాన దేవతను పూజించాలి. ఉగాది ఏ వారం రోజున ప్రారంభమవుతుందో ఆ సంవత్సరానికి ఆ వారం గ్రహం రాజవుతాడు. ఇది విళంబి నామ సవంత్సరం కనుక.. 'ఓం విళంబి సంవత్సర దేవతాం సవిత్రే నమః' అని నమస్కారం చేసుకోవాలి. ఈ కొత్త సంవత్సారాది ఆదివారంతో ప్రారంభమైనది కాబట్టి ఈ సంవత్సరానికి రాజు సూర్యుడు. కాబట్టి సూర్యాష్టకం తదితర శ్లోకాలు చదువుతూ పూజలు చేయాలి. వీటితో పాటుగా ఇష్టదైవాన్ని కూడా పూజించుకోవచ్చు. పులుపు, చేదు, తీపి, కారం, వగరుతో చేసిన ఉగాది పచ్చడిని దేవునికి నివేదన ఇవ్వాలి. ఆ తర్వాత ఉగాది పచ్చడిని తింటే.. ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి.



“నా లక్ష్యం చాలా మామూలుది. ఈ విశ్వం అంటే ఏమిటి? ఇలా ఎందుకుంది? అసలు ఎందుకుంది? .. అంతే..!”

ఈ సువిశాల విశ్వంలో అణువంత కూడాలేని మన పాలపుంత.. అందులో పిసరంత కూడా లేని ఒక సౌరకుటుంబం. ఆ కుటుంబంలోని తొమ్మిది గ్రహాలలో ఒకటి... మనది.. భూమి. ఆ భూమ్మీద 600 కోట్లమంది మనుషులం. జీవులంటే మళ్లీ వేల కోట్లకు పోతుంది. రాత్రిపూట డాబాపై పడుకొని ఒకసారి పైకి చూస్తే.. కనిపించే వేలాది నక్షత్రాలు.. ఆలోచిస్తే..? ఈ నక్షత్రాలేంటీ, ఈ గ్రహాలేంటీ..సూర్యుడేంటీ, చంద్రుడేంటీ.. ఈ కోటానుకోట్ల గ్రహాలలో మన భూమి ఏంటీ.. దానిమీద మనమేంటీ అనుకుంటే కలిగే వైరాగ్యం.. ఈ వైరాగ్యాన్నే ఆసక్తిగా మార్చుకొని ఈ విశ్వం గుట్టు విప్పారు గెలీలియో, ఐన్‌స్టీన్ లాంటి మహా శాస్త్రవేత్తలు. సాధారణ మానవులుగా ఆకాశం గురించి కొంచెం ఆలోచిస్తేనే మనకు ఎక్కడికో వెళ్లిపోతున్న అనుభూతి కలుగుతుంది. అలాంటిది సమస్తశరీరం చచ్చుబడిపోయినా, భావాలే మాటలుగా, ఆలోచనలే అక్షరాలుగా కోటానుకోట్ల కాంతి సంవత్సరాల లోతుల్లోకి వెళ్లి మరీ విశ్వరహస్యాన్ని ఛేదంచిన మహాజ్ఞాని, మానవజాతి మొత్తానికి చిరస్మరణీయుడు, స్ఫూర్తిప్రదాత.. సమస్త విశ్వం వినమ్రంగా ప్రణామంచేసే స్థాయికి ఎదిగి, వైకల్యం శరీరానికే గానీ, మేధస్సుకు కాదని నిరూపించిన దార్శనికుడు, భౌతికశాస్త్రవేత్త, విశ్వజ్ఞుడు, రచయిత.. డాక్టర్ స్టీఫెన్ హాకింగ్.

మన కాలపు మరో బ్రహ్మ

బయోడేటా

పేరు	-	స్టీఫెన్ విలియమ్ హాకింగ్
తండ్రి	-	ఫ్రాంక్ హాకింగ్, వైద్యుడు.
తల్లి	-	ఇసబెల్ హాకింగ్.
పుట్టినరోజు	-	జనవరి8, 1942 (సరిగ్గా ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త గెలీలియో మరణించిన 300 యేండ్లకు)
ప్రదేశం	-	ఆక్స్‌ఫర్డ్, ఇంగ్లాండ్
చదువు	-	ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ(1962), కేంబ్రిడ్జి నుంచి పీహెచ్‌డీ (1966)
వివాహం	-	జేన్ వైల్డ్ (1965-91,విడాకులు), ఎలైన్ మేసన్ (1995-2006, విడాకులు)
పిల్లలు	-	తిమోతీ, లూసీ, రాబర్ట్ (మొదటి భార్య ద్వారా)

...✍ సీహెచ్ శ్రీనివాస్

ఒక తండ్రి, తన కొడుకును డాక్టర్‌ను చేయాలనుకున్నాడు. కానీ, ఆ పిల్లాడికి గణితం అంటే ఇష్టం. బళ్లో టీచర్లకు ఆ కుర్రాడంటే ఎనలేని ఇష్టం. ఎంతో మేధస్సు కలిగిన అతడిని జూనియర్ ఐన్‌స్టీన్ అని పిలిచేవారు. కాలేజీకి వెళ్లాల్సినప్పుడు తండ్రి బయాలజీ తీసుకోమన్నా వినలేదు. కానీ తనకిష్టమైన గణితం అక్కడ లేదు. అయినా భౌతికశాస్త్రాన్ని ఎన్నుకొని, తద్వారా గణితాన్ని కూడా సాధించడం మొదలుపెట్టాడు. ఈ రెండు సబ్జెక్టులే తర్వాతికాలంలో ఎన్నో సంక్లిష్టమైన విశ్వరహస్యాలను శోధించడానికి, సాధించడానికి ఉపయోగపడ్డాయి. ఆ బాలుడే విశ్వవేత్త ప్రొఫెసర్ స్టీఫెన్ విలియమ్స్ హాకింగ్.

21యేండ్ల వయసులోనే ‘అమియోట్రోఫిక్ లేటరల్ సిలోరిసిస్’ అనే కండరాల బలహీనత వ్యాధి సోకినా, హాకింగ్ పెద్దగా బాధపడలేదు. ఇంకో రెండుమూడేళ్ల కంటే ఎక్కువ బతుకలేవు అని డాక్టర్లు చెప్పినా, ఒక నవ్వు నవ్వి ఊరుకున్నాడు. ‘ఇది నాకు రాకుండా ఉండాల్సింది’ అని జీవితంలో ఒకేఒకసారి తన వ్యాధి గురించి వ్యాఖ్యానించాడు. వైద్యులు చెప్పిన ఆ రెండుమూడేళ్లను తన అచెంచల ఆత్మవిశ్వాసంతో, ఏదో సాధించాలన్న తపనతో 55ఏళ్లుగా మార్చాడు. 76ఏళ్ల పాటు బతికి వైద్యశాస్త్రానికి కూడా సవాల్ విసిరాడు.చక్రాలకుర్చీ నుంచే దిగ్దిగంతాలను జల్లెడ పట్టాడు.మాట పడిపోయినా, స్పీచ్ సింథసైజర్ సహాయంతో ఎంతోమంది యువశాస్త్రవేత్తలకు, విద్యార్థులకు స్ఫూర్తిప్రదాతగా నిలిచాడు.‘కాలం సంక్షిప్త చరిత్ర’ (a brief history of time) తో ప్రపంచంలోనే అతి పెద్ద చరిత్ర సృష్టించగలిగాడు.



అద్భుత మేధాశక్తి మెరిసిందప్పడే....

ఇరవయ్యో శతాబ్దపు గొప్ప భౌతిక శాస్త్రవేత్తల వరుసలో, కనీసం బతికున్న వారిలో కూడా హాకింగ్ పేరు ఉండదు లేదా కింద ఎక్కడో తారాట్లాడుతుంటుంది. అంతమాత్రాన, ఆయనను తక్కువగా అంచనా వేయలేం. నవీన భౌతికశాస్త్రంలో ఆయన ఉనికి అజరామరం. హాకింగ్ మేధస్సు నిజానికి నోబెల్ బహుమతికి పూర్తిగా అర్హమైనదే. ఐన్‌స్టీన్ సాధారణ సాపేక్ష సిద్ధాంతంతో మొదలైన హాకింగ్ జిజ్ఞాస, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తున్నప్పుడు ఊపందుకుంది. తన గైడ్ డెనిస్ షియామా నేతృత్వంలో కృష్ణబిలాలు, విశ్వం పుట్టుక గురించి ఆలోచించడం మొదలుపెట్టాడు. ఏక బిందువుగా మొదలై, విశ్వం క్రమంగా విస్తరించిందని అభిప్రాయపడ్డాడు. ఇప్పుడంటే ఈ వాదనకు బోలెడు సమర్థనలున్నాయిగానీ, అప్పట్లో ఈ విషయం తర్కబద్ధమైనదే. ఆయన భావన ప్రకారం, విశ్వోద్భవం అనేది బ్లాక్‌హోల్ లేదా కృష్ణబిలం పుట్టుకకు పూర్తి వ్యతిరేక పద్ధతిలో జరిగింది. 1970లో తన వాదనలతో పెన్‌రోజ్‌తో కలిసి ఒక పత్రం సమర్పించాడు. దాన్లో సాధారణ సాపేక్ష సిద్ధాంతం ప్రకారం విశ్వం పుట్టుక ఏకబిందుత్వం నుంచే అయ్యుండొచ్చని సూత్రీకరించాడు. అకస్మాత్తుగా ఒకరాత్రి వచ్చిన ఆలోచనలనుంచి ఆయన కృష్ణబిలాల ప్రవర్తనపై అనేక ఆవిష్కరణలు చేసాడు. బ్లాక్‌హోల్‌ను ఏదైనా సమీపిస్తే, ఇక దాన్నుంచి తప్పించుకోవడం అసాధ్యం. ఆఖరికి కాంతయినా సరే. ఇలా వచ్చిందాన్ని వచ్చినట్లు మింగేసే కృష్ణబిలం పరిమాణం క్రమంగా పెద్దగా మారే అవకాశముందిగానీ, కుంచించుకుపోవడం లేదా రెండుగా విడిపోవడం జరగదు. సరిగ్గా ఇక్కడే హాకింగ్‌లో ఒక యువశాస్త్రవేత్త లేవనెత్తిన సందేహం వల్ల, ఒక కణం కాంతికంటే వేగంగా ప్రయాణించగలిగితే బ్లాక్‌హోల్ భయంకర సరిహద్దును దాటి బయటపడొచ్చనే భావన మొలకెత్తింది. దాంతోనే కృష్ణబిలాలు కొంత రేడియేషన్‌ను, శక్తిని వెదజల్లుతాయని కనుగొన్నాడు. ఈ సూత్రం పేరే ‘ హాకింగ్స్ రేడియేషన్’. ఇలా క్రమేపి ఆవిరయ్యి, అంతర్ధానమవుతాయని హాకింగ్ సిద్ధాంతీకరించాడు. సాధారణ సాపేక్ష సిద్ధాంతాన్ని, అణుపరిమాణ సిద్ధాంతం (Quantum Theory)లను కలిపి చూస్తే విశ్వం జన్మ రహస్యాలు తెలుస్తాయని ఆయన విశ్వసించాడు. ఇదే సిద్ధాంతాన్ని ఐన్‌స్టీన్ కూడా రెండు దశాబ్దాలపాటు రుజువు చేయాలని ప్రయత్నించినా సాధ్యంకాలేదు.



కృత్రిమ మేధ

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లేదా కృత్రిమ మేధ వల్ల మానవజాతి మనుగడ ప్రమాదంలో పడే అవకాశముందని హాకింగ్ హెచ్చరించాడు. ప్రస్తుతం కృత్రిమమేధ ఉన్న స్థాయి పరవాలేదని, కానీ అది ఇంకా అభివృద్ధి సాధించి, మానవులతో సమానంగా లేదా ఇంకా ఎక్కువగా ఆలోచించగలిగితే మాత్రం జరుగబోయే విపరీత పరిణామాలు భయంకరంగా ఉంటాయని ఆయన ఆందోళన వెలిబుచ్చాడు. అది తనంతటతానే వృద్ధి చెంది, శరవేగంతో తననుతాను మార్చుకుంటుందని, తర్వాత ఎంతమాత్రం మానవుల నియంత్రణలో ఉండబోదని హాకింగ్ కుండబద్దలు కొట్టాడు.





విచిత్రమైన వ్యక్తిగతం..

1965లో హాకింగ్ తన కళాశాల విద్యార్థిని అయిన జేన్ వైల్డ్‌ను ప్రేమించి పెళ్లాడాడు. నిజానికి ఎంతోమంది స్నేహితులు వద్దన్నా, ఆమె అతన్ని ప్రేమించింది. అప్పుడే హాకింగ్‌కు ఈ వ్యాధి నిర్ధారణ జరిగింది. అయినా వాళ్లు ఒక్కటయ్యారు. ముగ్గురు పిల్లలకు తల్లిదండ్రులయ్యారు.1985లో తీవ్రమైన ఇన్ఫెక్షన్ సోకి, మరణం అంచులదాకా వెళ్లొచ్చాడు. అప్పుడు చేసిన ఆపరేషన్ వల్ల అతని గొంతు శాశ్వతంగా మూగబోయింది. 1991లో ఈ జంట విడాకులు తీసుకున్నారు. తన పుస్తకం ‘ Travelling to Infinity: My Life With Stephen’ లో ‘భరించలేని అహం ఉన్న బాలుడు’గా తన భర్తను జేన్ అభివర్ణించింది. నాలుగు సంవత్సరాల తర్వాత తన వద్ద దివారాత్రులు నర్సుగా పనిచేసిన ఎలాన్ మేసన్‌ను వివాహమాడాడు హాకింగ్. అయితే ఎలాన్‌పై ఆయన విద్యార్థులు, శిష్యులు తీవ్రమైన ఆరోపణలు చేసి, చివరకు పోలీస్ కంప్లయింట్ కూడా ఇచ్చారు. హాకింగ్ భయంకరమైన గృహహింసకు గురవుతున్నాడనీ, భార్య ఆయనను తీవ్రంగా హింసిస్తున్నదనీ, భౌతికంగా కూడా దాడిచేస్తున్నదని కూడా పోలీసులకు చెప్పారు. దాంతో విచారణ ప్రారంభించిన పోలీసులు, హాకింగ్ జోక్యంతో చివరకు కేసును కొట్టివేశారు. అయితే ఎక్కడా తాను దాడులకు గురికాలేదని మాత్రం చెప్పలేదు. దాంతో ఈ పెళ్లికూడా 11 యేండ్లకు పెటాకులైంది. తన మొదటిభార్య పిల్లలతో బంధాన్ని మాత్రం కొనసాగిస్తూనే ఉన్న హాకింగ్, కూతురు లూసీతో కలిసి పిల్లలకోసం ఒక సైన్స్‌ఫిక్షన్ నవల రాశాడు.



హాకింగ్ నిశ్చితాభిప్రా యాలు

మానవజాతి మనుగడ, మానవుల దీర్ఘకాలిక భవిష్యత్తు అంతరిక్షంలోనే ఉందని హాకింగ్ అభిప్రాయపడ్డాడు. రాబోయే కాలంలో భూమ్మీద సంభవించబోయే విపరీత పరిణామాలను మానవజాతి ఎంతమాత్రం ఆపలేదనీ, మన మనుగడ తరాలకొద్దీ సాగాలంటే, ఒక్క ఈ భూమిని నమ్ముకుంటే సరిపోదని, సాధ్యమైనంత త్వరగా నివాస యోగ్యంగా ఉన్న మరో గ్రహాన్ని కనుగొని, అక్కడికి కూడా విస్తరించాలని ఆయన శాస్త్రజ్ఞులకు, దేశాధినేతలకు సూచించాడు.


గ్రహాంతరజీవులు



ఈ విశాలవిశ్వంలోని కోటానుకోట్ల పాలపుంతలు, గ్రహాలు, నక్షత్రాల్లో మన భూమి అణుమాత్రం. అటువంటప్పుడు వేరే చోట వేరే రకమైన జీవజాతి ఉండి ఉండేందుకు కచ్చితంగా అవకాశం ఉందని స్టీఫెన్ హాకింగ్ 2010లో డిస్కవరీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు. వాళ్లతో మన తొలి కలయికే మనకు ప్రమాదం తెచ్చిపెట్టేటట్లుంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. ఒకవేళ గ్రహాంతరజీవులు భూమిపైకి వస్తే, కొలంబస్ మొదటిసారిగా అమెరికాను కనుగొన్నప్పుడు అక్కడి స్థానిక అమెరికన్లు బాధపడ్డట్లు మనం బాధపడాల్సి ఉంటుందని హాకింగ్ తెలిపాడు. ఒకవేళ గ్రహాంతరజీవులు ఉండి ఉంటే, వాళ్లు మేధస్సులో కచ్చితంగా మనకంటే ఎంతో ముందుంటారని, అటువంటి ఉన్నతజాతి సంచారజాతులుగా మారి, వారు చేరగలిగే గ్రహాలను నివాసకాలనీలుగా మార్చుకునే ప్రమాదముందని హెచ్చరించాడు. ఏ గ్రహంపైనైనా జీవం ఉద్భవించాలంటే కావాల్సిన ప్రధాన వనరు నీరు. ఇప్పటికే మన సౌర కుటుంబంలోని గ్రహాల్లోనే నీరు ఘనీభవించి ఉందని పరిశోధనలు తెలుపుతున్నాయి. అలాంటప్పుడు ఇన్ని కోట్ల పాలపుంతల్లో, లెక్కకు మిక్కిలి గ్రహాల్లో ఎన్నో చోట్ల జీవజాలం ఉండొచ్చు. మనకంటే సమున్నత మేధస్సుతో వారు సులభంగా గ్రహాంతరయానం చేయగలిగే, ఆఖరికి బ్లాక్‌హోల్‌లో నుంచి ప్రయాణించే సామర్థ్యం కూడా వారి దగ్గర ఉండే అవకాశముందని హాకింగ్ అభిప్రాయం. అటువంటప్పుడు వాళ్లకు మన ఉనికిని తెలియజెప్పే ప్రయత్నం చేయకపోవడమే మంచిదని ఆయన ఉద్బోధించాడు.

అయితే ఆశ్చర్యకరంగా 2015లో, గ్రహాంతరజీవులను కనుగొనడానికి దాదాపు 100మిలియన్ డాలర్ల నిధితో ప్రారంభమైన ‘బ్రేక్‌థ్రూ లిసెన్’ కార్యక్రమానికి హాకింగ్ తన మద్దతును తెలిపాడు. ‘అవును. భూమికి ఆవల జీవజాలం ఉందా అన్న ప్రశ్నకు జవాబు కనుగొనడానికి ఇప్పుడు సమయం ఆసన్నమైంది’ అని తన ప్రారంభ సందేశంలో స్పష్టం చేశాడు. ఆ కార్యక్రమం భూమి దరిదాపుల్లో ఉన్న సుమారు 10లక్షల నక్షత్రాలను, వంద పాలపుంతలను రేడియో తరంగాలు, గోచరకాంతి పరిశీలనల ద్వారా విశ్లేషిస్తుంది.

ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్ - కాలం సంక్షిప్త కథ



★ Reddy/ NZB/ MBBS/ M.D (Paa)/ 28/ 5'9"/ 25 Cr * Cont K.C.Reddy - mar - Bureau - Hyd. Ph: 9849321309/9347807015

★ Reddy/ NLG/ B.Tech/ MS/ H1/ Very - Smart/ 27/ 5'10"/ 6Cr (Prop) 120K. * Cont K.C.Reddy - mar - Bureau - Hyd. Ph: 9849321309/9347807015

★ Reddy/ MNGR/ B.Tech/ MS/ Job - Hyd/ 31/ 5'8"/ 80 Cr * Cont K.C.Reddy - mar - Bureau - Hyd. Ph: 9849321309/9347807015

★ Reddy/ (Hyd) B.Tech/ MS/ UK/ 33/ 5'5"/ 5L/M/ UK -Citizen/ 20 Cr - Prop - Hyd. Cont K.C.Reddy - mar - Bureau - Hyd. Ph: 9849321309/9347807015

★ Reddy/ (Christian) B.Tech/ MS. Now in Business - Hyd/ 27/ 5'11"/ 15 Cr - Prop - Hyd * Cont K.C.Reddy - mar - Bureau - Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

★Reddy/ B.Tech/MS Most beautiful/ 25/5'6"/50Cr/ Need - India Well Settled *Cont : K.C. Reddy -Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015.

★Reddy/ Rich/ Beautiful/ B.Tech/ 24/ 5'3"/ 50Cr *26/ 5'3 1/2/ 40Cr *30/5'2 1/2/ 100Cr *27/ 5'3"/ 40Cr *28/5'6"/ 100Cr *Cont : K.C. Reddy -Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ MS/ H1/ USA/ 26/5'3"/ 50Cr *26/5'7"/ 30Cr *26/5'3"/ 40Cr *Cont : K.C. Reddy -Mar-Bureau-B.Hills-Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ IIT/ BITS/ USA *30/ 5'5"/ 200K/ *29/ 5'4"/200K *28/5'4" *26/5'7" *27/ 5'2"/ 110K *27/5'5" *Cont : K.C. Reddy - Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ MBBS/ PG *22/ 5'5"/ 30Cr *MD (Radiology)/ 26/ 5'5"/ 10Cr * DER/ 27/ 5'5"/5Cr gynec/ 29/ 5'4" *Cont : K.C. Reddy -Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ MBBS/ Res- Doc-USA *26/ 5'7"/ 50Cr *29/5'5" *28/5'6'/ 26/5'5"/100Cr *Cont : K.C. Reddy -Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ Divercee/ most beautiful/ Rich/ B.Tech/ 28/5'6"/ 25Cr* 31/5'2 1/2/10Cr*Cont : K.C. Reddy - Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ (Catholic) most Beautiful/ B.Tech/ SWE/ Hyd/ 45K/M/ 29/5'7"/ *B.Tech/ 24/5'7"/ 25Cr *Cont : K.C. Reddy -Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ MBA/ Own/ Business/ Hyd/Most beautiful/ 28/5'3"/ 20Cr *Cont : K.C. Reddy -Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ B.Sc, MBA/ Most beautiful/ 28/5'3"/ 40Cr/ royal Family/ *Cont : K.C. Reddy -Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015.

★ Reddy/WGL/ B.Tech/ MS/ USA/ 26/ 5'5"/ 5Cr *WGL/ MBBS/ MD (PATHOLOGY) 28/5'5" *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/NLG/ B.Tech/ (IIT)/ SWE/ Hyd/ *WGL/B.Tech/ MBA/ SWE/ 26/5'9"/ 1Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/NLG/ BE (BITS) MBA (XLRI) SWE/ 25/5'8"/4Cr * R.R.Dist/ BE/ MS/ H1/ USA/ 26/5'4"/ 3Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/NLG/ B.Tech/ MS/ H1/ USA/ 27/5'5"/ 25Cr *MNGR/ MS/ H1/ USA/ 28/5'4"/ 30Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(NLG)/ B.Tech/ MS/ H1/ USA/ 27/5'6"/ 5Cr *H1/ USA/ 27/5'2"/ 20Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(NLG)/ BE (BITS) MS/ H1/ USA/ 27/ 5'2"/ 110K/ 5Cr *B.Tech (CBITE) SWE-Hyd/ 27/ 5'5"/ 20Cr *Cont: K.C. Reddy- Mar-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/MNGR/ MBBS/ 28/5'7" /50Cr* H1/ USA/ 27/5'6"/ 4Cr *R.R.Dist/ B.Tech/ MBA/ 28/5'7"/ 50Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(WGL)/ Australia PR/ BE/ MS/ 31/ 5'7"/ *WGR/MS/ H1/ USA/ 29/5'5"/ 2Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/WGL/ MBBS/ 24/5'6"/ 2Cr *MBNG/ MBA/ 28/5'3"/ 20Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

★ Reddy/(Medchal) B.Tech/ MS/ H1/ USA/ 25/5'4"/ 2Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.

నోవార్టిస్ ఇండియా ఎండీ రాజీనామా



న్యూఢిల్లీ, మార్చి 17: ప్రముఖ ఫార్మా సంస్థ నోవార్టిస్ ఇండియా వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జావెద్ జియా తన పదవికి రాజీనామా చేశారు. మే 31, 2018 నుంచి ఈ రాజీనామా అమలులోకి రానున్నట్లు కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. జావెద్ స్థానంలో నూతన వ్యక్తిని ఎంపిక చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది సంస్థ. ప్రస్తుతం భారత్‌లో సంస్థ బొక్కలు, నొప్పులు, కాల్షియం, న్యూరోసైన్స్, జనరిక్‌కు సంబంధించిన ఔషధాలను విక్రయిస్తున్నది.

పీఎన్‌బీ స్కాంలో 11 మంది జ్యుడిషియల్ కస్టడీకి తరలింపు

ముంబై, మార్చి 17: పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) కుంభకోణంలో అరెస్టయిన 11 మంది నిందితులను ఈ నెల 28వ తేదీ వరకూ జ్యుడిషియల్ కస్టడీకి తరలిస్తున్నట్లు ముంబైలోని సీబీఐ ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో కీలక నిందితులైన గోకుల్‌నాథ్ షెట్టి (పీఎన్‌బీ మాజీ డిప్యూటీ జీఎం), మనోజ్ ఖరత్ (పీఎన్‌బీ సింగిల్ విండో ఆపరేటర్), హేమంత్ భట్ (ప్రధాన నిందితుడైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ కంపెనీ అధీకృత సంతకందారు), బెచ్చూ తివారీ (అప్పటి పీఎన్‌బీ ఫోరెక్స్ విభాగ చీఫ్ మేనేజర్)తో పాటు యశ్వంత్ జోషి (పీఎన్‌బీ ఫోరెక్స్ విభాగ స్కేల్-2 మేనేజర్), ప్రఫుల్ సావంత్ (ఎగుమతుల సెక్షన్‌లో స్కేల్-1 ఆఫీసర్), మనీష్ బొసామియా (నీరవ్ మోదీ ఆధీనంలోని ఫైర్‌స్టార్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో ఆపరేషన్స్ విభాగ మాజీ ఏజీఎం), మితేన్ పాండ్య (ఫైర్‌స్టార్ ఫైనాన్షియల్ మేనేజర్), సంజయ్ రాంబియా (ఫైర్‌స్టార్ ఆడిటర్), అనియత్ శివరామన్ నాయర్ (గీతాంజలి గ్రూపునకు చెందిన గిలీ ఇండియా సంస్థ డైరెక్టర్), విపుల్ చైతాలియా (గీతాంజలి గ్రూపు బ్యాంకింగ్ ఆపరేషన్స్ వైస్‌ప్రెసిడెంట్)లను శనివారం సీబీఐ కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరందరినీ జ్యుడిషియల్ కస్టడీకి తరలించాలని కోర్టు ఆదేశించింది.



శనివారం హైటెక్ సిటీలో నిర్వహించిన ఆక్వా ఎక్స్‌పోలో ఖమ్మం జిల్లా మత్స్యకారుడిని సన్మానిస్తున్న మంత్రులు ఈటల రాజేందర్, తలసాని. చిత్రంలో కమిషనర్ స్వర్ణ, వేణు, రామచంద్రరాజు తదితరులు

చెరువులపై మత్స్యకారులకు హక్కులు

మేమే కల్పించాం

ఎన్‌సీడీసీ నుంచి మత్స్యకారులకు, గొల్లకురుమలకు రుణాలిప్పించిన ఘనత టీఆర్ఎస్ పభుత్వానిదే

ఆక్వాఎక్స్ ఇండియా - 2018 ముగింపు సమావేశంలో మంత్రులు ఈటల, తలసాని

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: చెరువులపై గ్రామపంచాయతీల అధికారాలను తొలగించి మత్స్యకారులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సమైక్య రాష్ట్రంలో రాష్ట్ర మత్స్యకార సొసైటీలపై అప్పటి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చూపించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో మత్స్యకార సొసైటీల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించే సమయంలో వివక్ష చూపించారని, ఆ వివక్ష నుంచి నేర్చుకున్న పాఠాల ఫలితమే ...తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులకు చేప పిల్లల విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలనే నిర్ణయానికి నాంది అని ఈటల పేర్కొన్నారు. హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం, మత్స్యశాఖ సహకారంతో సొసైటీ ఫర్ ఇండియన్ ఫిషరీస్, ఆక్వాకల్చర్ -ఎస్ఐఎఫ్ఏ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ఆక్వాక్స్ ఇండియా పేరిట జరిగిన అంతర్జాతీయ ప్రదర్శన, సదస్సు- 2018 ముగింపు కార్యక్రమానికి పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌తో కలిసి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ... వచ్చే ఏడాది నుంచి 100 శాతం చెరువుల విస్తీర్ణం ఆధారంగా పూర్తిస్థాయిలో చేపపిల్లలను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రంలోని మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి చెప్పారు. ప్రతి సంవత్సరం జూలై, అగస్టు మాసాలలోనే చెరువుల్లో చేపలు వదిలేలా ప్రభుత్వం చర్యలను తీసుకుంటుందన్నారు. మత్స్యకారులు ఐక్యంగా ఉండాలని, లౌక్యంగా వ్యవహరించాలని సూచించారు. గత ప్రభుత్వాల మాదిరిగా చెప్పేదొకటి,...చేసేదొకటి కాదని...ఏది చెప్పితే అదే చేసి చూపిస్తామన్నారు. అప్పుచేసి పప్పు కూడు అన్న చందంగా తాజా రాష్ట్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు ఉన్నాయంటూ విపక్షాలు విమర్శించడం మంత్రి మండిపడ్డారు. అప్పులు చేసి మత్స్యరంగం బలోపేతం, గొర్రె పిల్లల పంపిణీ, మాంసం ఉత్పత్తి, పేద ఆడపిల్లల కోసం కళ్యాణలక్ష్మీ, గ్రామీణ ప్రాంతాల్లో తారు రోడ్లు వేయడం, రైతుల సౌకర్యార్థం...24 గంటల విద్యుత్ సరఫరా చేయడం తప్పా అని విపక్షాలను ప్రశ్నించారు. 70 ఏళ్లుగా బిక్షగాళ్లుగా తెలంగాణ ప్రజలను చూస్తున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందని ఉద్ఘాటించారు. కొట్లాడిన కుటుంబాలు, గ్రామాలు బాగుపడలేదని...ఆ విషయాన్ని గుర్తించి ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రపంచానికి వాటర్‌షెడ్ టెక్నాలజీని అందించినది తెలంగాణ రాష్ట్రానిదన్నారు. రాష్ట్రంలో చేపట్టే నూతన ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయితే తెలంగాణలో చేపల పెంపకానికి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని ఈటల అన్నారు. అంతకుముందు తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ.. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నడానికి గతంలో తీసుకున్న చర్యలే సూచికమని, ఇప్పటి వరకు 73 కోట్ల చేపపిల్లలను సరఫరా చేయడం జరిగిందని, వచ్చే ఏడాది మరో 80 కోట్లను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి 12 దేశాల నుంచి 25 వేల మంది హాజరైనట్లు చెప్పారు. పథకాల లబ్ధి అందకపోతే కొట్లాడాలన్నారు. అన్ని రకాలుగా మత్స్యకారుల కుటుంబాలకు సహకరిస్తున్న రాష్ట ప్రభుత్వానికి అండగా ఉండాలని మంత్రి తలసాని కోరారు. చేపల పెంపకానికి అవసరమైన మౌలిక వసతులు కల్గిన రెండవ నగరం హైదరాబాద్ ఉన్నదని సీఫా అధ్యక్షుడు రామచంద్రరాజు చెప్పారు.



ప్రముఖ విద్యా రంగ సంస్థ ఇక్ఫాయ్ గ్రూప్.. స్పాన్సర్ చేసిన 'ఇండియాటుడే కాఫీ బుక్'ను ప్రఖ్యాత సినీనటుడు కమల్‌హాసన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ కూడా పాల్గొన్నట్లు ఇక్ఫాయ్ గ్రూప్ బ్రాండింగ్ డైరెక్టర్ సుధాకర రావు తెలిపారు.

మొండి బకాయిలపై గురి

- అంతర్గత ఆడిట్‌ల సంఖ్య పెంచాలని పీఎన్‌బీ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 17: భారీ కుంభకోణంతో కుదేలైన పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) ఇప్పుడు తమ సంస్థాగత లోపాలను చక్కదిద్దుకోవడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా అంతర్గత ఆడిట్‌ల సంఖ్యను పెంచడంతో పాటు మొండి బకాయిల వసూలుపై మరింత దృష్టి కేంద్రీకరించాలని ఆ బ్యాంకు నిశ్చయించుకున్నది. పీఎన్‌బీ శుక్రవారం తమ ఉన్నతాధికారులతో నిర్వహించిన అసాధారణ సమావేశం (ఈజీఎం)లో ఈ మేరకు నిర్ణయాలను తీసుకున్నది. రీక్యాపిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా ప్రిఫరెన్షియల్ షేర్ల ద్వారా ప్రభుత్వానికి ఇచ్చే వాటాను ఆమోదించేందుకు పీఎన్‌బీ ఈ సమావేశాన్ని నిర్వహించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017-18)లో కేంద్ర ప్రభుత్వం రీక్యాపిటలైజేషన్ బాండ్ల ద్వారా పీఎన్‌బీకి రూ.5,470 కోట్ల పెట్టుబడులను సమకూర్చనున్న విషయం తెలిసిందే. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత పీఎన్‌బీలో ప్రభుత్వ వాటా 57.1 శాతం నుంచి 62.2 శాతానికి పెరుగుతుంది. వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఆయన మామ మెహుల్ చోక్సీ భారీ కుంభకోణానికి పాల్పడటంతో పీఎన్‌బీ దాదాపు రూ.13,600 కోట్లు నష్టపోయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో 'నిజమైన' అండర్‌టేకింగ్ లెటర్లను (ఎల్‌వోయూలను) తమ బ్యాంకు తప్పకుండా గౌరవిస్తుందని ఈజీఎంలో పీఎన్‌బీ యాజమాన్యం పునరుద్ఘాటించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన రుణాల చెల్లింపు విషయమై పీఎన్‌బీకి, ఇతర భారతీయ బ్యాంకులకు మధ్య వివాదం తలెత్తింది. కేంద్ర సంస్థల దర్యాప్తును ఆధారంగా చేసుకుని రూ.12,900 కోట్ల రుణాలకు సంబంధించిన ఎల్‌వోయూలను గౌరవిస్తామని పీఎన్‌బీ చెబుతుండగా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జారీచేసిన ఎల్‌వోయూల ఆధారంగానే నీరవ్, చోక్సీలకు తాము రుణాలిచ్చామని, ఈ ఎల్‌వోయూలన్నింటినీ పీఎన్‌బీయే జారీసినందున ఆ ఎల్‌వోయూలకు సంబంధించిన పూర్తి మొత్తాన్ని పీఎన్‌బీయే తమకు చెల్లించాలని ఇతర బ్యాంకులు డిమాండ్ చేస్తున్నాయి. దీంతో ఈ కుంభకోణంపై పీఎన్‌బీ తమ భాగస్వాముల నుంచి అభిప్రాయాలను స్వీకరించి, అంతర్గత లోపాలను సరిదిద్దుకునేందుకు బహుముఖ వ్యూహాన్ని రూపొందించుకున్నది. ఈ వ్యూహంలో భాగంగా ఇకమీదట అంతర్గత ఆడిట్‌ల సంఖ్యను పెంపొందించడంతో పాటు అవసరమైనప్పుడు వెలుపలి ఆడిటర్ల సేవలను సైతం ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్లు పీఎన్‌బీ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అలాగే మొండి బకాయిల వసూలుపై మరింత దృష్టి సారించాలని నిశ్చయించుకున్నట్లు ఆ బ్యాంకు వెల్లడించింది.

సెమీస్‌తోనే సరి

యమగుచి చేతిలో ఓడిన సింధు



బర్మింగ్‌హామ్: సుదీర్ఘ ర్యాలీలు.. నెట్ వద్ద డ్రాప్ షాట్లు, క్రాస్ కోర్టు విన్నర్లు.. బేస్‌లైన్ స్మాష్‌లు.. చివరి పాయింట్ వరకు ఉత్కంఠ తీసుకొచ్చిన మ్యాచ్‌లో తెలుగమ్మాయి పూసర్ల వెంకట సింధు సంచలనం చేయలేకపోయింది. ఆరంభంలో అత్యద్భుతంగా ఆడినా.. చివర్లో ఒత్తిడికి తలొగ్గి తృటిలో మ్యాచ్‌ను జారవిడుచుకుంది. ఫలితంగా ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో సింధు ప్రస్థానం సెమీస్‌తోనే ముగిసింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ అకానే యమగుచి (జపాన్) 19-21, 21-19, 21-18తో ప్రపంచ మూడో ర్యాంకర్ సింధుపై గెలిచి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. గతంలో ఐదుసార్లు క్వార్టర్‌ఫైనల్ అడ్డంకిని దాటలేకపోయిన సింధు.. ఈసారి మాత్రం కాస్త మెరుగైన ప్రదర్శనే చేసింది. గంటా 19 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో.. ఇద్దరు క్రీడాకారిణులు హోరాహోరీగా తలపడ్డారు. తొలి గేమ్‌లో సూపర్ షాట్లతో అలరించిన భారత ప్లేయర్ 6-0తో గేమ్‌ను మొదలుపెట్టి.. చకచకా పాయింట్లు నెగ్గింది. దీంతో 17-12 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ దశలో జపాన్ ప్లేయర్ కాస్త వ్యూహాత్మకంగా స్పందిస్తూ ఒక్కో పాయింట్‌తో 17-17తో స్కోరు సమం చేసింది. అయినప్పటికీ సింధు బలమైన స్మాష్‌లతో 19-17, 20-18తో ముందుకెళ్తూ గేమ్‌ను చేజిక్కించుకుంది. ఇక రెండో గేమ్ ఆరంభం నుంచే యమగుచి దూకుడుగా ఆడింది. అనవసర తప్పిదాలు చేసినా కీలక సమయంలో సర్వీస్‌లు, నెట్ వద్ద డ్రాప్ షాట్లతో సింధును కట్టడి చేసింది. అయినప్పటికీ 15-13 స్కోరు వద్ద యమగుచి వరుసగా 4 పాయింట్లు నెగ్గితే సింధు 2 పాయింట్లకే పరిమితమైంది. చివరకు 18-20 వద్ద సింధు కొట్టిన స్మాష్ బయటకు పోవడంతో గేమ్ జపాన్ అమ్మాయి సొంతమైంది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో సింధు సంయమనంతో ఆడుతూ 8-6, 10-7, 11-7తో విరామానికి వెళ్లింది. ఎండ్‌లు మారిన తర్వాత కూడా జోరు చూపెడుతూ 13-7తో ముందుకెళ్లినా.. అత్యుత్సాహంతో వరుసగా 4 పాయింట్లు చేజార్చుకుంది. చివరకు యమగుచి 14-14తో స్కోరు సమం చేసింది. ఇక్కడి నుంచి ఇరువురు పాయింట్ల కోసం తీవ్రంగా పోరాడటంతో 15-15, 16-16, 17-17, 18-18తో నిలిచారు. ఈ దశలో యమగుచి కొట్టిన బేస్‌లైన్ షాట్‌ను సింధు చాలెంజ్ చేసినా ఫలితం లేకపోయింది. వెంటనే రెండు పాయింట్లు కొట్టిన జపాన్ ప్లేయర్ చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది.

షకీబ్, నురుల్‌కు జరిమానా





షకీబల్

కొలంబో: బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబల్, నురుల్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. శుక్రవారం శ్రీలంకతో మ్యాచ్ సందర్భంగా షకీబల్, నురుల్ వ్యవహరించిన తీరును ఐసీసీ సీరియస్‌గా తీసుకుంది. ఆటగాళ్ల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఒక్కొక్కరి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానాతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ విధిస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది. విధించిన జరిమానాలకు షకీబ్, నురుల్ సమ్మతించినట్లు ఐసీసీ మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ శనివారం పేర్కొన్నాడు. మరోవైపు ప్రజంటేషన్ కార్యక్రమం తర్వాత స్టేడియంలోని డ్రెస్సింగ్‌రూమ్ అద్దాలు పగిలిపోవడం ఒకింత ఉద్రిక్తతకు దారితీసింది. వెంటనే రంగంలోకి దిగిన మ్యాచ్ రిఫరీ బ్రాడ్ ఘటనకు దారితీసిన కారణాలు ఆరాతీశాడు. సీసీటీవి ఫుటేజీతో పాటు ప్రత్యక్ష సాక్షుల విచారణలో గనుక అద్దాలు పగులగొట్టింది బంగ్లా క్రికెటర్ అని తేలితే ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

కప్ కోసం కసిగా..

ఆత్మవిశ్వాసంతో భారత్
జోరుమీదున్న బంగ్లాదేశ్
టీ20 సిరీస్ ఫైనల్ నేడు

భారత్, బంగ్లాదేశ్ ఆఖరి సమరానికి సిద్ధమయ్యాయి. ఆకలి గొన్న పులిలా కప్‌ను కసిగా వేటాడేందుకు ఎదురుచూస్తున్నాయి. అనిశ్చితికి మారుపేరైనా పొట్టి ఫార్మాట్‌లో పైచేయి సాధించేందుకు పక్కా ప్రణాళికను ఎంచుకున్నాయి. కొడితే కప్ కొట్టాలన్న కాంక్షతో రగులుతున్న ఇరు జట్లు కత్తులు దూసుకుంటున్నాయి. హ్యాట్రిక్ విజయాలు ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో భారత్ ఉంటే..ఆతిథ్య శ్రీలంకను మట్టికరిపిస్తూ ఫైనల్ పోరులో నిలిచిన జోరులో బంగ్లా ఉంది. ఈ నేపథ్యంలో భారత్, బంగ్లా సమరం అభిమానులను అలరించనుంది.



రాత్రి: 7 నుంచి డీస్పోర్ట్‌లో

కొలంబో: శ్రీలంక 70వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని జరుగుతున్న నిదహాస్ ముక్కోణపు టీ20 టోర్నీ చివరి అంకానికి చేరుకుంది. ఆదివారం భారత్, బంగ్లాదేశ్ మధ్య ఫైనల్ పోరు జరుగనుంది. లంక చేతిలో తొలిమ్యాచ్‌లో ఓటమి మినహాయిస్తే వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయాలతో రోహిత్‌శర్మ సారథ్యంలోని టీమ్‌ఇండియా తుదిపోరులో నిలిచింది. మరోవైపు అందరి అంచనాలను తలకిందులు చేస్తూ లంకను రెండుసార్లు మట్టికరిపించిన బంగ్లా టైగర్స్ కప్ వేటలోకి దూసుకొచ్చారు. భవిష్యత్ పర్యటనలను దృష్టిలో పెట్టుకుని కోహ్లీ, ధోనీ, భువనేశ్వర్, బుమ్రా లాంటి సీనియర్లకు విశ్రాంతినిచ్చిన టీమ్‌ఇండియా మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, దీపక్ హుడా, జైదేవ్ ఉనద్కట్ యువ క్రికెటర్లకు అవకాశం కల్పించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అంతగా అనుభవం లేకపోయినా మెండైన ఆత్మవిశ్వాసంతో కుర్రాళ్లు అందిచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ముఖ్యంగా చెన్నై కుర్ర స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్..తరుపుముక్కగా కనిపిస్తున్నాడు. వైవిధ్యమైన స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను పడగొడుతున్నాడు. మరోవైపు బంగ్లా అంచనాలను మించి రాణిస్తున్నది. సొంతగడ్డపైనే కాదు విదేశాల్లోనూ రాణిస్తామని చాటిచెబుతూ ప్రత్యర్థులకు దీటైన సమాధానమిస్తున్నది. అటు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ అదురగొడుతూ అద్భుత విజయాలను సొంతం చేసుకుంటున్నది. ఓవైపు సహచరులు విఫలమవుతున్నా..తాను ఉన్నానంటూ ముష్ఫికర్ రహీమ్ వీరోచిత ఇన్నింగ్స్‌తో విజృంభిస్తున్నాడు. ప్రత్యర్థి ఎవరైనా గెలుపు లక్ష్యంగా బంగ్లా టైగర్స్ పోరాడుతున్నారు.

రోహిత్, ధవన్ రాణిస్తే: ప్రతిభ పరంగా చూస్తే బంగ్లాదేశ్ కంటే భారత్ మెరుగ్గా కనిపిస్తున్నది. పూర్తి జట్టుగానే కాకుండా ఆటగాళ్లను వ్యక్తిగతంగా పోల్చిచూసినా టీమ్‌ఇండియా ఒక మెట్టు పైనే ఉంది. ఓపెనర్లు ధవన్ మంచి ఫామ్‌మీదుండగా, గత మ్యాచ్‌లో లంకపై అర్ధసెంచరీతో రోహిత్ మళ్లీ టచ్‌లోకి వచ్చాడు. వీరిద్దరు గనుక మెరుగైన శుభారంభమిస్తే భారత్‌కు భారీ స్కోరు సాధించినట్లే. రుబెల్ హుస్సేన్, ముస్తాఫిజుర్ రెహమాన్‌తో కూడిన పేస్ ద్వయాన్ని సమర్థంగా ఎదుర్కొంటూ రోహిత్, ధవన్ ద్వయం పరుగులు కొల్లగొట్టాలి. ఫస్ట్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వస్తున్న రైనా తన బ్యాటు ఝులిపిస్తే బంగ్లా బౌలర్లకు కష్టాలు తప్పకపోవచ్చు. మిడిలార్డర్‌లో లోకేశ్ రాహుల్, మనీశ్‌పాండే, దినేశ్ కార్తీక్, సుందర్ తలో చేయి వేస్తే మన గెలుపు నల్లేరు మీద నడకే. బ్యాటింగ్‌లో ఒకింత పటిష్ఠంగా కనిపిస్తున్న భారత్‌ను బౌలింగ్ కొంత కలవరపెడుతున్నది. హైదరాబాదీ మహ్మద్ సిరాజ్, జైదేవ్ ఉనద్కట్ ప్రత్యర్థికి భారీగా పరుగులు సమర్పించుకుంటున్నారు. కీలక సమయాల్లో ఒత్తిడిలోనవుతూ ఆకట్టుకోలేకపోతున్నారు. మరోవైపు చెన్నై స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ పవర్‌ప్లే ఓవర్లలో అదురగొడుతున్నాడు. పరుగులు ఇవ్వడంలోనూ పిసినారీ తనం పాటిస్తూ ఆరంభంలోనే ప్రత్యర్థిని దెబ్బకొడుతున్నాడు. ఆల్‌రౌండర్ విజయ్ శంకర్‌కు అదృష్టం కలిసి రావడం లేదు. తన బౌలింగ్‌లో క్యాచ్‌లు నేలపాలు కావడం అతన్ని నిరాశలో పడేస్తున్నది. బౌలింగ్ విభాగం సమిష్టిగా రాణిస్తే..బంగ్లాకు కష్టమే కావచ్చు.

జోరు సాగిస్తారా: వరుస విజయాల జోరును బంగ్లాదేశ్ కొనసాగిస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. తమదైన రోజున ఎంతటి ప్రత్యర్థినైనా ఓడించడంలో బంగ్లా టైగర్స్ సమర్థులు. లంకపై రెండు మ్యాచ్‌ల్లోనూ విజయాలతో ఇది ప్రస్ఫుటమైంది. రికార్డు లక్ష్యఛేదనతో పాటు కీలకమైన ఆఖరి మ్యాచ్‌లో ఉత్కంఠ విజయంతో ఫైనల్లోకి దూసుకొచ్చారు. టాపార్డర్‌లో సీనియర్ తమీమ్ ఇక్బాల్ అంతగా ఆకట్టుకోలేకపోతున్న యువ బ్యాట్స్‌మన్ లిట్టన్ దాస్ కుదురుకుంటే పరుగుల వరద ఖాయం. మిడిలార్డర్‌లో కెప్టెన్ షకీబల్ హసన్, ముష్ఫీకర్ రహీమ్, మహ్మదుల్లా, షబ్బీర్ రెహమాన్ విజృంభిస్తే..కట్టడి చేయడం యువ భారత బౌలర్లకు కష్టమే.

జట్ల అంచనా

భారత్: రోహిత్‌శర్మ(కెప్టెన్), ధవన్, రైనా, రాహుల్, మనీశ్‌పాండే, దినేశ్‌కార్తీక్, వాషింగ్టన్ సుందర్, విజయ్ శంకర్, చాహల్, శార్దుల్ ఠాకూర్, సిరాజ్/జైదేవ్.

బంగ్లాదేశ్: షకీబల్(కెప్టెన్), తమీమ్, లిటన్‌దాస్, షబ్బీర్, ముష్ఫీకర్, సౌమ్య సర్కార్, మహ్మదుల్లా, మిరాజ్, ముస్తాఫిజుర్, రుబెల్ హుస్సేన్, నజ్ముల్ ఇస్లాం.

చెస్ జట్టు కెప్టెన్ సత్యనారాయణ



సంగారెడ్డి మున్సిపాలిటీ: అఖిల భారత సివిల్ సర్వీసెస్ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా సంగారెడ్డికి చెందిన గుంటి సత్యనారాయణ ఎంపికయ్యాడు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ముగిసిన రాష్ట్రస్థాయి చెస్ టోర్నీ విజేతగా సత్యనారాయణ నిలిచాడు. దీంతో ఈ నెల 20 నుంచి 29 వరకు రాంచీలో జరిగే చెస్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు సత్యనారాయణను కెప్టెన్‌గా ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పోతిరెడ్డి పల్లి ఉన్నత పాఠశాలలో సత్యనారాయణ తెలుగు ఉపాధ్యాయుడిగా, జిల్లా చెస్ సంఘం కార్యదర్శిగానూ విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమృత్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పరువు దక్కేనా?

భారత్, ఆసీస్ మహిళల మూడో వన్డే

వడోదర: ఇప్పటికే సిరీస్ చేజార్చుకుని ఇంటాబయటా విమర్శలు ఎదుర్కొంటున్న భారత మహిళల జట్టు ఇప్పుడు పరువును కాపాడుకునే ప్రయత్నంలో పడింది. ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగే ఆఖరిదైన మూడో వన్డేలో ఎలాగైనా గెలువాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. ఈ సిరీస్ మొదలైనప్పట్నించి టీమ్‌ఇండియాకు ఒక్క విజయం కూడా దక్కలేదు. ప్రాక్టీస్ మ్యాచ్‌లతో మొదలుపెడితే రెండు వన్డేల్లోనూ ఘోరంగా చతికిల పడింది. ఈ మ్యాచ్‌లో గెలిచి విజయంతో సిరీస్‌ను ముగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది జరుగాలంటే టీమ్‌ఇండియా అన్ని రంగాల్లో అంచనాలకు మించి రాణించాల్సిన అవసరం ఉంది. గోస్వామి గైర్హాజరీతో బౌలింగ్ విభాగం కాస్త బలహీనపడింది. శిఖా పాండే, పూజ పరుగులు ధారాళంగా సమర్పిస్తున్నారు. స్పిన్నర్లు ఏక్తా బిస్త్, పూనమ్ యాదవ్ పరిస్థితులకు తగ్గట్లుగా మ్యాజిక్ చేయలేకపోతున్నారు. సొంతగడ్డపై ఆసీస్ బ్యాట్స్‌వుమెన్ అడ్డుకోవడంలో వీళ్లు విఫలమవడం ప్రతికూలాంశం. గత రెండు మ్యాచ్‌ల్లోనూ బ్యాటింగ్‌లో టీమ్‌ఇండియా విఫలమైంది. పూనమ్ రౌత్, స్మృతి మందన గాడిలో పడాల్సి ఉంది. మిథాలీ, హర్మన్‌ప్రీత్ కౌర్, వేదా కృష్ణమూర్తి, దీప్తి శర్మ సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైంది. మరోవైపు వరల్డ్‌కప్‌లో ఎదురైన ప్రతీకారానికి సిరీస్ క్లీన్‌స్వీప్‌తో లెక్క సరిచేయాలని ఆసీస్ భావిస్తున్నది. నికోల్ బోల్టన్, ఎల్సీ పెర్రీ, బెత్ మూనీ మంచి ఫామ్‌లో ఉన్నారు. కెప్టెన్ మెగ్ లానింగ్ కుదురుకుంటే భారత్‌కు కష్టాలు తప్పవు. బౌలింగ్‌లో, ఫీల్డింగ్‌లోనూ కంగారులదే పైచేయి.



మిథాలీ

విద్య, ఉద్యోగ సమాచారం

నాబార్డ్‌లో అసిస్టెంట్ మేనేజర్లు

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) రూరల్ డెవలప్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ (ఆర్‌డీబీఎస్) విభాగంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ మేనేజర్ (గ్రేడ్ ఏ) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



- **డిగ్రీ/పీజీతో ఉద్యోగావకాశాలు**
- **ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక**
- **ప్రారంభ వేతనం నెలకు రూ. 61 వేలు.**
- **మొత్తం ఖాళీల సంఖ్య-92**

వివరాలు:

ముంబై ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న నాబార్డును బీ శివరామన్ కమిటీ సూచనమేరకు 1982, జూలై 12న ఏర్పాటు చేశారు.

- పోస్టు పేరు: అసిస్టెంట్ మేనేజర్ (గ్రేడ్ ఏ)
- మొత్తం ఖాళీల సంఖ్య - 92 పోస్టులు (జనరల్ - 47, ఎస్సీ - 13, ఎస్టీ - 7, ఓబీసీ - 25. వీటిలో పీహెచ్‌సీ కేటగిరీకి 4 పోస్టులు కేటాయించారు)

విభాగాలవారీగా ఖాళీల వివరాలు..

- జనరల్ - 46, యానిమల్ హస్బెండరీ - 5, చార్టెర్డ్ అకౌంటెంట్-5, ఎకనామిక్స్ - 9, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ - 2, ఫుడ్ ప్రాసెసింగ్/ఫుడ్ టెక్నాలజీ-4, ఫారెస్ట్రీ-4, ల్యాండ్ డెవలప్‌మెంట్ (సాయిల్ సైన్స్)/అగ్రికల్చర్-8, మైనర్ ఇరిగేషన్ (వాటర్ రిసోర్స్)-6, సోషల్ వర్క్ - 3 ఖాళీలు ఉన్నాయి.

పోస్టులవారీగా అర్హతలు:

- **జనరల్:** ఏదైనా సబ్జెక్టులో బ్యాచిలర్ డిగ్రీ లేదా పీజీ లేదా పీహెచ్‌డీ చేసినవారు అర్హులు. లేదా డిగ్రీతో పాటు చార్టెర్డ్ అకౌంటెంట్ లేదా కాస్ట్ అకౌంటెంట్/కంపెనీ సెక్రటరీ (సీఎస్) లేదా డిగ్రీతోపాటు రెండేండ్ల ఫుల్‌టైం పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్/ఫుల్‌టైం ఎంబీఏలో ఉత్తీర్ణత.
- **యానిమల్ హస్బెండరీ:** వెటర్నరీ సైన్సెస్, యానిమల్ హస్బెండరీలో డిగ్రీ/పీజీలో ఉత్తీర్ణత.
- **చార్టెర్డ్ అకౌంటెంట్:** బ్యాచిలర్ డిగ్రీతోపాటు ఐసీఏఐలో అసోసియేట్ మెంబర్‌షిప్‌ను 2018 మార్చి 1 వరకు నమోదు చేసుకొని ఉండాలి.
- **ఎకనామిక్స్:** ఎకనామిక్స్/అగ్రికల్చర్ ఎకనామిక్స్‌లో డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణత.
- **ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్:** ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్/క్లైమేట్ ఛేంజ్ లేదా క్లైమేట్ ఛేంజ్ అడప్షన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/పీజీలో ఉత్తీర్ణత.
- **ఫుడ్ ప్రాసెసింగ్/ఫుడ్ టెక్నాలజీ:** ఫుడ్ ప్రాసెసింగ్ లేదా ఫుడ్ టెక్నాలజీలో బీఈ/బీటెక్ లేదా బ్యాచిలర్ డిగ్రీ/పీజీలో త్తీర్ణత.
- **ఫారెస్ట్రీ:** ఫారెస్ట్రీలో బ్యాచిలర్ డిగ్రీ/పీజీలో ఉత్తీర్ణత.
- **ల్యాండ్ డెవలప్‌మెంట్ (సాయిల్ సైన్స్)/అగ్రికల్చర్:** అగ్రికల్చర్/ అగ్రికల్చర్ (సాయిల్ సైన్స్/ఆగ్రానమీ)లో బ్యాచిలర్ డిగ్రీ లేదా పీజీలో ఉత్తీర్ణత.
- **మైనర్ ఇరిగేషన్ (వాటర్ రిసోర్స్):** హైడ్రాలజీ/అప్లయిడ్ హైడ్రాలజీ లేదా జియాలజీ లేదా అప్లయిడ్ జియాలజీలో బ్యాచిలర్ డిగ్రీ/పీజీలో ఉత్తీర్ణత. హైడ్రోజియాలజీ, జియాలజీ, ఇరిగేషన్ లేదా వాటర్‌సప్లయ్ & శానిటేషన్‌లో ఏదో ఒక సబ్జెక్టును డిగ్రీ/పీజీ స్థాయిలో చదివి ఉండాలి.
- **సోషల్‌వర్క్:** సోషల్‌వర్క్‌లో డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణత.

గమనిక: పై అన్ని పోస్టులకు కనీసం 50 శాతం (రిజర్వేషన్ అభ్యర్థులకు 45 శాతం) మార్కులతో డిగ్రీ/పీజీలో ఉత్తీర్ణత.

- **వయస్సు:** 2018, మార్చి1 నాటికి 21 నుంచి 30 ఏండ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- ఎంపిక మూడు దశల్లో ఉంటుంది. దీనిలో ప్రిలిమినరీ, మెయిన్, ఇంటర్వ్యూలు ఉంటాయి.
- **ప్రిలిమినరీ పరీక్ష సెంటర్లు:** హైదరాబాద్/రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్, ఖమ్మం
- **మెయిన్ పరీక్ష సెంటర్లు:** హైదరాబాద్, బెంగళూరు, చెన్నైతోపాటు దేశవ్యాప్తంగా మొత్తం 20 కేంద్రాల్లో పరీక్ష ఉంటుంది.
- **అప్లికేషన్ ఫీజు:** జనరల్/ఓబీసీలకు రూ. 800/-, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీలకు రూ. 150/-
- **పేస్కేల్:** నెలకు సుమారుగా రూ. 61,000/-
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** ఏప్రిల్ 2
- **ప్రిలిమినరీ పరీక్ష:** మే 12
- **మెయిన్ పరీక్ష:** జూన్ 6
- **వెబ్‌సైట్:** www.nabard.org.

ఫేజ్ - 1 ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ (ఆన్‌లైన్)

- మల్టిపుల్‌చాయిస్ విధానంలో ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒకమార్కు చొప్పున మొత్తం 200 మార్కులకు ఉంటుంది. కాలవ్యవధి 2 గంటలు.
- ప్రిలిమినరీ ఎగ్జామ్‌లో రీజనింగ్- 20, ఇంగ్లిష్ లాంగ్వేజ్- 40, కంప్యూటర్ నాలెడ్జ్- 20, జనరల్ అవేర్‌నెస్- 20, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్- 20, ఎకనామిక్ & సోషల్ ఇష్యూస్- 40, అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవల్‌ప్‌మెంట్ (రూరల్ ఇండియాపై)- 40 ప్రశ్నలు ఇస్తారు.

ఫేజ్ - 2 మెయిన్ ఎగ్జామినేషన్ (ఆన్‌లైన్)

- దీనిలో రెండు పేపర్లు ఉంటాయి.
- పేపర్ 1 జనరల్ ఇంగ్లిష్. ఈ పేపర్‌లో డిస్క్రిప్టివ్ ప్రశ్నలు ఇస్తారు. గంటన్నరలో పరీక్ష రాయాలి.
- మొత్తం 100 మార్కుల్లో రైటింగ్ & లెటర్ రైటింగ్, ఎస్సే- 40, ప్రిసైస్ పేరా- 20, రిపోర్ట్/లెటర్ రైటింగ్- 20 మార్కులు ఉంటాయి.
- పేపర్ 2 (మల్టిపుల్‌చాయిస్). దీనిలో సంబంధిత విభాగాలపై లేదా ఎకనామిక్స్, సోషల్ ఇష్యూస్, అగ్రికల్చర్ & రూరల్ డెవలప్‌మెంట్‌పై ప్రశ్నలు ఇస్తారు.
- గంటన్నర కాలవ్యవధిలో 100 మార్కుల పరీక్షను పూర్తిచేయాల్సి ఉంటుంది.

ఫేజ్ - 3 ఇంటర్వ్యూ- 25 మార్కులు.

టీఎస్ ఈసెట్-2018

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో 2018-19 విద్యాసంవత్సరానికిగాను వివిధ బీఈ/బీటెక్/బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ ఈసెట్ నోటిఫికేషన్‌ను జేఎన్‌టీయూహెచ్ విడుదల చేసింది.

వివరాలు:

డిప్లొమా హోల్డర్స్, బీఎస్సీ (మ్యాథ్స్) అభ్యర్థులకు ఉమ్మడిగా నిర్వహించే ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఈసెట్). దీని ద్వారా బీఈ/బీటెక్, బీఫార్మసీ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు.

- టీఎస్ ఈసెట్-2018
- కోర్సులు: బీఈ/బీటెక్/బీఫార్మసీ
- అర్హతలు:గుర్తింపు పొందిన యూనివర్సిటీ/బోర్డు నుంచి సంబంధిత విభాగంలో డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమెటిక్స్)లో ఉత్తీర్ణత. ప్రస్తుతం ఫైనల్ ఎగ్జామ్స్ రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- అప్లికేషన్ ఫీజు: ఎస్సీ, ఎస్టీలకు రూ. 400/-, ఇతరులకు రూ. 800/-
- ఎంపిక: ఆన్‌లైన్ పరీక్ష ద్వారా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- దరఖాస్తులకు చివరితేదీ: ఏప్రిల్ 6
- ప్రవేశ పరీక్షతేదీ: మే 9
- వెబ్‌సైట్: http:// ecet.tsche.ac.in

సీఆర్‌ఐడీఏలో ఖాళీలు

హైదరాబాద్‌లోని సెంట్రల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ (సీఆర్‌ఐడీఏ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న యంగ్ ప్రొఫెషనల్, ఆఫీస్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



వివరాలు:

సీఆర్‌ఐడీఏ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ (ఐసీఏఆర్) అనుబంధ సంస్థ. ఎన్‌ఐసీఆర్‌ఏ, ఎన్‌ఏఐఎఫ్ ప్రాజెక్టులో భాగంగా ఈ పోస్టులను భర్తీ చేస్తారు.

- మొత్తం పోస్టుల సంఖ్య: 28 (గ్రేడ్-1 యంగ్ ప్రొఫెషనల్స్-4, గ్రేడ్-2 యంగ్ ప్రొఫెషనల్స్-23, ఆఫీస్ అసిస్టెంట్-1)
- అర్హత: సంబంధిత విభాగంలో ఎమ్మెస్సీ/మాస్టర్ డిగ్రీ, బీఈ/బీటెక్, బీఎస్సీ, ఎమ్మెస్సీ/ఎంఈ/ఎంటెక్‌తోపాటు సంబంధిత విభాగంలో అనుభవం ఉండాలి.
- వయస్సు: 21 నుంచి 45 ఏండ్లు మించరాదు.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- ఇంటర్వ్యూతేదీ: పోస్టులను బట్టి మార్చి 26న, మరికొన్ని పోస్టులకు ఏప్రిల్ 17, 18, 19
- వెబ్‌సైట్: www.crida.in

ఐఎంఎంటీలో ప్రాజెక్టు అసిస్టెంట్లు

భువనేశ్వర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ & మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటీ) ఖాళీగా ఉన్న ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



వివరాలు:

ఐఎంఎంటీ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సీఎస్‌ఐఆర్) పరిధిలో పనిచేస్తున్న సంస్థ

- మొత్తం పోస్టుల సంఖ్య: 10
- గ్రేడ్ -1 ప్రాజెక్ట్ అసిస్టెంట్-3 పోస్టులు
- గ్రేడ్ -2 ప్రాజెక్ట్ అసిస్టెంట్-7 పోస్టులు
- అర్హత: ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ), బీఈ/బీటెక్ (కెమికల్, మెటలర్జికల్, మినరల్), డిప్లొమా (మెకానికల్/మెటలర్జి)లో ఉత్తీర్ణత.
- ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- ఇంటర్వ్యూ తేదీ: మార్చి 21,22
- వెబ్‌సైట్ : www.immt.res.in


టీఎస్ ఎల్‌పీసెట్-2018

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ IASEs/CTEs, ప్రవేట్ పండిట్ ఇన్‌స్టిట్యూషన్లలో భాషా పండిట్ శిక్షణ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ ఎల్‌పీసెట్-2018 నోటిఫికేషన్‌ను రాష్ట్ర విద్య & శిక్షణ సంస్థ (ఎస్‌ఐఈటీ) విడుదల చేసింది.

వివరాలు:

ఈ భాషా పండిట్ శిక్షణ ఉమ్మడి ప్రవేశ పరీక్షను 2018-19 విద్యాసంవత్సరానికి నిర్వహిస్తారు.

- కోర్సులు: తెలుగు/హిందీ/ఉర్దూ పండిట్ ట్రెయినింగ్
- అర్హతలు: సంబంధిత సబ్జెక్టులో బీఏ/మాస్టర్ డిగ్రీ ఉత్తీర్ణత. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ ఎగ్జామ్స్ రాస్తున్నవారు కూడా దరఖాస్తుచేసుకోవచ్చు.
- ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష (ఆన్‌లైన్).
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో



- దరఖాస్తులు ప్రారంభం: మార్చి 28
- దరఖాస్తులకు చివరితేదీ: ఏప్రిల్ 19
- వెబ్‌సైట్: http://lpcet.cdse.telangana.gov.in

సీజీసీఆర్‌ఐలో రిసెర్చ్ అసోసియేట్లు

కోల్‌కతాలోని సెంట్రల్ గ్లాస్ అండ్ సిరామిక్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీజీసీఆర్‌ఐ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

సీజీసీఆర్‌ఐ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సీఎస్‌ఐఆర్) పరిధిలో పనిచేస్తున్న సంస్థ.

- మొత్తం పోస్టులు: 9 (రిసెర్చ్ అసోసియేట్-3, ప్రాజెక్టు అసిస్టెంట్-4, జేఆర్‌ఎఫ్-2)
- అర్హత: ఎంఈ/ఎంటెక్ లేదా పీహెచ్‌డీ, ఎమ్మెస్సీ, బీఈ/బీటెక్, ఇంజినీరింగ్‌లో డిప్లొమా, బీఎస్సీ సైన్స్‌లో ఉత్తీర్ణత.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా



- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- ఇంటర్వ్యూ తేదీ: మార్చి 22, 23
- వెబ్‌సైట్: www.cgcri.res.in


Always 100% ORIGINAL PRODUCTS • LOWEST PRICE • BEST BRANDS • BEST SERVICE • BEST EXTENDED WARRANTY • GENUINE OFFERS • GENUINE PRIZES
గొప్ప ఉగాది సేల్
DOUBLE DHAMAKA
పై ఇంటర్నేషనల్
SHOP & WIN 4.25 CRORE WORTH FREE SHOPPING
Win overall upto 1,01,200 Prizes*
scratch & win Upto 100% Assured CASHBACK on Pai Scratch Card
Avail a Genuine Coupon on Purchase of ₹2000* and above, to be entitled for the Lucky Draw
TILL DATE GENUINELY DISTRIBUTED 234 CARS
FREE SHOPPING, GOLD & CASHBACK worth CRORES as BUMPER PRIZES
LOWEST PRICE SALE
Get 3 Times the Difference...
If you get cheaper price from any authorized dealer*
Avail upto 24 MONTHS LOAN with Minimal Documentation*
0% Interest Processing Fee*
BAJAJ FINSERV CAPITAL FIRST HDFC BANK HDB
BAJAJ EMI CARD CUSTOMER
Get Loan Approval within 15 Seconds*
BAJAJ FINSERV
SELECT, SWIPE & PAY in AFFORDABLE EMIs
on AMEX . AXIS . CITI . HDFC . HSBC
ICICI . INDUSIND BANK . KOTAK
RBL . SBI . STANCHART . YES BANK
Credit Cards
No Documentation Down Payment
Upto 40% Discount* on ACs
Buy latest 2018 models @ Pai
FREE Standard Installation*
5 YEARS WARRANTY 100% COPPER 1.5 Ton INVERTER
FREE Assured Gift Worth Upto ₹3299/-
₹35,990 EMI ₹ 2,999
FREE GIFT
5 YEARS WARRANTY 100% COPPER 1.5 Ton 3 STAR
FREE Assured Gift Worth Upto ₹3299/-
₹26,985 EMI ₹ 2,249
FREE GIFT
5 YEARS WARRANTY 100% COPPER 2 Ton INVERTER
FREE Assured Gift Worth Upto ₹3299/-
₹47,800 EMI ₹ 3,983
LG SAMSUNG Panasonic Whirlpool VOLTAS Godrej HITACHI Haier
Upto 43% Discount on 4K UHD TV's*
32 LED EMI ₹1,166 Special Price ₹13,990
32 Smart TV With SUPER Sound FREE TATA SKY KIT EMI ₹1,333 Special Price ₹15,990
43 (A+ Panel) FREE TATA SKY KIT EMI ₹2,166 Special Price ₹25,990
50 FULL HD LED FREE TATA SKY KIT EMI ₹2,499 Special Price ₹29,990
43 UHD 4K LED FREE Air Mouse worth ₹2999
Buy any 4K LED TV* Just Pay ₹499 & Get 1TB Hard Drive Worth ₹6,700
EMI ₹2,833 Special Price ₹33,990
Buy any LED TV*
Just Pay ₹299
& Get Branded Double Bed Sheet with Pillow Cover worth ₹3,299
Hurry..! Limited stocks
LG SAMSUNG SONY HENRY Panasonic
Buy any Refrigerator*/ Washing Machine*
Just Pay ₹299
& Get Branded Double Bed Sheet with Pillow Cover worth ₹3,299
Hurry..! Limited stocks
SAMSUNG LG Haier
Side by Side Refrigerator 565 Litres
EMI ₹3,333 Range starts from ₹59,990
SAMSUNG LG Haier Whirlpool Godrej
Double Door Frost Free Refrigerator
EMI ₹1,783 Range starts from ₹21,390
SAMSUNG LG Haier Whirlpool Godrej
Single Door Refrigerator
EMI ₹1,249 Range starts from ₹14,990
SAMSUNG LG Haier Whirlpool
Front Load Washing Machine 6 Kgs
EMI ₹2,083 Range starts from ₹24,990
SAMSUNG LG Haier Whirlpool
Semi Automatic Washing Machine
EMI ₹816 Range starts from ₹9,790
Pigeon GAS STOVE 42% Discount MRP. ₹8,695
MAHARAJA WHITELINE 4 JAR MIXER GRINDER 750W 53% Discount MRP. ₹6,390
ULTRA 2 Ltr WET GRINDER Grind + Gold Special Price ₹6,990
Forbes Water Purifier Geneus RO+UV+UF+TG Special Price ₹18,990
Range starts from ₹999
AIR COOLERS ₹5,790 onwards
Symphony KENSTAR BAJAJ HAVELLS MAHARAJA WHITELINE
Buy any Smart Phone ₹15,000 & above Just Pay
Sun Glasses @ ₹99
2,600mAh Powerbank @ ₹199
5,800mAh Powerbank @ ₹299
10,0000mAh Powerbank @ ₹399
Level U Bluetooth @ ₹399
Hurry..! Limited stocks
HOT DEAL iPhone X
HOT DEAL vivo V7 Plus
HOT DEAL LG Q6+
HOT DEAL oppo F5
HOT DEAL mi Y1 Lite
SAMSUNG Galaxy S9 | S9+ ₹6,000 Cashback Zero Down Payment Stocks Available
hp ₹55,990
Buy any Laptops* Just Pay
16GB Pendrive @ ₹99 worth ₹720
1TB External Hard drive @ ₹399 worth ₹6,700
Lenovo IP320 80XH01HSIN
CORE I3 6TH GEN 4 GB DDR4 RAM 1 TB HDD INTEL HD GRAPHICS WINDOWS 10 15.6 FULL HD SCREEN
₹31,990
DELL LAPTOP INS
CORE I7 7TH GEN 8 DDR4 RAM 1 TB HDD, INTEL HD GRAPHICS 2 GB DEDICATED GRAPHICS WINDOWS 10, MS OFFICE H & S 15.6 FULL HD SCREEN
₹58,490
Help Line: 040-4246 4343 (10am to 7pm)
AMPLE PARKING
www.paiinternational.in
జూబ్లీహిల్స్ త్రిష గార్మెంట్స్ ఎదుట, మెట్రో పిల్లర్ నెం. 27ఎ, రోడ్ నెం. 36.
రామంతాపూర్ పాలిటెక్నిక్ బస్‌స్టాప్ ఎదురుగా
చింతల్ రాయల్ కాలేజ్ ప్రక్కన
హైదర్‌గూడ ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎదురుగా
ఉప్పల్ ఉప్పల్ సర్కిల్ దగ్గర, నాగోల్ రోడ్
అశోక్‌నగర్ (బి.హెచ్.ఇ.ఎల్) విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా
ఎ.ఎస్.రావు నగర్ రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన
బోడుప్పల్ అపెక్స్ హాస్పిటల్ ప్రక్కన
బి.ఎన్.రెడ్డి నగర్ సాగర్ రోడ్, భారత్ పెట్రోల్ పంప్ ప్రక్కన
దిల్‌సుఖ్‌నగర్ అన్నపూర్ణ కాంప్లెక్స్ ఎదురుగా, సాయిబాబా టెంపుల్ దగ్గర
వనస్థలిపురం అభ్యుదయ నగర్
నిజాంపేట్ రోడ్ యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా
కొంపల్లి సుచిత్ర సర్కిల్, కొంపల్లి రోడ్
కూకట్‌పల్లి బి.జె.పి. ఆఫీస్ ఎదురుగా
మదీనగూడ ప్రాణం హాస్పిటల్ ప్రక్కన
నాగారం కీసర రోడ్
టోలిచౌకి మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా
అత్తాపూర్ పిల్లర్ నెం.141
కర్మన్‌ఘట్ జీవన్ హాస్పిటల్ ఎదురుగా
గాజువాక బనానా మార్కెట్ ప్రక్కన
SAMSUNG బ్రాండ్ షాప్ అత్తాపూర్ పిల్లర్ నెం. 136
*Terms & Conditions: Finance scheme, low down-payment scheme, EMI, Tenure is at the sole discretion of Finance Company. 0% Interest available on paper finance. Processing Fee applicable to select brands & models. Capital First, HDFC, HDBFS available in select locations only. Bulk orders not applicable on Samsung mobiles. Coupon offer not applicable to bulk & institutional orders. Offer valid till the promotion stocks last. Models shown are indicative only, actual shape, size, colour of the product may vary. Price may change without prior notice. Pai reserves the right to alter the offer without any prior notice. Offer applies to select brands & models. Free Gift Offer and other Offers are not applicable to Samsung & Sony brands. # Free Gift and any other offer is not applicable to any mobile phones of Samsung, Oppo, Vivo & MI brands. Free Standard Installation applicable only in select brand/model. Above mentioned LED prices are of brand Henry & AC Brand is Haier. Combo offer is not applicable on Henry LEDs. The above shown discounts in LED & AC are on MRP. Any disputes subject to Bangalore jurisdiction only. Consumer offers are applicable as per the manufacturer's terms & conditions.


NOW OPEN AT: EAST MARREDPALLY, BESIDES GEETHA NURSING HOME
Reliance
ఈ ఉగాది వేడుకలను బంగారు కానుకతో జరుపుకోండి
Reliance digital
PERSONALISING TECHNOLOGY
SHOP ANY ELECTRONICS AT MY JIO STORE
Jio DIGITAL LIFE
మీరు తగినంత సమయం రిలాక్స్ అవ్వండి
39 (99 cm) RECONNECT HD LED EXCLUSIVE 2 YEARS WARRANTY
RECONNECT ₹16 990/-
49 (124 cm) RECONNECT FULL HD LED EMIs of ₹3 299/- EXCLUSIVE 2 YEARS WARRANTY
RECONNECT ₹32 990/-
FREE Philips Sound Bar worth ₹10 000/-
POWERFUL SOUND FOR YOUR TV
55 (140 cm) Panasonic FULL HD SMART LED EMI of ₹3 333/-
PANASONIC ₹59 990/-
ఖచ్చితంగా బంగారం 5 గ్రాముల వరకు
5% తక్షణ క్యాష్‌బ్యాక్ డెబిట్ మరియు క్రెడిట్ కార్డులపై
HDFC BANK
ఉచిత మరుసటి రోజు డెలివరి మరియు ఇన్‌స్టలేషన్
ఉత్తమ ధరకు గ్యారంటీ
మీ నైపుణ్యాలు మీ జీవితంలోకి రావాలి
DELL INS 3565/B • AMD A9 • 6 GB RAM • 1 TB Hard Drive • Windows 10
BEST DEAL PRE-INSTALLED MS OFFICE
OFFER Philips 2.0 Speaker SPA75 Black worth ₹3 499
₹32 999/- EMI of ₹3 667/-
EXCLUSIVE HP 15 BS618 • Intel Core i3 Processor • 4 GB RAM • 1 TB Hard Drive • Windows 10 • Full HD Display
PRE-INSTALLED MS OFFICE
OFFER Targus Trolley Bag ₹4 350
₹35 499/- EMI of ₹3 944/-
మనసుల మధ్య ఎల్లప్పుడూ ప్రశాంతత ఉండాలి
EXCLUSIVE SAMSUNG 253L REFRIGERATOR RT28N3423S8 • Power Cool • Smart Connect Inverter
₹22 990/-* EMIs of ₹1916/-*
10 YEARS WARRANTY ON COMPRESSOR
మీరు సదా తాజాగా మరియు ఆహ్లాదకరంగా ఉండాలి
IFB 8 kg FRONT LOAD SENATOR AQUA • Laundry add option
₹35 990/-* EMIs of ₹2999/-* Under Exchange
4 YEARS WARRANTY ON COMPRESSOR
మీ అనుభూతులను సరైన పదాల్లో వ్యక్తపరచండి
SAMSUNG CASHBACK OFFER UPTO ₹10 000 ON SAMSUNG MOBILE PHONES* THROUGH Paytm mall
S9/S9+ ₹6000 CASHBACK* J7 PRO ₹2000 CASHBACK*
మీరు ఏదాది అంతటా ప్రశాంతంగా ఉండండి
FREE ₹1 500/- Worth Standard Installation
EXCLUSIVE LG 1.5 t INVERTER AC JSQ18APXD2 • Digital Display • 100% Copper with Ocean Black Protection • Cools at 52 Degree Celsius
₹41 990/- EMIs of ₹3 499/-*
5 YEARS WARRANTY EXCLUSIVE RECONNECT 1.5 t INVERTER AC XS-183BB0 • 1 favor • Stabilizer free operation
₹31 490/-* EMIs of ₹2624/-*
Reliance resQ
ఎక్స్‌టెండెడ్ వారంటీ
బ్రాండ్‌లకు సర్వీసింగ్ మరియు మరమ్మతులు
ఇంటికి ప్రొఫెషనల్స్ వచ్చి ఇన్‌స్టలేషన్ చేస్తారు
5% క్యాష్‌బ్యాక్ డెబిట్ కార్డ్ ఇఎంఐ, క్రెడిట్ కార్డ్ ఇఎంఐ మరియు కన్స్యూమర్ డ్యూరబుల్ లోన్
HDFC BANK We understand your world
FIND YOUR NEAREST STORE AT WWW.RELIANCEDIGITAL.IN
VISIT US AT: VANASTHALIPURAM • VIKRAMPURI NEXT TO VAC'S BAKERY • HASTINAPURAM • MALAKPET • INORBIT MALL • SHIVAM ROAD • KACHIGUDA • KOTHAPET • ATTAPUR • ROAD NO 12 BANJARA HILLS • SWAGATH GRAND BUILDING SUCHITRA • HEMA DURGA MALL UPPAL • SD ROAD BESIDE BASERAA HOTEL SECUNDRABAD • KUKATPALLY • HIMAYAT NAGAR • MADINAGUDA • NSL BESIDE BSNL OFFICE, KPHB PHASE 5 • ASRAO NAGAR • NACHARAM • GACHIBOWLI • TOWLICHOWKI • NAGOLE • RAMANTHAPUR • BEGUMPET, NEXT TO RELIANCE TRENDS • EAST MARREDPALLY, BESIDES GEETHA NURSING HOME • L&T MALL MADHAPUR


తెలుగింటి తొలిపండుగ ఉగాది శుభాకాంక్షలతో...
బి న్యూ ప్రత్యేక ఆఫర్లు మీకోసం...
B NEW SMART MOBILE STORE
opp.పోలీసు హెడ్ క్వార్టర్స్, కిషన్ పురా, హన్మకొండ - 7337338002
సాయి సిఖరా ప్లాజా, గీతా భవన్, వేములవాడ రోడ్, కరీంనగర్. Ph :7337338009
కేవలం ₹499 Dual sim + Camera
కేవలం ₹1499 ఫోన్ తో ఫ్యాన్
కేవలం ₹2999 4G MOBILE ఉచితం Dual Sim Mobile
కేవలం ₹4899 2GB RAM Fingerprint Sensor
కేవలం ₹5299 JODI OFFER 1GB RAM Smartphone
కేవలం ₹6999 Face Unlock 5.7" inches Full View Display
iPhone SE Best Price
iPhone 6 Best Price
SAMSUNG All Models Available UPTO 10,000/- CASH BACK*
Galaxy S9 | S9+
3GB, 4GB, 6GB oppo F5 vivo V7 SPECIAL GIFT
All Models Available
Redmi 4 3GB + 32GB 8,999 8,499 4GB + 64GB 10,999 10,499
All Models Available
honor 9i Gift Box ఉచితం
కేవలం ₹699 Bag ఉచితం Dual sim + Camera
కేవలం ₹899 Iron Box ఉచితం Dual Sim Mobile + Iron Box
కేవలం ₹1899 3 Dual Sim Mobile Lunch Box ఉచితం
కేవలం ₹3499 4G Smartphone 1GB RAM + Dual Sim Phone ఉచితం
కేవలం ₹3799 5" Display
కేవలం ₹5599 4G TAB ₹500 book my show
షోరూమ్స్ అద్దెకు కావలెను
నవ తెలంగాణలో అత్యంత వేగంగా దూసుకు వెళ్తున్న ప్రముఖ మొబైల్ రిటైల్ సంస్థకు
వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మెదక్, సంగా రెడ్డి, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ లో
మొబైల్ వ్యాపారానికి అనుకూలమైన అన్ని జిల్లాలోని ముఖ్య నగరాలో 400 చ||అ|| నుండి 1500 చ||అ|| వరకు షాపులు అద్దెకు / బాడుగకు కావలెను
ఆసక్తి గల వారు సంప్రదించండి. Ph: 7799771061, 040 - 48491110, 040 - 29707070
corporate office BNew Mobiles Pvt Ltd
Plot No 170/67, Patrika Nagar, Cyber Towers, MadhapurHyderabad - 500081
www.bnewmobiles.com /bnewmobile /bnewmobiles /bnewmobiles
బి న్యూ SMART MOBILE STORE